ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ



తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

ఖమ్మం : fb.com/vaartha

PUBLISHED FROM KHAMMAM, HYDERABAD, VIJAYAWADA, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM

9-10-2023 సోమవారం సంపుటి : 29 సంచిక : 250 పేజీలు : 10+4 వెల : 6.50


సరైన మార్గంలో దూసుకువెళ్తున్న 'ఆదిత్య' 5లో

అఫ్ఘాన్ భూకంపంలో 2 వేలకు పెరిగిన మృతులు



ఇజ్రాయెల్ వైమానిక దాడుల్లో ఆదివారం గాజాలో ధ్వంసమైన ఓ మసీదు 5లో

## ఇజ్రాయెల్ సరిహద్దుల్లో హోరాహోరీ

# వార్‌రూమ్‌లో 'టిక్కెట్ల వార్'!

### ఢిల్లీకి చేరిన కాంగ్రెస్ లొల్లి

### స్క్రీనింగ్ మీటింగ్‌లో రేవంత్, కోమటిరెడ్డి మధ్య తీవ్ర వాగ్వాదం

### ప్లకార్డులతో ఆశావహుల నిరసన ప్రదర్శన

### రెండు రోజుల్లో సెంట్రల్ కమిటీకి నివేదిక






న్యూఢిల్లీలో ఆదివారం ఏఐసిసి కార్యాలయం వద్ద ప్లకార్డులు ప్రదర్శిస్తున్న ఒయు జెఏసి నేతలు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,అక్టోబర్ 8:** తెలంగాణ కాంగ్రెస్ పార్టీలో ఎమ్మెల్యే టికెట్‌ల గొడవ రోజురోజుకి తారాస్థాయికి చేరుకుంటుంది. ఈ క్రమంలో కాంగ్రెస్‌లో టిక్కెట్లు ఆశిస్తున్న ఆశావాహులు తమ నిరసన గళాన్ని పెంచారు. ఇప్పటికే చాలా మంది నేతలు ఢిల్లీ చేరుకుని అభ్యర్థిత్వం కోసం తీవ్ర స్థాయిలో ప్రయత్నాలు చేస్తున్నారు. ఈ సీట్ల కోసం వారిలోనే వారు గొడవలు పడిన దృశ్యాలు చాలానే ఉన్నాయి.ఇటు తెలంగాణలోనూ... అటు ≫2

# ఎరువుల రాయితీకి బ్రేక్

### తగ్గింపు ధరలు నిలిపేసిన విదేశీ సంస్థలు

### డిఎపిపై టన్నుకు రూ.6,658 భారం

### యూరియాకు రూ.8,321 రాయితీకి కోత

**హైదరాబాద్, అక్టోబరు 8, ప్రభాతవార్త:** ప్రపంచ సరఫరాలు కఠినతరం కావడంతో రష్యా కంపెనీలు భారత్‌కు రాయితీపై ఇప్పటి వరకూ అందించిన ఎరువులను నిలిపివేశాయి. భారత్‌కు రష్యా అతిపెద్ద సరఫరాదారుగా ఉండగా, డ్రై అమోనియం ఫాస్ఫేట్ (డీఏపీ) వంటి ఎరువులను తగ్గింపు ధరలకు రాయితీపై అందిస్తోంది. అయితే తాజాగా చోటు చేసుకున్న పరిణామాలతో రష్యన్ కంపెనీలు తగ్గింపు ధరలకు కాకుండా మార్కెట్ ధరలకే ఎరువులను అందించడంతో దాని ప్రభావం ప్రత్యక్షంగా పడబోతోందని కేంద్ర ఎరువులు, రసాయనాల మంత్రిత్వ శాఖ అధికారులు భావిస్తున్నారు. డీఏపీ, యూరియా, నైట్రేట్, పొటాష్, ఫాస్ఫరస్ (ఎన్‌పికె) ఎరువుల సరఫరాదారులు ప్రపంచ మార్కెట్ ధరలకు కాకుండా తగ్గింపుతో భరత్‌కు అందిస్తున్నాయి. ఇందులో భాగంగా డీఏపీ టన్నుకు 6,658.02 రూపాయల మేర రాయితో సరఫరా చేస్తున్నాయి. ఈ నేపథ్యంలో మార్చి 31వ తేదీతో ముగిసిన 2022-23 ఆర్థిక సంవత్సరంలో రష్యా నుండి భారత్‌కు ఎరువుల దిగుమతులు 246 శాతం పెరిగి రికార్డు స్థాయిలో 4.35 మిలియన్ టన్నులకు చేరుకున్నాయి. అయితే ప్రస్తుతం గ్లోబల్ ఎరువుల ధరలు గత రెండు నెలలుగా పెరుగుతున్నాయి. ప్రస్తుతం డీఏపీని భారత్‌లోని ఎరువుల కంపెనీలకు విదేశీ వ్యాపార సంబంధాల నిబంధనలకు అనుగుణంగా ఖర్చు మరియు సరుకు (సిఎఫ్ఆర్) ప్రాతిపదికన 47,446.52 రూపాయలకు అందిస్తున్నాయి. భారత్‌తో పాటు, ఇతర దేశాలకు సైతం ఇదే ధరకు రష్యన్ ఎరువుల కంపెనీలు సరఫరా చేస్తున్నాయి. అలాగే ఇప్పటి వరకూ టన్నుకు సుమారు 24,968.55 రూపాయల చొప్పున యూరియాను సరఫరా చేస్తుండగా, ఇప్పుడు ఖర్చు మరియు సరుకుఆధారంగా ఈఎరువును టన్నుకు 33,289.96 రూపాయలకు పెంచి కోట్ చేస్తున్నాయని కేంద్ర ఎరువులు, రసాయనాల మంత్రిత్వ శాఖ అధికారులు చెబుతున్నారు. దీంతో దేశంలోని ఎరువుల కంపెనీలపై భారీగా భారం పడుతోంది. అయితే ఈ మేరకు అదనంగా పడే భారాన్ని భరించాలని ఎరువులు కంపెనీలు కేంద్ర ప్రభుత్వంపై వత్తిడి ≫2



## అమిత్‌షా రేపు హైదరాబాద్ రాక

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, అక్టోబర్8:** తెలంగాణ రాష్ట్రానికి కేంద్ర హోంమంత్రి అమిత్‌షా రానున్నారు. ఈనెల 10వ తేదీన అమిత్ రాష్ట్రంలో పర్యటించనున్నారు. ఈ మేరకు అమిత్‌షా అధికారిక షెడ్యూల్ ఖరారైంది. 10న ఒకే రోజు తెలంగాణలో ≫2

## చంద్రబాబు కేసులపై నేడు కీలక తీర్పులు



**అమరావతి, అక్టోబర్ 8, ప్రభాతవార్త ప్రతినిధి:** తెదేపా అధ్యక్షుడు చంద్రబాబుకు సంబంధించిన కేసుల్లో సోమవారం కీలకం కానుంది.. కాగా దిగువ కోర్టు నుంచి దేశ అత్యున్నత న్యాయస్థానం వరకు బాబు దాఖలు చేసిన పిటిషన్లపై విచారణలు, తీర్పులు వెలువడనున్నాయి.. ఇదిలా ఉండగా స్కిల్ డెవలప్‌మెంట్ కేసుకు సంబంధించి సిఐడి తనపై నమోదు చేసిన కేసును కొట్టివేయాలని చంద్రబాబు సుప్రీమ్‌కోర్టులో దాఖలు చేసిన క్వాష్ పిటిషన్‌పై సోమవారం విచారణ జరగనుంది.. స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో చంద్రబాబు దాఖలు చేసిన క్వాష్ పిటిషన్లపై తదుపరి విచారణను సుప్రీం కోర్టు ఈ నెల 9వ తేదీకి వాయిదా వేసిన సంగతి తెలిసిందే.. చంద్రబాబు దాఖలు చేసిన క్వాష్ పిటిషన్‌కు సంబంధించి, ఎపిహైకోర్టుకు సిఐడి సమర్పించిన డాక్యుమెంట్లను తమముందు ఉంచాలని, రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించింది. దీంతో ఈ కేసులో సోమవారం విచారణ జరగనుంది.. చంద్రబాబు క్వాష్ పిటిషన్‌పై విచారణ వాయిదా వేసిన సుప్రీం కోర్టు ఇక ఇదే కేసులో తనకు బెయిలు మంజూరు చేయాలని చంద్రబాబు వేసిన బెయిల్ పిటిషన్‌పై విజయవాడలోని ఎసిబి కోర్టు సోమవారం నిర్ణయాన్ని ≫2






ప్రయాగ్‌రాజ్‌లోని సెంట్రల్ ఎయిర్ కమాండ్ హెడ్‌క్వార్టర్స్‌లో ఆదివారం నిర్వహించిన 91వ ఎయిర్‌ఫోర్స్‌డే వేడుకల్లో పెరేడ్ చేస్తున్న సైనికులు

# వార్‌రూమ్‌లో 'టిక్కెట్ల వార్'!

≫ ఢిల్లీలోనూ రోజూ ఎమ్మెల్యే టికెట్ కోసం పోరుబాటు పడుతున్నారు. ఈ క్రమంలో సీట్ల ఎంపిక కసరత్తు జరుగుతున్న వార్ రూమ్ ముందు ఆదివారంనాడు ఓయు విద్యార్థి ఐకాస నాయకులు ఆందోళన చేపట్టారు. ఓయు విద్యార్థులకు కనీసంగా మూడు టిక్కెట్లు కావాలని డిమాండ్ చేశారు. రాహుల్‌గాంధీ జిందాబాద్... సోనియా గాంధీ జిందాబాద్... ప్రియాంకగాంధీ జిందాబాద్ అంటూ నినాదాలు చేశారు. రాహుల్‌గాంధీ సూచనలు మేరకు స్క్రీనింగ్ కమిటీ పరిగణనలోకి తీసుకొని.. ఎన్నికల్లో తమకు సీటు కేటాయించాలని...ప్లకార్డులు చేతబూని నినాదాలు చేశారు. పార్టీ సీనియర్ నేత ఒకరు వచ్చి వారిని సముదాయించారు. వారి డిమాండ్‌ను పరిగణలోకి తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఇదిలా ఉండగా, కాంగ్రెస్ పార్టీ టికెట్ల ఎంపికలో భాగంగా ఆదివారం జరిగిన స్క్రీనింగ్ కమిటీ సమావేశం హాట్‌హాట్‌గా కొనసాగింది. ఢిల్లీ వార్ రూమ్‌లో జరిగిన స్క్రీనింగ్ కమిటీ సమావేశంలో టిపిపిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి, ఎంపి కోమటిరెడ్డిల మధ్య తీవ్ర స్థాయిలో వాగ్వాదం జరిగినట్లు సమాచారం. సీనియర్లు పోటీ చేసే స్థానాల్లో రేవంత్‌రెడ్డి కొత్తగా మరో ఇద్దరి పేర్లు చేర్చడంపై ఎంపి కోమిటిరెడ్డితో పాటు స్క్రీనింగ్ కమిటీ సభ్యులు అభ్యంతరం వ్యక్తం చేసినట్లుగా సమాచారం. టికెట్లు ఎంపిక తుది దశలో కొత్త పేర్లు ఇవ్వడం ఏమిటని? కోమటిరెడ్డి ప్రశ్నించగా తాను రాష్ట్రానికి అధ్యక్షుడిగా ఉన్నానని పార్టీ పరిస్థితులు కేడర్ పరిస్థితి తనకు తెలుసునని రేవంత్ సమాధానం ఇచ్చినట్లుగా తెలిసింది. ఇదే అంశంలో మిగతా స్క్రీనింగ్ కమిటీ సభ్యులు కోమటిరెడ్డికి మద్దతుగా రేవంత్‌తో వాగ్వాదానికి దిగినట్లు సమాచారం. ఈ నేపథ్యంలో ఇరువురి నేతలు మధ్య కొద్ది నిమిషాల పాటు వాగ్వాదం కొనసాగినట్టిగా సమాచారం. చివరికి టికెట్ల ఎంపిక అంశం రాహుల్‌గాంధీ వద్దనే తేల్చుకుందామంటూ ఇద్దరు నేతలు సవాల్ విసురుకున్నట్లు తెలిసింది. మరోవైపు స్క్రీనింగ్ కమిటీలోకి తాత్కాలికంగా రేవంత్ టీమ్‌కు చెందిన బలరాం నాయక్,షబ్బీర్ అలీ పేర్లు పెట్టినప్పటికీ ఢిల్లీలో ఫైనల్ సమావేశం జరిగే వార్ రూంలోకి ఆ ఇద్దరి నేతలను అనుమతించకపోవడం చర్చనీయాంశంగా మారింది.

కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల ఎంపిక తుది దశకు చేరుకుంది. ఆదివారం ఢిల్లీలో తెలంగాణ కాంగ్రెస్ స్క్రీనింగ్ కమిటీ చైర్మన్ మురళీధరన్ నేతృత్వంలో స్క్రీనింగ్ కమిటీ సమావేశం జరిగింది. ఢిల్లీలో ఇప్పటికే రెండుసార్లు జరిగిన సమావేశంలో ఫైనల్ చేసిన 50శాతం అభ్యర్థుల జాబితాతో పాటు,మిగిలిన నియోజకవర్గాలకు అభ్యర్థులను ఈ సమావేశంలో ఫైనల్ చేసినట్లు తెలిసింది.న సర్వేలు,ప్రదేశ్ ఎన్నికల కమిటీ ప్రతిపాదించిన పేర్లను బేరీజు చేస్తూ ఈ సెలక్షన్ కమిటీ సమావేశం జరిగినట్లుగా సమాచారం. అయితే కొన్ని నియోజకవర్గాల్లో అభ్యర్థుల ఎంపికలో ఇబ్బందులు ఎదురుకావడంతో ఒకటి రెండు పేర్లతోనే సెంట్రల్ ఎలక్షన్ కమిటీకి ఈ లిస్టును కాంగ్రెస్ స్క్రీనింగ్ కమిటీ పంపించనున్నట్లుగా తెలిసింది. అయితే మొదటి జాబితాను దాదాపు 60 అభ్యర్థులతో కాంగ్రెస్ పార్టీ వారంలోగా విడుదల చేసే అవకాశం ఉన్నట్లుగా సమాచారం. గత నెల 22వ తేదీన నిర్వహించిన స్క్రీనింగ్ కమిటీ సమావేశంలో దాదాపు 60కి పైగా స్థానాల్లో అభ్యర్థుల ఎంపిక ఓ కొలిక్కి వచ్చినట్లుగా సమాచారం. అప్పుడు జరిగిన సమావేశలో ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని అభ్యర్థులను ఎంపిక చేయలేదని ఆదివారం జరిగిన సమావేశంలో ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని 10 అసెంబ్లీ స్థానాలతో పాటు ఇతర జిల్లాల్లో మిగిలిపోయిన నియోజకవర్గాలపై చర్చించినట్లుగా తెలిసింది. దీంతో పాటు మల్కాజగిరి ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు, ఆయన కుమారుడు రోహిత్‌రావు,మేడ్చల్ నియోజకవర్గానికి చెందిన నక్కా ప్రభాకర్‌గౌడ్,నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే వేముల వీరేశం,ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి తదితరులు కాంగ్రెస్‌లో చేరారు. ఈ అంశాలకు సంబంధించి ఆదివారం జరిగిన స్క్రీనింగ్ కమిటీ సమావేశంలో చర్చకు రావడంతో పాటు వారికి కూడా టికెట్‌లు కేటాయించాలని స్క్రీనింగ్ కమిటీ ఒక అభిప్రాయానికి వచ్చినట్లుగా తెలిసింది. సెప్టెంబర్‌లో జరిగిన సమావేశంలో ఎల్బీనగర్,సూర్యాపేట, ఎల్లారెడ్డి,జూబ్లీహిల్స్ స్థానాల విషయంలో కమిటీ సభ్యుల మధ్య భిన్నాభిప్రాయాలు తలెత్తాయి. దీంతో దాదాపు 40 నియోజకవర్గాల్లో అధిష్ఠానం మరోమారు సర్వేలు చేయించింది. ఈ సర్వేల ప్రకారం అభ్యర్థులను వారి బలబలాలు,పార్టీలో ఎంతకాలం నుంచి వారు ఉంటున్నారు. వారు చేస్తున్న కార్యక్రమాలు,ఇతర పార్టీల అభ్యర్థులను పరిగణలోకి తీసుకొని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను ప్రకటించే అవకాశం ఉందని కాంగ్రెస్ వర్గాలు పేర్కొంటున్నాయి.



హర్యానాలోని చౌదరి చరణ్‌సింగ్ అగ్రికల్చరల్ వర్సిటీలో ఆదివారం జరిగిన 'హర్యానా కృషి వికాస్ మేళా'ను సందర్శించిన ఉపరాష్ట్రపతి ధన్‌ఖడ్

# రాష్ట్రంలో రాహుల్, ప్రియాంక బస్సుయాత్ర

## ఈనెల 10న షెడ్యూల్, రూట్ మ్యాప్ ఖరారు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,అక్టోబర్8:** మరో రెండు నెలల్లో తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. ఈ నేపథ్యంలో,ప్రధాన రాజకీయ పార్టీలు ప్రచార అస్త్రాలను సిద్ధం చేసుకుంటున్నాయి. రాష్ట్రంలో ఈసారి ఎలాగైన అధికారమే లక్ష్యంగా కాంగ్రెస్ వ్యూహాలను రచిస్తోంది. అందులో భాగంగా బస్సు యాత్ర ప్రచారం మొదలు పెట్టేందుకు సిద్ధమైంది. ఇప్పటికే ఈ బస్సుయాత్రపై నిర్ణయం తీసుకున్న కాంగ్రెస్... అందు సంబంధించిన విధివిధానాలపై చర్చించేందుకు ఈనెల 10న సాయంత్రం 4 గంటలకు గాంధీభవన్‌లో రాజకీయ వ్యవహారాల కమిటీ సమావేశం నిర్వహించాలని పీసీసీ నిర్ణయించింది. ముందుగా ఈనెల 14 లేదా 15 తేదీలలో బస్సు యాత్ర ప్రారంభించాలని ముందుగా భావించిన 14వరోజు అమవాస్య కావడంతో 15వ తేదిన బస్సు యాత్రను ప్రారంభించాలని ప్రాథమికంగా భావిస్తోంది. అందుకు ఇటీవల ఓ హోటల్‌లో సమావేశమైన రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి మాణిక్‌రావు ఠాక్రే,ఏఐసిసి ఇంచార్జి కార్యకర్యదర్శులు ముగ్గురు, పీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి,సిఎల్పీనేత భట్టి విక్రమార్క,కాంగ్రెస్ రాజకీయ వ్యూహకర్త సునీల్ కొనుగోలు సమావేశమై దాదాపు నాలుగు గంటలపాటు చర్చించారు. అసెంబ్లీ నియోజకవర్గాలు అన్నింటిని చుట్టి వచ్చేందుకే దాదాపు 20 రోజుల సమయం పట్టే అవకాశం ఉన్నట్లు నేతలు అంచనాకు వచ్చారు. అయితే ఇన్ని రోజులు బస్సు యాత్రను చేయడం వల్ల ఇతర కార్యకలాపాలు పూర్తిగా కుంటుపడే అవకాశం ఉందని పీసీసీ భావిస్తోంది. అందుకే 17 పార్లమెంట్ నియోజకవర్గాలు కవర్ అయేట్లు... వీలైనన్ని ఎక్కువ అసెంబ్లీ నియోజకవర్గాలు బస్సుయాత్ర ఉండేటట్లు కార్యాచరణకు రూపకల్పన చేసినట్లు తెలుస్తోంది.

కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ తెలంగాణలో మూడు రోజుల పాటు బస్సు యాత్ర చేయనున్నారు. ఈ నెల 19 నుంచి 21 వరకు రాహుల్ రాష్ట్రంలోని పలు నియోజకవర్గాల్లో పర్యటించనున్నట్లు తెలుస్తోంది. ఈ పర్యటన తేదీలు ఖరారు కావాల్సి ఉంది.

కాగా, రాహుల్ బస్సు యాత్రలో ఇతర కాంగ్రెస్ జాతీయ నేతలు కూడా పాల్గొనే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. సోనియాగాంధీ,ప్రియాంక గాంధీలను కూడా ఈ బస్సు యాత్రలో పాల్గొనేలా ఒప్పించాలని తెలంగాణ కాంగ్రెస్ నేతలు భావిస్తున్నారు. ఆమె రెండు రోజుల పాటు రాష్ట్రంలోనే ఉంటారని నేతలు పేర్కొంటున్నారు. ఈనెల 15,16 తేదీలలతో తెలంగాణ బస్సుయాత్రలో పాల్గొంటారని పీసీసీ వర్గాలు తెలుపుతున్నాయి. అదే విధంగా మరో రెండు రోజులు ఎఐసిసి అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే పాల్గొననున్నారని... ఇంకా మరికొంత మంది జాతీయ నాయకులు పాల్గొనే అవకాశం ఉందని పీసీసీ వర్గాలు వెల్లడిస్తున్నాయి. ఈనెల 10న హైదరాబాద్‌లో కాంగ్రెస్ రాజకీయ వ్యవహారాల కమిటీ సమావేశమై బస్సు యాత్రకు సంబంధించి లోతైన చర్చ నిర్వహించి తుది నిర్ణయం తీసుకోనున్నారు. ఈ సమావేశంలో రాహుల్‌గాంధీ బస్సు యాత్ర షెడ్యూల్,రూట్‌మ్యాప్‌పై స్పష్టత రానుంది. కాంగ్రెస్ పార్టీ తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలను దృష్టిలో ఉంచుకునఇ 6 గ్యారెంటీలను ప్రకటించడం తెలిసిందే. కర్ణాటక తరహాలో తెలంగాణలోనూ తమ గ్యారెంటీలు విజయాన్ని అందిస్తాయని కాంగ్రెస్ ధీమాగా ఉంది. అయితే, ఆరు గ్యారెంటీలను మరింత బలంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలని, అందుకు రాహుల్ బస్సు యాత్ర తోడ్పడుతుందని తెలంగాణ కాంగ్రెస్ నేతలు భావిస్తున్నారు.

**SINGAM KUIL BLUE SUNDAY**
DrawDate on:08/10/23

DAY - SINGAM SERIES Dr No:207
1st Prize Rs.100000/- 196308
2nd Prize Rs.7000/- 54675
3rd Prize Rs.3500/-
09223 22354 30859 37414 53228
54259 68991 73859 82903 97977
4th Prize Rs.200/-
0584 1465 4425 5286 5373 7450 7936
9616 9731 9991
5th Prize Rs.100/-
0167 0623 2200 3136 4188 5744 6675
6703 7973 8186
6th Prize Rs.50/-
0132 1200 2680 4332 6613 7771 9246
0261 1323 2900 4452 6781 7784 9286
0432 1330 2984 4589 6851 7923 9435
0501 1338 3079 4606 6970 8013 9450
0549 1359 3114 4735 7096 8100 9560
0671 1882 3508 4770 7266 8269 9744
0693 1917 3509 4825 7287 8424 9766
0734 1948 3605 5031 7375 8679 9774
0753 2134 3621 5205 7419 8717 9780
0825 2212 3798 5305 7570 8846 9795
0860 2279 3968 5436 7579 8920
0867 2349 4143 5619 7626 8972
0970 2458 4146 5745 7655 8987
1088 2483 4289 5992 7725 9041
1143 2658 4300 6170 7769 9155

DAY - KUIL SERIES Dr No:207
1st Prize Rs.100000/- 866239
2nd Prize Rs.7000/- 21232
3rd Prize Rs.3500/-
00348 00741 10209 15561 19817
21686 45753 85636 86041 95331
4th Prize Rs.200/-
0952 1294 2467 2597 3891 4028 4144
6916 8243 8962
5th Prize Rs.100/-
0096 2869 2874 3445 6326 6605 7025
7317 8324 9476
6th Prize Rs.50/-
0019 1642 4018 5504 6497 7600 8988
0085 2105 4067 5551 6515 7672 9026
0098 2318 4099 5612 6585 7790 9134
0373 2386 4183 5870 6594 7839 9136
0739 2470 4669 5979 6684 7868 9359
0788 2498 4859 6076 6785 7889 9616
0792 2792 5045 6089 6822 7897 9913
0868 3266 5046 6092 6839 8078 9941
1045 3275 5055 6160 6854 8128 9959
1101 3425 5162 6240 6927 8564 9965
1351 3567 5238 6334 6947 8575
1358 3589 5256 6412 7223 8579
1429 3709 5313 6419 7246 8790
1431 3877 5426 6421 7534 8887
1599 3975 5463 6495 7576 8925

**ROSA DEAR SILVER SUNDAY**
DrawDate on:08/10/23

DAY - ROSA SERIES Dr No:207
1st Prize Rs.100000/- 696993
2nd Prize Rs.7000/- 03137
3rd Prize Rs.3500/-
05034 08758 16180 23624 31628
40693 48374 50462 60474 77222
4th Prize Rs.200/-
0497 0997 1588 2140 4939 5403 5954
6053 6495 9739
5th Prize Rs.100/-
0166 0523 3451 3944 4558 4920 6042
7090 7910 8053
6th Prize Rs.50/-
0091 1276 2925 4595 5771 8217 9299
0198 1358 3066 4609 5841 8315 9419
0213 1408 3327 4619 5875 8322 9450
0361 1435 3443 4727 6110 8425 9470
0400 1439 3845 4750 6340 8443 9562
0602 1493 3852 4794 6356 8513 9578
0660 1683 3992 4856 6657 8580 9580
0678 1871 3998 5064 6793 8744 9694
0877 2059 4119 5074 6838 8803 9730
0905 2212 4120 5185 6868 8807 9802
0995 2310 4122 5274 7058 8911
1089 2395 4208 5349 7066 9124
1106 2604 4238 5367 7128 9131
1160 2752 4274 5618 7646 9219
1230 2846 4592 5690 7928 9222

DAY - DEAR SERIES Dr No:207
1st Prize Rs.100000/- 288312
2nd Prize Rs.7000/- 53917
3rd Prize Rs.3500/-
11663 31031 48837 71196 77505
82346 86357 90624 93851 95775
4th Prize Rs.200/-
0022 1199 2579 3295 5398 5541 5945
7381 7639 8206
5th Prize Rs.100/-
0762 0905 1314 3169 3181 3827 6122
6801 7943 9135
6th Prize Rs.50/-
0033 0901 2025 3822 5658 6817 8615
0063 1012 2328 3920 5712 7152 8692
0184 1078 2372 4191 5882 7156 8827
0205 1231 2554 4308 5895 7219 8898
0227 1276 2663 4455 5935 7377 9179
0453 1425 2776 4546 6296 7606 9501
0535 1482 2808 4598 6303 7619 9531
0551 1498 3043 4717 6320 7723 9642
0600 1631 3124 5078 6372 7791 9696
0670 1721 3269 5119 6395 7904 9863
0679 1726 3313 5272 6442 8015
0707 1875 3378 5280 6537 8162
0750 1913 3401 5477 6614 8270
0756 1948 3501 5571 6724 8313
0785 2010 3692 5588 6769 8575

**THANGAM VAIRAM EFFORT SUNDAY**
DrawDate on:08/10/23

DAY - THANGAM SERIES Dr No:207
1st Prize Rs.100000/- 521690
2nd Prize Rs.7000/- 96747
3rd Prize Rs.3500/-
16587 18368 21826 49448 53079
59495 63715 69125 91998 99319
4th Prize Rs.200/-
3307 4068 4266 4489 5116 5412 5655
7155 7311 8904
5th Prize Rs.100/-
0000 0752 1325 1763 3206 5240 6339
7720 8608 9865
6th Prize Rs.50/-
0042 1505 2618 3535 5540 7159 8631
0094 1597 2689 3940 5684 7400 8789
0157 1624 2814 3962 5849 7435 8809
0430 1625 2837 4303 5865 7543 9187
0438 1658 2899 4364 5951 7753 9456
0612 1733 2900 4440 6195 7770 9606
0639 1829 2904 4485 6370 7789 9663
0709 2026 2934 4505 6419 7871 9712
0773 2035 3052 4609 6439 8017 9824
0841 2122 3155 4625 6571 8148 9974
0913 2372 3160 4977 6668 8242
0941 2382 3318 5059 6831 8295
1138 2526 3342 5086 7025 8380
1163 2559 3406 5182 7055 8550
1462 2585 3466 5379 7143 8626

DAY - VAIRAM SERIES Dr No:66
1st Prize Rs.50000/- 863787
2nd Prize Rs.7000/- 51604
3rd Prize Rs.3500/-
00108 09404 25121 44673 52896
63584 70533 85143 94939 99128
4th Prize Rs.200/-
0604 3301 3905 4309 5021 5898 6784
7207 8783 8834
5th Prize Rs.100/-
0306 0875 1958 3313 4464 4738 6063
8184 8845 9235
6th Prize Rs.50/-
0007 1645 3683 5002 6683 7653 9188
0051 1854 3797 5184 6870 7756 9245
0056 1991 3803 5222 6892 7845 9432
0084 2027 3854 5269 6909 7885 9610
0128 2039 3863 5423 6954 7887 9679
0293 2551 3963 5453 7011 7893 9715
0743 2648 4086 5495 7317 7913 9820
0815 2754 4216 5515 7326 8009 9944
0954 2756 4297 5522 7366 8471 9981
1308 3023 4470 5775 7396 8608 9995
1335 3114 4476 5863 7504 8789
1408 3359 4713 5864 7510 8790
1471 3362 4777 5952 7520 8997
1481 3479 4855 6322 7629 9073
1503 3664 4883 6640 7630 9116

**NALLANERAM MANI EFFORT SUNDAY**
DrawDate on:08/10/23

DAY - NALLANERAM SERIES Dr No:207
1st Prize Rs.50000/- 771745
2nd Prize Rs.7000/- 94088
3rd Prize Rs.3500/-
10036 14287 25446 43668 52059
55658 62549 66769 82329 99861
4th Prize Rs.200/-
0118 1347 3025 3879 5755 6082 7102
7863 7939 9728
5th Prize Rs.100/-
0653 4177 5307 6314 6448 7707 7843
7859 8241 9350
6th Prize Rs.50/-
0063 2166 3400 4891 6789 7763 9108
0126 2335 3419 4959 6812 7813 9142
0130 2362 3502 5215 6818 7901 9340
0381 2529 3573 5401 6910 8072 9347
0486 2550 3584 5728 7031 8098 9452
0611 2645 3833 5866 7045 8379 9545
0690 2687 3878 5985 7090 8407 9581
0727 2723 3980 6032 7107 8509 9675
0819 2750 4120 6096 7141 8554 9678
0922 2754 4137 6099 7245 8593 9946
0948 2861 4451 6126 7260 8615
1535 3129 4463 6218 7286 8682
1835 3151 4644 6321 7354 8797
1843 3167 4647 6490 7526 8861
1885 3354 4668 6667 7594 8949

DAY - MANI SERIES Dr No:66
1st Prize Rs.50000/- 685466
2nd Prize Rs.7000/- 16335
3rd Prize Rs.3500/-
04856 07988 29000 36191 53597
66223 73577 84296 91165 91663
4th Prize Rs.200/-
1510 2048 2097 3809 5182 5992 6221
8540 9547 9887
5th Prize Rs.100/-
0847 1469 2975 3147 3532 4867 6799
7569 7670 9770
6th Prize Rs.50/-
0106 2312 3471 4495 5721 6749 8739
0140 2316 3472 4535 5793 6818 8952
0304 2347 3473 4545 5814 6861 8998
0911 2721 3498 4600 5839 7023 9059
0922 2897 3614 4641 5930 7068 9260
1026 2946 3642 4654 5989 7099 9459
1044 3089 3682 4887 6101 7174 9592
1110 3105 3687 5028 6118 7447 9633
1359 3133 3853 5074 6172 7459 9773
1441 3259 4040 5104 6173 7582 9783
1473 3313 4066 5143 6226 7640
1538 3409 4152 5153 6253 7735
1824 3432 4206 5470 6465 7911
2141 3437 4248 5594 6564 8381
2268 3441 4382 5719 6664 8616

**KUMARAN VISHNU THUNDER SUNDAY**
DrawDate on:08/10/23

DAY - KUMARAN SERIES Dr No:207
1st Prize Rs.50000/- 132316
2nd Prize Rs.7000/- 64843
3rd Prize Rs.3500/-
02334 05828 11648 38715 45625
49708 64780 68296 94563 98676
4th Prize Rs.200/-
0681 0935 1597 2993 3578 3691 4011
6338 8361 8368
5th Prize Rs.100/-
4522 5726 6969 7275 7309 7534 7920
8677 8867 9820
6th Prize Rs.50/-
0168 1654 2678 4035 5821 6937 8820
0316 1674 2701 4207 5822 7178 9148
0342 1828 2902 4332 5841 7192 9427
0387 1843 3056 4394 5846 7341 9489
0573 2023 3165 4556 5938 7397 9496
0748 2167 3327 4603 6042 7527 9539
0882 2330 3440 4912 6274 7554 9553
1168 2365 3496 4921 6416 8022 9784
1191 2366 3515 5258 6451 8132 9890
1277 2409 3532 5524 6472 8403 9992
1395 2420 3706 5555 6525 8426
1444 2443 3718 5572 6730 8554
1445 2464 3786 5681 6766 8557
1468 2532 3970 5785 6810 8623
1512 2548 4021 5813 6838 8675

DAY - VISHNU SERIES Dr No:207
1st Prize Rs.50000/- 738432
2nd Prize Rs.7000/- 54110
3rd Prize Rs.3500/-
00864 08047 27608 28379 36499
53164 73652 74960 80990 85561
4th Prize Rs.200/-
0197 0652 2802 3186 3678 6119 6160
7244 8015 8674
5th Prize Rs.100/-
0185 1694 2205 3007 3596 4974 5655
6836 9379 9641
6th Prize Rs.50/-
0063 0969 2057 4102 6122 8092 9157
0092 0973 2074 4205 6306 8198 9293
0095 0998 2079 4484 6333 8285 9412
0267 1080 2264 4520 6511 8310 9457
0305 1203 2326 4784 6544 8396 9593
0366 1206 2546 4796 6910 8494 9648
0403 1223 2559 4805 7059 8518 9866
0471 1249 2585 4869 7280 8669 9871
0640 1288 2658 4956 7443 8767 9914
0671 1330 2674 5000 7604 8788 9938
0686 1390 3567 5292 7711 8941
0746 1790 3659 5459 7714 8969
0845 1834 3823 5504 7875 8973
0883 1913 3859 5597 7991 9009
0902 1947 3932 5983 7997 9029

**SWARNALAXMI LION RUBY SUNDAY**
DrawDate on:08/10/23

SWARNALAXMI SERIES Dr No:207
1st Prize Rs.50000/- 697521
2nd Prize Rs.7000/- 86716
3rd Prize Rs.3500/-
18379 18474 29547 31232 31748
42541 42927 53808 64819 75624
4th Prize Rs.200/-
0357 0677 2807 2985 5897 7255 7516
8185 8668 8909
5th Prize Rs.100/-
1162 3165 6309 6917 6967 7078 7762
7862 9649 9857
6th Prize Rs.50/-
0111 1862 3263 4520 6176 7566 8648
0151 2066 3298 4842 6361 7620 8661
0206 2251 3387 5159 6425 7805 8715
0443 2288 3435 5364 6444 7858 8903
0590 2311 3527 5383 6594 7869 9139
0855 2438 3532 5405 6805 7921 9195
0931 2623 3912 5466 6858 8037 9472
0936 2728 3925 5616 6868 8105 9570
1083 2745 3998 5703 6927 8106 9849
1183 2786 4022 5748 7122 8199 9963
1398 2875 4044 5962 7263 8257
1450 2923 4127 5978 7315 8360
1572 2996 4133 5986 7387 8525
1635 3192 4351 6050 7400 8549
1855 3226 4482 6104 7512 8624

DAY - LION SERIES Dr No:66
1st Prize Rs.50000/- 449387
2nd Prize Rs.7000/- 73635
3rd Prize Rs.3500/-
16665 27341 38550 49914 51255
62293 62810 73819 84195 95229
4th Prize Rs.200/-
3011 3203 3333 4474 5721 5791 6637
7381 8450 9210
5th Prize Rs.100/-
0514 2086 3194 6445 6446 7478 7884
8634 8884 9038
6th Prize Rs.50/-
0163 1277 2314 3377 5076 6695 8820
0170 1299 2390 3616 5157 7132 8882
0266 1450 2393 3628 5227 7143 9045
0481 1558 2624 3664 5415 7152 9367
0553 1590 2656 3806 5460 7256 9371
0567 1635 2818 3810 5462 7302 9490
0629 1638 2862 3916 5510 7347 9510
0673 1761 2982 3988 5720 7405 9655
0781 1787 3013 4014 5804 7417 9801
0808 1880 3048 4036 5971 7945 9825
0859 2001 3049 4073 6119 8108
0865 2030 3175 4121 6272 8594
0889 2042 3238 4273 6341 8723
0945 2059 3340 4861 6416 8759
1197 2186 3342 4897 6439 8816

# చంద్రబాబు కేసులపై నేడు కీలక తీర్పులు

≫ వెల్లడించనుంది..అంతేకాదు దీంతోపాటు మరోసారి పోలీసు కస్టడీకి కోరుతూ సిఐడి వేసిన పిటిషన్‌పై సైతం సోమవారం ఎసిబి కోర్టు తన నిర్ణయాన్నివెల్లడించనుంది. స్కిల్‌డెవలప్‌మెంట్ కేసులో చంద్రబాబు బెయిల్, కస్టడీ పిటిషన్లపై విజయవాడ ఎసిబి కోర్టులో వాదనలు ముగియగా,, న్యాయమూర్తి తీర్పును సోమవారానికి వాయిదా వేసి వైనం విదితమే.. సిఐడి తరపున వాదనలు, ఏఏజీ పొన్నవోలు విన్పిస్తూ.. చంద్రబాబును కస్టడీకి ఇవ్వాలన్నారు.. అదేవిధంగా దీనిపై చంద్రబాబు తరపు న్యాయవాది ప్రమోద్‌కుమార్ దూబే.. చంద్రబాబును ఇప్పటికే పోలీసు కస్టడీకి ఇచ్చారని వాదించారు.. చంద్రబాబు బెయిల్ పిటిషన్‌పై తీర్పు రిజర్వుచేసిన హైకోర్టులోనూ సోమవారం చంద్రబాబుకు సంబంధించిన మూడు బెయిల్ పిటిషన్లపై తీర్పులు వెల్లడికానున్నాయి.. రాజధాని అమరావతి ఇన్నర్ రింగ్‌రోడ్, అంగళ్లు, ఫైబర్ నెట్‌కేసుల్లో బెయిల్ కోసం చంద్రబాబు వేర్వేరుగా దాఖలు చేసిన పిటిషన్లపై ఇటీవల వాదనలు ముగియటంతో హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ కె.సురేష్‌రెడ్డి తీర్పులను రిజర్వు చేసిన సంగతి తెలిసిందే..

అమరావతి రింగ్‌రోడ్డు కేసులో తనకు బెయిల్ మంజూరు చేయాలని కోరుతూ, చంద్రబాబు దాఖలు చేసిన పిటిషన్‌పై హైకోర్టు విచారణ జరిపి తీర్పును రిజర్వు చేసింది.. చంద్రబాబు తరపున సుప్రీం కోర్టు సీనియర్ న్యాయవాది సిద్ధార్థ్ లూథ్రా వర్చువల్‌గా వాదనలు విన్పించగా, ప్రభుత్వం తరపున ఏజీ శ్రీరామ్ వాదనలు విన్పించారు.. ఇరువురి వాదనలు విన్న న్యాయస్థానం తీర్పు రిజర్వులో ఉంచింది.. అమరావతి రింగ్‌రోడ్ ప్రాజెక్టులో ఒక్క అడుగు భూమి కూడ సేకరించలేదని చంద్రబాబు తరపు న్యాయవాది సిద్ధార్థ్ వాదనలు విన్పించారు. ఈ మూడు పిటిషన్లపై సోమవారం న్యాయమూర్తి తీర్పును వెల్లడించనున్నారు.

# పిఎం కిసాన్‌లో 1.72 కోట్ల మంది తొలగింపు

## వీరిలో ఎక్కువ తెలంగాణ, బీహార్‌కు చెందిన వారే

**హైదరాబాద్, అక్టోబరు 8, ప్రభాతవార్త:** ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ నిధి యోజన (పీఎం కిసాన్) పథకం పథకానికి సంబంధించి లబ్దిదారుల జాబితా నుండి 1.72 కోట్ల మందిని తొలగించింది. ఈ పథకం లబ్దిదారుల్లో వీరంతా అనర్హులుగా ఉన్నారని కేంద్ర వ్యవసాయ మంత్రిత్వ శాఖ గుర్తించింది. తొలగించిన ఈ 1.72 కోట్ల మందిలో ఎక్కువగా తెలంగాణ, బీహార్ రాష్ట్రాలకు చెందిన వారు ఉన్నారు. పీఎం కిసాన్ ద్వారా ఇప్పటి వరకూ కేంద్రం 2.59 లక్షల కోట్ల రూపాయలను రైతుల బ్యాంకు ఖాతాలకు జమ చేసింది. ఈ మొత్తంలో అనర్హులైన వారిని నుండి 2.3 శాతం మేర రికవరీ చేయనుంది. ముఖ్యంగా బీహార్, తెలంగాణ రాష్ట్రంలో ఎక్కువ మంది రైతులకు అర్హత లేకపోయినా ఏటా 6 వేల రూపాయల చొప్పున ఇప్పటి వరకూ విడతకు 2 వేల రూపాయల మేర 14 విడతలుగా చెల్లించగా, అనర్హులుగా గుర్తించడంతో వారి నుండి ఈ సొమ్మును రికవరీ చేయాలని రాష్ట్ర ప్రభుత్వాలకు కేంద్రం సమాచారం ఇచ్చినట్లు తెలియవచ్చింది.

పీఎం కిసాన్ లబ్దిదారుల సంఖ్య తొలుత 10.47 కోట్లు ఉండగా, అనర్హులును గుర్తించి వారిని పీఎం కిసాన్ డేటా బేస్ నుండి తొలగించడంతో ఇప్పుడది 8.75 కోట్లకు తగ్గింది. సరైన భూ రికార్డులు, పత్రాలు, బ్యాంకు వివరాలు లేని వారిని లబ్దిదారుల జాబితా నుండి తొలగించే కార్యక్రమాన్ని 2022 మొదట్లో ప్రారంభించింది. ఇందులో భాగం మొత్తం లబ్దిదారుల్లో 16.42 శాతం మందిని అనర్హులుగా గుర్తించింది. జాబితా నుండి తొలగించిన 1.72 కోటన మంది రైతుల్లో దాదాపు 25 శాతం మంది వద్ద సరైన పత్రాలు లేనట్లు అధికారులు చెబుతున్నారు. అనర్హుల జాబితాల వీరే అత్యధికంగా 43 లక్షల మంది ఉన్నారు. ప్రధానంగా భూ రికార్డులు లేకపోవడం, ప్రభుత్వం పెన్షన్లు తీసుకుంటున్నవారు, ఆదాయపు పన్ను చెల్లించే వారు కూడా ఈ జాబితాలో ఉండటంతో వారిని తొలగించారు. అలాగే బ్యాంక్ ఖాతా వివరాలు ఆధార్‌తో అనుసంధానించని వారిని కూడా పక్కన పెట్టారు.

## వారం - వర్జ్యం

తేది : 9-10-2023, సోమవారం
శ్రీశోభకృత్‌నామ సంవత్సరం,
భాద్రపద మాసం, దక్షిణాయనం,
వర్షఋతువు, బహుళపక్షం
దశమి మ.12.37, ఆశ్లేష పూర్తి.
వ.సా.5.08-6.56
దు.మ.12.18-1.05, 2)
మ.2.40-3.27
శుభసమయం లేదు, హస్త కార్తె
రాహుకాలం ఉ.7.30-9.00 వరకు

## వార్తాఫలం

**మేషం :** వ్యాపారస్తుకు లాభాలు రొటేషన్ల రూపంలో ఉంటాయి. కోర్టు కేసులు వాయిదాలలో ఉంటాయి.

**వృషభం :** నిష్కారణమైన ఆంతరంగిక భయం నుండి బయటపడతారు. వాహనయోగం.

**మిథునం :** మీకంటూ ఓ ప్రత్యేకతను ఏర్పరచుకోవడానికి అధికంగా శ్రమిస్తారు. ప్రయాణాలు లాభించవు.

**కర్కాటకం :** చాలా కాలం నుండి పెండింగ్‌లో ఉన్న వ్యవహారాలను సమస్యలను పరిష్కరించుకుంటారు.

**సింహం :** ప్రజా సంబంధాలు అధికంగా కలిగిన వ్యాపారస్తులకు అనుకూలం.

**కన్య :** కీలక వ్యవహారాలలో సొంత నిర్ణయాలు శ్రేయస్కరం. ఆర్థికస్థితిగతులు మెరుగ్గా ఉంటాయి.

**తుల :** విదేశాలలోని మీ వారికి గ్రీన్ కార్డ్ లభిస్తుంది. మానసిక ప్రశాంతత లభిస్తుంది.

**వృశ్చికం :** సరికొత్త వ్యాపారాలు చేసే వారు సన్నిహితమవుతారు. ఆర్థికంగా అభివృద్ధి సాధిస్తారు.

**ధనుస్సు :** ప్రభుత్వ పరంగా లాభించవలసిన అంశాలు ఓ కొలిక్కి వస్తాయి.

**మకరం :** జీవితభాగస్వామితో విభేదాలు సమసి పోతాయి. క్రమశిక్షణకు ప్రాముఖ్యతనిస్తారు.

**కుంభం :** సలహాలు సూచనలతో ఇతరులను మార్చలేమని తెలుసుకుంటారు.

**మీనం :** లాభించదు అనుకున్న ప్రతి విషయాన్ని నిర్మొహమాటంగా త్రోసి

- శ్రీమతుమ్మలూరు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# అమిత్‌షా రేపు హైదరాబాద్ రాక

≫ రెండు సభలు నిర్వహించనున్నారు. ఆదిలాబాద్,హైదరాబాద్‌లోని రాజేంద్రనగర్ సభల్లో అమిత్‌షా ప్రసంగిస్తారు. మోడీ కూడా కొద్దిరోజుల క్రితం ఒక రోజు గ్యాపుతో రాష్ట్రానికి వచ్చి పలు హామీలు ఇచ్చిన సంగతి తెలిసిందే. అలాగే బిఆర్ఎస్,కాంగ్రెస్ పార్టీలపై తనదైన శైలిలో మోడీ పంచుల వర్షం కురిపించిన విషయం తెలిసిందే. ఇప్పుడు అమిత్‌షా రాష్ట్ర పర్యటన ఆసక్తికరంగా ఉండేలా రాష్ట్ర బిజెపి నేతలు ప్లాన్ చేస్తున్నారు. 10వ తేదీన మధ్యాహ్నం 3 గంటలకు ఆదిలాబాద్ జిల్లాకు అమిత్ షా చేరుకోనున్నారు. అక్కడ సాయంత్రం 4 గంటల వరకు జనగర్జన సభలో పాల్గొని ప్రసంగిస్తారు. తర్వాత హెలికాప్టర్‌లో హైదరాబాద్‌కు వస్తారు. శంషాబాద్ నోవాటెల్‌కు చేరుకుంటారు. 45 నిమిషాలపాటు విశ్రాంతి తీసుకున్న తర్వాత రాజేంద్రనగర్ నియోజకవర్గంలో జనగర్జన సభలోఅమిత్‌సా ప్రసంగిస్తారు. సభ తర్వాత బిజెపి కీలక నేతలతో సమావేశమవుతారు.

# రాయితీకి బ్రేక్

≫ తెస్తున్నట్లు తెలియవచ్చింది. కాగా ఎరువుల సబ్సిడీ కోసం ఇప్పటికే 2023-24 వార్షిక అంచనా బడ్జెట్‌లో 1.75 లక్షల కోట్ల రూపాయలను కేటాయించింది. ఇది 2022-23 వార్షిక బడ్జెట్ కేటాయింపుల కన్నా తక్కువ. ఈ విధంగా గత ఆర్థిక సంవత్సరంలో ఎరువుల సబ్సిడీ 2.3 లక్షల కోట్ల రూపాయలు కేటాయించగా, ప్రస్తుత ఎరువుల సబ్సిడీ కోసం 1.75 లక్షల కోట్ల రూపాయలను కేటాయించింది. ఇది 2022-23 వార్షిక బడ్జెట్ కేటాయింపుల కన్నా 25 శాతం మేర తక్కువగా కేటాయించడం విశేషం. ప్రపంచ వ్యాప్తంగా ఎరువుల ధరలు తగ్గనున్న నేపధ్యంలో దేశీయంగా వాటి ఉత్పత్తి పెరుగుతుందని అంచనా వేసింది. ఇందువల్లే వీటికి ఇచ్చే సబ్సిడీలను కొత్త బడ్జెట్‌లో తగ్గించింది. మళ్లీ ఇప్పుడు ప్రపంచ వ్యాప్తంగా చోటు చేసుకున్న పరిణామాల నేపధ్యంలో రష్యా తదితర దేశాల కంపెనీలు తగ్గింపు రేట్లకు ఎరువుల సరఫరాను నిలిపివేసి కేవలం మార్కెట్ ధరలకు అనుగుణంగా అధిక ధరలకు సరఫరా చేయాలని నిర్ణయించడంతో కేంద్రంపై భారీగా భారం పడి బడ్జెట్ కేటాయింపులు సైతం సరిపోని పరిస్థితి ఏర్పడినట్లు కేంద్ర అధికారవర్గాలు వెల్లడిస్తున్నాయి.

## ప్రేమతోనే అలాచేశా..

### గన్‌మన్‌పై చేయిచేసుకున్న ఉదంతంపై హోంమంత్రి స్పందన

**హైదరాబాద్, అక్టోబరు 8, ప్రభాతవార్త:** మంత్రి తలసాని శ్రీనివాసయాదవ్ జన్మదిన వేడుకల సందర్భంగా అమీర్‌పేట్‌లో గత శుక్రవారం నాడు బొకే తేలేదనే కారణం తో తన గన్‌మెన్‌పై అకారణంగా చేయిచేసుకున్న హోం మంత్రి మహమూద్ అలీ ఈ ఘటనపై రెండు రోజులు ఆలస్యంగా ఆదివారం నాడు వివరణ ఇచ్చారు. ఈ ఘటన రాష్ట్రవ్యాప్తంగా సంచలనం రేపడం తెలిసిందే. ఈ ఘటనపై స్పందించిన బిఆర్ఎస్ ఎంఎల్‌సి కవిత ఇది దురదృష్టకరమైనదిగా పేర్కొనడంతో పాటు మరోసారి ఇటు వంటివి పునరావృత్తం కావద్దని తెలపగా బాధిత గన్‌మెన్‌కు హోంమంత్రి క్షమాపణ చెప్పాలని కాంగ్రెస్ ఎంఎల్‌ఏ సీతక్క డిమాండ్ చేయడం విదితమే. దీంతో పాటు బిజెపి, సహా పలు పార్టీల నాయకులు సైతం మహమూద్ అలీ చర్యలను దుయ్యబట్టారు. అయితే ఈ ఘటనపై ఇప్పటివరకు స్పందించని హోం మంత్రి మహమూద్ అలీ ఆదివారం మలక్‌పేట్‌లో జరిగిన ఓ కార్యక్రమంలో పాల్గొన్న సందర్భంగా మీడియా అడిగిన ప్రశ్నకు ఇది అనుకోకుండా జరిగిందని, వాస్తవానికి తనవద్ద గన్‌మేన్‌గా వున్న కానిస్టే బుల్ తన కొడుకులాంటి వాడని అన్నారు. ప్రేమతోనే తాను అలా చేశా నని, ఈ విషయంలో తనకు ఎలాంటి దురుద్దేశం లేదని ఆయన తెలిపారు. తనవద్ద పనిచేసే అందరిని తాను గౌరవించే వ్యక్తినని హోం మంత్రి వెల్లడించారు.

## రాష్ట్రంలో అదనంగా 5,760 ఎంబిఎ, ఎంసిఎ సీట్లకు అనుమతి

### ప్రైవేటు కాలేజీల్లోని అనుమతి.. సెల్ఫ్‌ఫైనాన్స్‌గా అనుమతి.. ఉత్తర్వులిచ్చిన రాష్ట్ర ప్రభుత్వం

**హైదరాబాద్, అక్టోబరు 8, ప్రభాతవార్త:** రాష్ట్రంలో ఈ ఏడాది 5760 ఎంబీఏ, ఎంసీఏ సీట్లు అదనంగా అందుబాటులోకి రానున్నాయి. అయితే ఈ సీట్లు కేవలం ప్రైవేటు కాలేజీల్లో మాత్రమే అనుమతి ఇస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులిచ్చింది. ప్రైవేటు కాలేజీల్లో కూడా సెల్ఫ్‌ఫైనాన్స్ రూపంలో ఆయా సీట్లకు అనుమతి ఇచ్చింది. సెల్ఫ్‌ఫైనాన్స్ రూపంలో అంటే కొత్తగా అనుమతి పొందిన ప్రైవేటు కాలేజీల్లో ఎంబీఏ, ఎంసీఏ కోర్సుల్లో చేరితే వారికి ప్రభుత్వం నుంచి ఫీజురీయింబర్స్‌మెంట్ రాదు. వాటిని సెల్ఫ్‌ఫైనాన్స్ కోర్సులుగా అనుమతి ఇస్తూ సాంకేతిక విద్యా శాఖ కమిషనర్ వాకాటి కరుణ ఉత్తర్వులు జారీ చేశారు. రాష్ట్రంలోని 37 కాలేజీల్లో 3060 ఎంబీఏ సీట్లకు.. అలాగే 25 కాలేజీల్లో 2700 సీట్లు ఎంసీఏ కాలేజీల్లో అనుమతి ఇచ్చారు. ఈ సీట్లను ఈ ఏడాది అంటే 2023-24 విద్యా సంవత్సరం నుంచే అమలు చేయనున్నారు. అయితే ఎంబీఏ, ఎంసీఏ సీట్ల భర్తీ కోసం ఐసెట్ పరీక్షను నిర్వహించి తద్వారా కౌన్సెలింగ్‌తో సీట్ల భర్తీ చేపడుతున్న సంగతి తెలిసిందే. అయితే ఐసెట్ తుది విడత కౌన్సెలింగ్ ముగిసి 10 రోజులు దాటిన నేపథ్యంలో కొత్తగా అనుమతి వచ్చిన ఎంబీఏ, ఎంసీఏ సీట్లను భర్తీ చేయడానికి మరోసారి ఐసెట్-2023 కౌన్సెలింగ్‌కు అవకాశం కల్పించాల్సి వస్తుంది.

## ఇంటర్నేషనల్ ఫిజిక్స్ ఒలింపియాడ్‌లో గోల్డ్‌మెడల్

### తెలుగుతోపాటు కన్నడ, ఇంగ్లీష్, ఫ్రెంచ్ భాషల్లో ప్రావీణ్యం

**హైదరాబాద్, అక్టోబరు 8, ప్రభాతవార్త:** రాష్ట్రానికి చెందిన ఇంటర్ ద్వితీయ సంవత్సరం చదువుతున్న సిద్విక్‌సుహాస్ అల్లడబోయిన ఇంటర్నేషనల్ ఫిజిక్స్ ఒలంపియాడ్‌లో గోల్డ్‌మెడల్ సాధించాడు. ఇంటర్మీడియట్ చదువుతున్నప్పటికీ అతను తెలుగుతోపాటు కన్నడ, ఇంగ్లీష్, ఫ్రెంచ్ భాషల్లోనూ ఎంతో ప్రావీణ్యంతో ముందుకు వెళుతున్నాడు. అంతర్జాతీయంగా పేరుగాంచిన పోటీ పరీక్షలను రాసి తెలుగువాడి సత్తా చాటాడు. జాతీయ, అంతర్జాతీయ ఒలింపియాడ్ పరీక్షల్లో ప్రపంచ ర్యాంక్ సాధించి చరిత్ర సృష్టించాడు. ఐఎన్‌పీహెచ్‌వో-53-2023లో జాతీయ టాప్ ర్యాంకర్‌గా నిలిచి గోల్డ్ మెడల్ సాధించాడు. ఐపీహెచ్‌వో-52(ఎన్ఎస్ఈపీ)2022లో జాతీయస్థాయి క్యాంప్‌కి సెలెక్ట్ అయి అక్కడ కూడా గోల్డ్‌మెడల్ సాధించాడు. ఇక ఐఎంవో-63-2022లో కూడా సుహాస్ బంగారు పతకాన్ని సొంతం చేసుకున్నాడు. వీటితోపాటు టోఫెలిబ్ట్-11, శాట్-1500తోపాటు ప్రపంచ ప్రఖ్యాత కేంబ్రిడ్జ్ గణిత పరీక్షలోనూ అత్యుత్తమంగా నిలిచాడు. శాప్ స్కాలర్‌షిప్‌లో ఇన్ఫినిటీ లెర్నింగ్ ద్వారా అంతర్జాతీయ అత్యుత్తమ విద్యా పనితీరు కోసం 1.20 లక్షల యూఎస్ డాలర్లు.. ఒలింపిక్(గణితం మరియు భౌతికశాస్త్రం) ట్యూటర్‌గా పనిచేయడం ద్వారా 40వేల యూఎస్ డాలర్లను గెలుచుకున్నాడు. ఆన్‌లైన్ తరగతుల కోసం స్వంత స్టార్టప్‌ను కూడా ప్రారంభించాడు.

# మా బతుకుల్లో మట్టి పోస్తే ఊరుకోం

- పెరేడ్ మైదానంలో ముదిరాజ్‌ల ఆత్మగౌరవ సభ
- ఓట్లు మావే.. సీట్లు మావే
- జనాభా ప్రకారం 11 ఎమ్మెల్యేల సీట్లు రావాలి
- హుజూరాబాద్ ఎమ్మెల్యే ఈటల రాజేందర్


ముదిరాజ్ ఆత్మగౌరవ సభలో ప్రసంగిస్తున్న హుజురాబాద్ ఎమ్మెల్యే ఈటల రాజేందర్

**హైదరాబాద్ (బేగంపేట) అక్టోబరు 8, ప్రభాతవార్త :** రాష్ట్రంలో ముదిరాజ్‌లు అత్యధిక (11)శాతం ఉన్నారని, కానీ ముదిరాజ్‌లను రాజకీయంగా ఏ పార్టీ ఆదరించడం లేదని, ఈటెల రాజేందర్ అన్నారు. ఆదివారం పరేడ్ మైదానంలో జరిగిన ముదిరాజ్ ఆత్మగౌరవ సభకు ఈటెల ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడెతూ ఓట్లు మావే. సీట్లు మావే అనే నినాదాన్ని ఇచ్చారు. మా బతుకుల్లో మట్టి పోస్తే ఊరుకునే జాతి మాది కాదన్నారు. జనాభా ప్రకారం ముదిరాజ్ లకు 11సీట్లు ఇవ్వాలని డిమాండ్ చేసారు. బీసీలకు 9మంత్రి పదవులు ఇవ్వాల్సి ఉంటే కేవలం మూడు పదవులు మాత్రమే ఇచ్చారని ఆయన ఆరోపించారు. మా (ముదిరాజ్ ఆత్మగౌరవ సభ)జాతి పరేడ్ గ్రౌండ్‌లో నిర్వహిస్తున్న సభను అడ్డుకునేందుకు అనేక ప్రయత్నాలు చేసారని, కరీంనగర్, నిజామాబాద్ హైవేలతో పాటు పలు ప్రాంతాల్లో రోడ్లను బ్యారికేడ్లతో బ్లాక్ చేసి సభకు తరలి వస్తున్న బస్సులను రాకుండా అడ్డుకున్నరు అని ఆయన ఆరోపించారు. ఒక్క వంతు జనాభా వస్తేనే పరేడ్ మైదానం నిండిపోయిందని, మూడు వంతుల జనాలు రోడ్లపైనే నిల్చిపోయారన్నారు. దళిత ముఖ్యమంత్రి అని చెప్పి దళితులను మోసం చేసారని అన్నారు. పదేళ్లుగా ఆదివాసీలకు ఒక్క పదవి అయినా ఇవ్వలేదని ధ్వజమెత్తారు. బానిసలుగా బతుకుదామా. పిడికిలెత్తి ముందుకు వెళ్దామా అని ముదిరాజ్‌లను ఉత్తేజ పరిచారు. ఓట్లు మావే సీట్లు మావే అనే నినాదాలివ్వాలని సూచించారు. అన్ని పార్టీల్లో ముదిరాజ్ లకు సీట్లు కేటాయించాలని అంతే కాకుండా మత్స్య కారం రక్షణ చట్టం, ముదిరాజ్ కార్పోరేషన్ ఏర్పాటు చేయాలని ఈటెల డిమాండ్ చేసారు. బీఆర్ఎస్ ప్రభుత్వం ముదిరాజ్‌లకు ఒక్క సీటు ఇవ్వలేదని ఆయన ఆగ్రహం వ్యక్తం చేసారు. సభకు వస్తున్న వారిని అడ్డుకునేందుకు అనేక ప్రయత్నాలు చేశారని, ఈ మీటింగ్‌కు వెళితే ప్రభుత్వ పధకాలు రావటూ బెదిరించారన్నారు. ఎన్ని అడ్డంకులు సృష్టించినా అన్నింటినీ ఎదుర్కొని ముదిరాజ్ ఆత్మగౌరవ సభకు భారీగా తరలి వచ్చారన్నారు. తన 20ఏళ్ల రాజకీయ జీవితం అందరికీ తెలుసని, తాను ప్రజల మనిషినన్నారు. 14ఏళ్ల ప్రత్యేక తెలంగాణా ఉద్యమంలో ముందుండి పోరాడానని గుర్తు చేసారు. ఎన్ని కేసులు పెట్టినా, గుండాలు చంపుతామని బెదిరించినా వెనక్కి తగ్గలేదన్నారు. రాష్ట్రంలోని అన్ని కులాల సమస్యలపై గొంతెత్తి పోరాడానని అన్నారు. ముదిరాజ్ లను బీసీ డి నుంచి ఏ లోకి మార్చాలని నేను ఎమ్మెల్యేగా అయినప్పటి నుంచి కొట్లాడుతూనే ఉన్నా అన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి దివంగత డా. వైఎస్ రాజశేఖరరెడ్డి జడ్చర్ల సభలో ముదిరాజ్ లను డి నుంచి ఏ కు మారుస్తా అని ప్రకటించారని. అదే సభలో మైనార్టీలకు 4శాతం రిజర్వేషన్లు ప్రకటించారని బసీ ఏ రిజర్వేషన్ ఒక్క సంవత్సరం మాత్రమే అమలైందని ఆయన అన్నారు. మైనారిటీ వాళ్ల ఏడు మంది ఎమ్మెల్యేలు ఉన్నారు కాబట్టీ సుప్రీంకోర్టులో వారు గెలిచారని మన తరపున ఎవరూ లేక పట్టించుకోలేదన్నారు. బీసీ ఏ కోసం డిసెంబర్ 18 2016న నిజాం కాలేజిలో పెద్ద సభ పెట్టాం అని, ఏడేండ్లు గడిచినా సమస్య మాత్రం పరిష్కారం కాలేదన్నారు. మందిది మాకు కావాలని అడగలేదు. మాది మాకు కావాలని అడుగుతున్నం. నీలం మధు, శ్రీనివాస్, పులిమామిడి రాజు లేరా. ఎందుకు ఎమ్మెల్యే టికెట్ ఇవ్వలేదని. నాకు అవకాశం ఇస్తే అప్పటి నుంచి ఇప్పటి వరకు ఓడిపోలేదని ఆయన గుర్తు చేసారు. నేను పొత్తుల సద్ది లాంటి వాడిని మాదిగల మీటింగ్ కు పోతే రాజేందర్ మాదిగ అని, లంబాడిల మీటింగ్ కు పోతే రాజేందర్ నాయక్ అని పిలిచే వారు. అణగారిన వర్గాల వారు ఏదో ఒక రోజు మా జీవితాలు మీ చేతుల్లో పడక పోతాయా బ్రతుకులు మారకపోతాయా అని మాట్లాడిన సందర్భాలు ఎన్నో ఉన్నాయన్నారు. 40 రోజులు అసెంబ్లీలో మీటింగ్‌లు పెట్టి అన్ని కులాలు ఎలా బాగుపడాలో ప్రణాళిక తయారు చేసిన వాడిన తానే అన్నారు. ముదిరాజ్ జనాభా 11 శాతం ఉంది. 20వేల కోట్ల బడ్జెట్ మాకు ఇవ్వాలి. చేపపిల్లల పేరుతో మాకు ఇచ్చేది 500కోట్లు ఈ వేదిక నుండి డిమాండ్ చేస్తున్నా. చేప పిల్లలు కాదు డబ్బులు ఇవ్వండి నాణ్యమైన చేప పిల్లలను మేమే కొనుక్కుంటాం. ప్రాజెక్టుల్లో చెరువులలో సంపూర్ణ అధికారం ఇవ్వాలి. ప్రతి మత్యకారునికి సభ్యత్యం ఇవ్వాలి. కేజీ కల్చర్ పద్ధతిలో చేపలు పెంచేందుకు యువతకు నిధులు ఇవ్వాలి. ప్రాజెక్టులలో సోలార్ ప్యానెల్స్ పెట్టి మా ఉపాధి పొగొడితే వాటిని పగల గొట్టుడు ఖాయం అన్నారు. ఇంకా ఈ సభలో తెలంగాణా రాష్ట్రం నుంచి వచ్చిన పలువురు మాట్లాడుతూ అన్ని పార్టీల్లో తమకు సముచిత స్థానం కల్పించాలని డిమాండ్ చేసారు. రవికుమార్ ముదిరాజ్ అలియాస్ బిత్తిరి సత్తి మాట్లాడుతూ తమ జనాభాకు సరిపోయే విధంగా కుర్చీలు ఇయ్యాలని డిమాండ్ చేసారు. చెరువులలో మృతి చెందుతున్న వారి గురించి ఎందుకు ప్రభుత్వం ఆలోచించడం లేదని ప్రశ్నించారు. ఇంకా ఈ సభలో తెలంగాణా రాష్ట్ర సంక్షేమ సంఘం (టీఆర్ఎంఎస్) అధ్యక్షులు లోకన బోయిన వెంకటరమణ ముదిరాజ్, మాజీ మంత్రి చంద్రశేఖర్, జి. భూపతి ముదిరాజ్ , బోయిని చద్రశేఖర్ ముదిరాజ్, నిజ్జన రమేష్, బిత్తిరి సత్తి అలియాస్ రవికుమార్ ముదిరాజ్, భాను ప్రకాష్ , నీలం మధు ముదిరాజ్, అంబర్ పేట శంకర్ ముదిరాజ్, పులిమామిడి రాజు, , మద్దెల సంతోష్ ముదిరాజ్, అందె బాబయ్య ముదిరాజ్, తెలంగాణా మన ముదిరాజ్ మహాసభ ప్రధాన కార్యదర్శి బైరి శంకర్ , రాష్ట్ర ఉపాధ్యక్షులు బికే మహేష్. రాష్ట్ర కమిటీ సభ్యులు ఎం. నాగేశ్వర్, యూత్ ప్రశిడెంట్ ధరమ్ యువరాజ్, ముదిరాజ్ మత్యకారుల సంఘం ఇక ఆత్మగౌరవ సభకు రాష్ట్రం లోని నలు మూలల నుంచి పెద్ద ఎత్తున ముదిరాజ్‌లు హాజరయ్యారు.

## రాష్ట్రంలో ఎన్నికల వేళ ఎక్సైజ్ శాఖ అప్రమత్తం

### సరిహద్దుల్లో ప్రత్యేక చెక్‌పోస్టులు ఏర్పాటు
### అధికారులతో ప్రత్యేక తనిఖీలు

**హైదరాబాద్, అక్టోబరు 8, ప్రభాతవార్త:** రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తున్న వేళ ఎక్సైజ్ శాఖ అప్రమత్తమైంది. మరో రెండు మూడు రోజుల్లో ఎన్నికల షెడ్యూల్ విడుదల కానున్న నేపథ్యంలో అధికారులు ప్రత్యేకంగా ఎన్‌ఫోర్స్‌మెంట్ దళాలను రంగంలోకి దింపారు. రాష్ట్ర సరిహద్దుల వెంట వాహనా లను తనిఖీ చేసేందుకు 21 శాశ్వత ఎక్సైజ్ పోస్టులను ఏర్పాటు చేయడంతో పాటు ఆంధ్రప్రదేశ్ సరిహద్దుల్లో 8, మహారాష్ట్ర సరిహద్దుల్లో 8, కర్నాటక సరిహద్దులో 4, ఛత్తీస్‌గడ్ సరిహద్దులో ఒక చెక్‌పోస్టు ఏర్పాటు చేశారు. ఈ చెక్‌పోస్టుల వద్ద సీసీటీవీ కెమె రాలు ఏర్పాటు చేసి రాష్ట్ర ప్రధాన కార్యాలయం వద్ద కమాండ్ కంట్రోల్ సెంటర్‌తో అనుసంధానం చేశారు.

పోలీసులు, ఇతర ఎన్ఫోర్స్‌మెంట్ ఏజెన్సీల సమన్వయంతో 89 ఇంటిగ్రేటెడ్ చెక్‌పోస్టులు, 4 సరిహద్దు మొబైల్ పెట్రోలింగ్ పార్టీలు, 8 ఇన్‌కమింగ్ రైలు మార్గాల నుంచి తనిఖీ చేయడానికి 13 ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేశారు. బస్‌స్టేషన్లు, రైల్వే స్టేషన్లు, విమానాశ్రయాలలో తనిఖీలు నిర్వహిస్తున్నారు. కాగా, ఈ నెల 5న కేంద్ర ఎన్నికల సంఘం సమీక్షా సమావేశం అనంతరం ఎన్ఫోర్స్‌మెంట్ కార్య కలాపాలు వేగవంతం చేశారు. ఇప్పటివరకు రూ.1.14 కోట్ల విలువైన 14,227 లీటర్ల మద్యం, 1710 కిలోల బెల్లం, 170 కిలోల గంజాయితో పాటు 21 వాహనాలను స్వాధీనం చేసుకున్నారు. రాష్ట్రవ్యాప్తంగా 29663 మంది వివాదాస్పద వ్యక్తులతో పాటు పలువురు



నిందితులను అదుపులోకి తీసుకున్నారు. గతంలో ఎన్నికలకు సంబంధించి నేర చరిత్ర ఉన్న 14 మందిపై పీడీ యాక్టు నమోదు చేశారు. అలాగే, రాష్ట్రంలో నేర చరిత్ర ఉన్న 8362 మంది నిఘా పరిధిలో ఉన్నట్లు ఎక్సైజ్ శాఖ వర్గాలు వెల్లడించాయి.

## రూ. లక్ష వరకు రుణమాఫీ రైతులందరికీ చేయాలి

### నేడు ధర్నాలు
### తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం

**హైదరాబాద్, అక్టోబరు 8, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని రైతులందరికీ రూ. లక్ష వరకు రుణమాఫీ చేయాలని తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం డిమాండ్ చేసింది. రూ. లక్ష వరకు రుణం ఉన్న రైతులందరికీ రుణమాఫీ చేయాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 9న ధర్నాలు చేపట్టనున్నట్టు సంఘం రాష్ట్ర అధ్యక్షులు భాగం హేమంతరావు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పశ్య పద్మ తెలిపారు. 2018 డిసెంబర్ 11 నాటికి బ్యాంకుల్లో పంటరుణాలు తీసుకున్న రైతులకు రుణమాఫీ చేస్తామని రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిందని గుర్తు చేశారు. నాలుగు విడతల్లో అమలు చేస్తామని ప్రకటించిందని కానీ ప్రభుత్వం 4 విడతలోలన రుణమాఫీ చేయలేదన్నారు. రైతులు, రైతు సంఘాలు నిరంతరంగా రుణమాఫీని ఏకకాలంలో చేయాలని.. లేనిపక్షంలో వడ్డీభారం తడిసి మోపుడు అవుతుందని ఉద్యమించినా ప్రభుత్వం స్పందించలేదన్నారు. కేవలం రూ. 25వేల వరకు పంట రుణాలు పొందిన వారికి 2020 ఏడాదిలో రుణమాఫీ చేసిందని తెలిపారు. రూ. 50వేల వరకు రుణమాఫీ చేస్తామని ఉప ఎన్నికల సందర్భంగా ముఖ్యమంత్రి ప్రకటించినప్పటికీ ఇప్పటి వరకు కేవలం 5 శాతం మందికి మాత్రమే రుణమాఫీ చేశారని అన్నారు. ఇప్పుడేమో రేపు జరగబోయే అసెంబ్లీ ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని రుణమాఫీ 45 రోజుల్లఓ చేస్తామని ప్రకటించారని గుర్తు చేశారు. ఈ నేపథ్యంలో రాష్ట్రంలో రూ. లక్ష వరకు ఉన్న రుణమాఫీని రైతులందరికీ వెంటనే పూర్తి చేయాలని వారు డిమాండ్ చేశారు.

## ఇద్దరు ఐపిఎస్‌ల బదిలీ

### టిఎస్‌పిఎ అదనపు డైరెక్టర్‌గా ఎఆర్ శ్రీనివాస్, రాచకొండ అడ్మిన్ జాయింట్ సిపిగా అంబర్‌కిశోర్‌ఝా

**హైదరాబాద్, అక్టోబరు 8, ప్రభాతవార్త:** ఇద్దరు సీనియర్ ఐపిఎస్ అధికారులను బదిలీ చేస్తూ సర్కారు ఆదివారం ఆదేశాలు జారీచేసింది. ఎసిబి అదనపు డైరెక్టర్‌గా వున్న ఎఆర్ శ్రీనివాస్‌ను తెలంగాణ పోలీసు అకాడమీ అదనపు డైరె క్టర్‌గా నియమించగా హోంగార్డుల విభాగం డిఐజిగా వున్న అంబర్ కిశోర్ ఝా ను రాచకొండ కమిషనరేట్‌లో పరిపాలనా విభాగం జాయింట్ పోలీసు కమిషనర్‌గా బదలీ అయ్యారు. కాగా ఎఆర్ శ్రీనివాస్ ఇటీవలే నగర పోలీసు విభాగం నుంచి ఎసిబికి బదలీకాగా వున్నపళంగా తిరిగి పోలీసు అకాడమికి బదలీకావడం గమనార్హం. అంబర్‌కిశోర్‌ఝా సైతం ఇటీవలే హోంగార్డుల విభా గంలో డిఐజిగా నియమితులు వున్నట్లుండి ఆయన కూడా బదలీ అయ్యారు.

## నేటి నుంచి పిఇసెట్ రెండో విడత కౌన్సెలింగ్

### 12, 13 తేదీల్లో వెబ్ ఆప్షన్లకు అవకాశం

**హైదరాబాద్, అక్టోబరు 8, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని బీపీఈడీ, డీపీఈడీ కాలే జీల్లో అడ్మిషన్ల కోసం నిర్వహించిన పీఈసెట్-2023 రెండో విడత కౌన్సెలింగ్‌ను నేటి(సోమవారం) నుంచి ప్రారంభించనున్నారు. రెండో విడత కౌన్సెలింగ్‌లో భాగంగా నేడు, రేపు(మంగళవారం) కౌన్సెలింగ్‌కు దరఖాస్తు చేసుకోవడానికి అవకాశం కల్పించారు. దరఖాస్తు చేసుకున్న వారిలో 12న వెబ్ ఆప్షన్లకు అర్హత కలిగిన వారి జాబితాను ప్రకటిస్తారు. అర్హత కలిగిన వారు ఈ నెల 12, 13 తేదిల్లో వెబ్ ఆప్షన్లను ఇవ్వాల్సి ఉంటుంది. వెబ్ ఆప్షన్లను ఎడిట్ చేసుకోవడానికి ఈ నెల 14న అవకాశం కల్పించారు. 17న రెండో విడత సీట్ల కేటాయింపును చేస్తారు. ఇక సీటు పొందిన విద్యార్థులు ఈ నెల 18 నుంచి 21 వరకు ఆయా కాలేజీల్లో చేరాల్సి ఉంటుంది. రాష్ట్రంలో 1819 సీట్లు కన్వీనర్ కోటాలో అందుబాటులో ఉండగా.. వాటిలో 785 సీట్లు మొదటి విడతలో కేటాయించారు.

## నేటి నుంచి పుణె ఎక్స్‌ప్రెస్ ఖాజీపేట వరకు పొడిగింపు

**గుంతకల్లు రైల్వే, అక్టోబరు 8 ప్రభాతవార్త:** దక్షిణ మధ్య రైల్వే ప్రస్తుతం పుణె హడాప్సర్- హైదరాబాద్-పుణె హడాప్సర్‌ల మధ్య నడుపుతున్న నెంబర్ 17014/13 ట్రై వీక్లీ ఎక్స్ ప్రెస్ రైలు సర్వీసులను ప్రయాణికుల సౌకర్యార్థం ఈ నెల 09 సోమవారం నుంచి సికింద్రాబాద్ డివిజన్ పరిధిలోని ఖాజీపేట వరకు పొడిగించినట్లు రైల్వే వర్గాలు తెలిపాయి. ప్రతి సోమ, గురు, శనివారాల్లో ఖాజీ పేట నుంచి పుణె హడాప్సర్‌కు బయల్దేరే నెం.17014 ట్రై వీక్లీ ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసు ఖాజీ పేట నుంచి సాయంత్రం 6:15 గంటలకు బయ ల్దేరి, జనగాం 06:59/07:00, భువనగిరి 07:29/30, సికింద్రాబాద్‌కు రాత్రి 8:25/35, బేగంపేట 08:46/47, లాతూర్ రోడ్ తెల్లవారు జామున 03:00/05, పుణె హడాప్సర్‌కు ప్రతి మంగళ, శుక్ర, ఆదివారాలలో ఉదయం 10:50 గంటలకు చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో పూణె హడాప్సర్ నుంచి ఖాజీ పేటకు బయల్దేరే నెంబర్ 17013 ట్రై వీక్లీ ఎక్స్ ప్రెస్ ప్రతి మంగళ, శుక్ర, ఆదివారాలలో మధ్యాహ్నం 03:30- గంటలకు పుణె హడాప్సర్ నుంచి బయల్దేరి, లాతూర్‌రోడ్డు రాత్రి 9:30/35, బేగంపేట 02:09/10, సికింద్రాబాద్‌కు తెల్లవారుజామున 02:35/45, భువనగిరి 03:19/20, జనగాం 03:49/50, ఖాజీపేటకు ప్రతి బుధ, శని, సోమ వారాల్లో ఉదయం 6:45గంటలకు చేరుకుంటుంది.

## తెలంగాణలో స్వర్ణయుగాన్ని తీసుకొచ్చిన కెసిఆర్ పాలన

- లండన్‌లో విద్యార్థులతో ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత చిట్‌చాట్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, అక్టోబరు 8:** సిఎం కెసిఆర్ పాలన తెలంగాణలో స్వర్ణయుగాన్ని తీసుకొచ్చిందని, అన్ని రంగాల్లో రాష్ట్రం అగ్రగామిగా నిలబడిందని బిఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత తెలిపారు. లండన్ పర్యటనలో ఉన్న కవిత నేషనల్ ఇండియన్ స్టూడెంట్స్ అండ్ అలుమ్ని అసోసియేషన్-యుకె(ఎన్ఐఎస్ఏయూ) సభ్యులతో చిట్‌చాట్ చేశారు. విద్యార్థులు అడిగిన పలు పలు ప్రశ్నలకు సమాధానాలు ఇచ్చారు. మహిళా రిజర్వేషన్లు, తెలంగాణ అభివృద్ధి, తన రాజకీయ జీవితం వంటి అంశాలపై తన అభిప్రాయాన్ని పంచుకున్నారు. తెలంగాణ ఏర్పడిన వెంటనే సకల జనుల సర్వే నిర్వహించామని, దాని వల్ల రాష్ట్రంలోని ప్రజల సామాజిక ఆర్థిక స్థితిగతుల వివరాలను సేకరించామని తెలిపారు. ప్రజలను పైకి తేవడానికి ప్రస్తుతం ఆ వివరాలు ప్రభుత్వానికి ఎంతగానో ఉపయోగపడు



తున్నాయని చెప్పారు. సిఎం కెసిఆర్ ప్రభుత్వం కులవృత్తుల వారికి అనేక ప్రోత్సాహకాలు అందిస్తూ ప్రోత్సహిస్తోందన్నారు. ఉదాహరణకు చెరువులు మరమ్మతు చేసి ఉచితంగా చేప పిల్లలు పంపిణీ చేయడం వల్ల రాష్ట్రంలోని మత్స్యకారుల జీవితాల్లో గణనీయమైన మార్పు సంభవించిందని వివరించారు. భూప్రపంచంలో కేవలం మానవ సమూహంలో మాత్రమే మహిళల పిల్ల విఫో ఉందని, సమాన అవకాశాలు లభించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. మహిళా రిజర్వేషన్ల బిల్లు కోసం గతేడాది నవంబరు నుంచి తాను ఉద్యమాన్ని ఉధృతం చేశానని, ఈ ఏడాది మార్చి నెలలో ఢిల్లీలో భారీ ధర్నా నిర్వహించానని, రౌండ్ టేబుల్ సమావేశాన్ని నిర్వహించానని వివరించారు. తమ పార్టీ తరఫున పార్లమెంట్‌లో ప్రైవేటు మెంబర్ బిల్లును ప్రవేశపెట్టామని, ఇతర రాజకీయ పార్టీలపై కూడా ఒత్తిడి తీసుకొచ్చామని వివరించారు. మహిళా రిజర్వేషన్లపై ప్రజల్లో అవగాహన వస్తోందని తెలిపారు. మరోవైపు మహిళా భద్రత గురించి తెలంగాణ ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుందని, షీ టీమ్స్ ఏర్పాటు చేసిందని చెప్పారు. సిఎం కెసిఆర్ తెలంగాణ కోసం చిత్తశుద్ధితో పనిచేశారని చెప్పడంలో సందేహమే లేదని, తెలంగాణ ఏర్పాటు కావడమే తన లక్ష్యమని పదవులు ముఖ్యంకాదని కెసిఆర్ అన్నారని మాజీ రాష్ట్రపతి ప్రణబ్ ముఖర్జీ తన పుస్తకంలో రాశారని గుర్తు చేశారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ప్రత్యక్ష రాజకీయాల్లోకి వచ్చానని, ప్రజల కోసం చాలా కష్టపడి పనిచేశానని చెప్పారు. ప్రజా జీవితంలో మనం ఏమిటో అన్నది మాత్రమే ప్రజలు చూస్తారని, కుటుంబ నేపథ్యాన్ని కాదని స్పష్టం చేశారు.

## మణిపూర్‌లో అనధికారికంగా ప్రాంతాల పేర్లు మార్పు



- గవర్నర్ అనసూయ ఉయికీ ఆగ్రహం

**ఇంఫాల్, అక్టోబరు 8:** జాతుల మధ్య ఘర్షణలతో అట్టుడికిపోతున్న మణిపుర్‌లో అనధికారికంగా పలు ప్రాంతాల పేర్లు మారుతున్నాయి. కమ్యూనికేషన్ వ్యవస్థ, మ్యాప్‌లపై కొత్త పేర్లను చేర్చడంపై మణిపుర్ గవర్నర్ అనసూయ ఉయికీ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇలాంటివి జరుగుతున్నట్లు తమ దృష్టికి వచ్చిందని, వెంటనే వాటిని కట్టడి చేయాలని స్థానిక అధికారులకు ఒక ఉత్తర్వు విడుదల చేశారు. లేనిపక్షంలో అవి ఉద్రిక్తతలను మరింత పెంచే ప్రమాదం ఉందన్నారు. ఆ ఉత్తర్వుల్లో సిఎస్ వినీత్ జోషి సంతకం చేశారు. అనధికార పేర్ల మార్పును తక్షణమే అడ్డుకోవాలని, అలాంటి ఉల్లంఘనలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని అందులో పేర్కొన్నారు. రెవెన్యూ రికార్డుల్లో లేని ఏ పేరునైనా అక్రమంగానే పరిగణించాలని ఆదేశించారు. విశ్వసనీయ వర్గాల సమాచారం ప్రకారం రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి ఓ అంశం వచ్చింది. చాలా పౌర సంఘాలు, విద్యాసంస్థలు, వాణిజ్య సంస్థలు వ్యక్తులు ఉద్దేశపూర్వకంగా ప్రాంతాల పేర్లు మారుస్తున్నట్లు తెలిసింది. అది అభ్యంతరకరమైన పని. దాంతో తెగల మధ్య మరింత వివాదం రాజుకునే ప్రమాదముందని సిఎస్ జోషి పేర్కొన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో అలాంటి చర్యలు ఎంత మాత్రం ఆమోదయోగ్యం కాదని చెప్పారు. ప్రస్తుతం మణిపుర్‌లోని చాలా ప్రాంతాలు గూగుల్ మ్యాప్స్‌లో రెండు పేర్లతో కనిపిస్తున్నట్లు సమాచారం. గతంలో కాంగ్రెస్ హయాంలో థాంగ్జింగ్ హిల్ పేరును థాంగ్టిగ్‌గా అధికారికంగా మార్పు చేశారు. కుకీ తెగకు గుర్తింపుగా ఈ పేరు మార్పు జరిగింది. అయితే దీనిని మొయిరాంగ్ జిల్లాలో ఆ కొండకు సమీపంగా నివసించే మైతేయ్ తెగ ప్రజలు తీవ్రంగా వ్యతిరేకించారు. గత వారంలో కుకీ తెగ చురాచంద్‌పుర్ జిల్లా పేరును లమ్కాగా మార్చింది. అదే పేరుతో వచ్చిన పార్సిళ్లు డెలివరీ కాకుండా పోస్టాఫీసుల్లో పేరుకుపోయాయని కొందరు సామాజిక మాధ్యమాల్లో పోస్టులు పెట్టారు. దాంతో ఇండియా పోస్ట్ ట్విటర్‌లో వివరణ ఇచ్చింది. మణిపుర్‌లో ప్రస్తుత పరిస్థితుల కారణంగా మీకు అందాల్సిన డెలివరీలు ఆలస్యమైనందుకు చింతిస్తున్నాం. లమ్కా పేరిట పిన్‌కోడ్ అందుబాటులో లేదని ట్విటర్ పోస్టులో తెలిపింది. జాతుల మధ్య ఘర్షణలు చోటు చేసుకున్న నేపథ్యంలో ఇండీజెనస్ ట్రైబల్ లీడర్ ఫోరం ఒక ప్రకటన విడుదల చేసింది. ప్రత్యేక పాలనా వ్యవస్థ ఏర్పాటయ్యే వరకు చురాచంద్‌పుర్ ప్రజలు లమ్కా పదాన్ని వినియోగించవద్దని అందులో కోరింది. మణిపుర్‌లోని పలు అసెంబ్లీ స్థానాలు గూగుల్ మ్యాప్స్‌లో రెండు పేర్లతో కనిపిస్తున్నాయి. పలు చోట్ల కుకీ తెగ ప్రజలు తమకు అనుకూలంగా ఉండేలా కాలనీని వెంగ్ అని మార్చారు. దీనిపై మైతేయ్ తెగ మండిపడుతోంది. వికీపీడియా, గూగుల్ మ్యాప్స్‌లో వెంగ్‌ను చేర్చడంపై అభ్యంతరం వ్యక్తం చేస్తోంది. ఇలా పేర్లు మార్చడాన్ని తీవ్రంగా పరిగణించిన ప్రభుత్వం సైబర్ క్రైమ్ విభాగం సాయంతో ఇందులో ప్రమేయమున్న వ్యక్తుల వివరాలను ఆరా తీస్తోంది.

వార్త

చక్కగా మాట్లాడదలుచుకున్నవారు ముందు చక్కగా వినడం నేర్చుకోవాలి.

-ఆర్.ఫోకాల్ట్

# మరుగుతున్న పశ్చిమాసియా!

ఒకపక్క రష్యా ఉక్రెయిన్‌ల మధ్య కొనసాగుతున్న యుద్ధం మారణహోమం సృష్టిస్తుంటే ఇప్పుడు తాజాగా అకస్మికంగా ఎలాంటి సంకేతాలు లేకుండా ఇజ్రాయెల్, పాలస్తీనాలోని హమాస్ మధ్య శనివారం ప్రారంభమైన భీకరపోరు ఒక్కసారిగా యావత్ ప్రపంచాన్ని ఉలిక్కిపరిచింది. పశ్చిమాసియాలో ఈ యుద్ధం ఎలాంటి పరిణామాలకు దారితీస్తుందోనని ప్రపంచ వ్యాప్తంగా ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. ప్రపంచ వ్యాప్తంగా వివిధ దేశాధినేతలు ఈ ఉగ్రదాడులను ముక్తకంఠంతో ఖండిస్తు న్నారు. ఇప్పటికే ఈ పోరులో వందలాదిమంది మృతి చెందగా వెలాదిమంది క్షతగాత్రులయ్యారు. శనివారం 'ఆపరేషన్ అక్సా ఫ్లడ్' పేరుతో ఇజ్రాయెల్‌పై దాదాపు ఏడువేల రాకెట్లతో అటు జల, వాయు ముప్పేటగా పాల స్తీనా మిలిటెంట్ల మెరుపు దాడులకు దిగగా ఇజ్రాయెల్ కూడా అందుకు దీటుగా 'ఆపరేషన్ స్వార్డ్స్ ఆఫ్ ఐరన్' పేరుకు దిగడంతో రక్తపు టేరులు పారుతున్నాయి. ఇజ్రాయెల్ పౌరుల యూదుల పర్వదినాలైన సిమాన్స్ టోరా, యామ్‌కిప్పుర్ హిబ్రూ షబ్బత్ వేడుకల్లో మునిగి ఉండగా హమాస్ ఉగ్రవాదులు ఒక్కసారిగా రాకెట్లతో విరుకుపడ్డారు. సముద్రమార్గం, గగనతలంతోపాటు సరిహద్దుల్లోని ఫెన్సింగ్‌ను ఎక్స్‌కలే టర్లతో కూల్చివేసి ఇజ్రాయెల్‌లోకి చొచ్చుకువచ్చారు. ఈదాడులు ఆదివారం కూడా కొనసాగుతున్నాయి. ఇప్పటివరకు దాదాపు ఆరు వందల మందిపైగా మృతిచెందగా వేలాదిమంది క్షతగాత్రులయ్యారు. గాయపడ్డవారిలో కొందరి పరిస్థితి విషమంగా ఉండడంతో మరణాల సంఖ్య పెరిగే అవకాశాలున్నాయి. పాలస్తీనా మిలిటెంట్లు ఎంతో పకడ్బందీగా తమ దాడులు గూర్చి ముందుగా ఏమాత్రం సమాచారం బయటకు పొక్కకుండా గట్టి పటిష్టమైన వ్యూహాన్ని పన్నడం అందరినీ ఆశ్చర్య పరుస్తున్నది. బి5 వంటి అధునాతమైన యుద్ధవిమానాలు, విధ్వంసకర క్షిపణులు, సుశిక్షిత బలగాలు, శక్తివంతమైన దేశంగా గుర్తింపు పొందిన ఇజ్రాయెల్ ఈ దాడిని పసిగట్టక పోవడం ఆశ్చర్యపరుస్తున్నది. అన్నిటికంటే ముఖ్యంగా ప్రపంచంలోనే గుర్తింపుగల సాంకేతిక పరికరాలతో ఇంతో పటిష్టమైన గూఢచారి వ్యవస్థ ఆ దేశానికి ఉంది. అలాంటి దేశంపై చిన్న మిలిటెంట్ ముఠా ఇలా మెరుపుదాడి చేసి భీభత్సం సృష్టించడం కలవర పరుస్తున్నది. ఇజ్రాయెల్ సరిహద్దు మొత్తాన్ని అనుక్షణం వీక్షించేలా ఏర్పాటు చేసిన సిసి కెమెరాల కళ్లు కప్పి ఉగ్రవాదులు ఇజ్రాయెల్ చరిత్ర లోనే అతిపెద్ద చొరబాటుకు పాల్పడ్డారు. హమాస్ ఉగ్రవాదులు ఇజ్రాయెల్‌లోకి ప్రవేశించినా, సరిహద్దుల్లోని ఫెన్సింగ్ తొలిగించినా నిఘావర్గాలు పసిగట్టకపోవడం అనేక విమర్శలకు గురిచేస్తున్నాయి. హమాస్ చేసిన మొదటి దాడి కాదిది. గతంలో ఎన్నోసార్లు దాడులకు పాల్పడింది. హమాస్‌కు దాదాపు మూడు దశాబ్దాలకు పైగా చరిత్ర ఉంది. లోపాయకారీగా ఎన్నో దేశాలు సహకరిస్తున్నాయి. హమాస్ (హర్కత్ అల్ ముఖావామా అల్ ఇస్లామియా) పాలస్తీనాలోని రెండు రాజకీయ పక్షాల్లో ఇది ఒకటిగా చెప్పవచ్చు. 1987లో వెస్ట్‌బ్యాంక్, గాజా తూర్పు జెరూసలేంలో ఇజ్రాయెల్ ఆక్రమణకు వ్యతిరేకంగా పాలస్తీన ప్రాంతంలో జరిగిన మొదటి తిరుగుబాటు సమయంలో షేక్ అహ్మద్ యాసిన్ నేతృత్వంలో హమాస్ ఏర్పాటయింది. అప్పట్లో అది ముస్లిం బ్రదర్‌హుడ్ సంస్థకు అనుబంధ విభాగంగా ఉండేది. ఇజ్రాయెల్‌ను ధ్వంసం చేయాలని ఒకప్పటి పాలస్తీనాను పునరుద్ధరించి ఇస్లామిక్ సమాజాన్ని ఏర్పాటు చేయాలనే లక్ష్యంగా పనిచేస్తున్నట్లు 1988 హమాస్ తన చార్టర్‌లో ప్రచురించింది. 1993లో పాలస్తీనా నేత యాసర్ ఆరాఫత్, అప్పటి ఇజ్రాయెల్ ప్రధాని ఇజ్జాక్ రాబిన్‌ల మధ్య ఒప్పందం కుదిరింది. ఓస్లో ఒప్పందం ప్రకారం వెస్ట్‌బ్యాంక్ గాజాల్లో పాలస్తీనా ఆధ్వర్యంలో పరిమిత స్వయంపాలన ప్రభుత్వం ఏర్పాటుకు నాంది పలికారు. కాని ఈ ఒప్పందాన్ని, స్వయంపాలనను హమాస్ తీవ్రంగా వ్యతిరేకించింది. ఆ ఒప్పందాన్ని అంగీకరించమని ఆందోళనలు, నిరసనలతో హింసా మార్గంవైపు అడుగులు వేసింది. అదే యేడాది మొట్టమొదటిసారిగా ఏప్రిల్‌లో ఆత్మాహుతి దాడికి పాల్పడింది. అప్పటినుంచి ఎక్కడ వీలైతే అక్కడ అవకాశం దొరికినప్పుడల్లా దాడులకు పాల్పడుతూనే ఉంది. దీంతో అమెరికా, బ్రిటన్ లాంటి దేశాలు విదేశీ ఉగ్రవాద సంస్థలుగా ప్రకటించాయి. రెండువేల సంవత్సరంలో మరో తిరుగుబాటుకు హమాస్ నాయకత్వం వహించి ఉగ్ర దాడులకు పాల్పడింది. వందలాది ఇజ్రాయెల్ వాసులను బలితీసుకున్నది. 2006లో ఇజ్రాయెల్ సైనికుడు షాలిత్‌ను హమాస్ కిడ్నాప్ చేసి, ఐదేళ్ల తరువాత వెయ్యిమంది పాలస్తీనా ఖైదీలను వదిలిపెట్టిన తరువాతకానీ విడిచిపెట్టలేదు. నిఘా విభాగాల కళ్లుగప్పి దేశంలోకి ప్రవేశించి దాడు లకు పాల్పడడం బహుశా ఇజ్రాయెల్ చరిత్రలో ఇదే మొదటి సారి కావచ్చు. దాడులనుంచి తేరుకుని తిరిగిఎదురుదాడులు చేసేసరికే జరగాల్సిన నష్టం జరిగిపోయింది. ఎంతో ఆస్తినష్టం జరిగింది. ఎన్నోప్రాణాలు పోయాయి. ఈ పరిస్థితుల్లో ఆదేశానికి అన్ని విధాలుగా అండగా ఉంటామని భారత ప్రధాని నరేంద్రమోడీ ప్రకటించారు. 'తీవ్రవాదం ఎప్పటికీ సమర్థనీయం కాదని, తమ పౌరులను రక్షించుకొనే హక్కు ఇజ్రాయెల్‌కు ఉందని, ఈ పరిస్థితిని ఎవరైనా అవకా శంగా తీసుకుంటే ఊరుకునేది లేదని అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ కార్యాలయం ఒక ప్రకటనలో పేర్కొంది. ఉగ్రవాదం ఏరూపంలో ఎక్కడున్నా పజాస్వామ్యవాదులందరూ ముక్తకంఠంతో ఖండించాల్సిందే.

మంచి పనిని మించిన పూజ లేదు. మానవతను మించిన మతం లేదు.



అంబేద్కర్

మనకున్న దురాభిప్రాయాన్ని పట్టుకొని వేళ్లాడేకంటే దాన్ని మార్చుకోవడమే మంచిది.



సోక్రటీస్

# ప్రజావాక్కు



## బకాయిలకు మోక్షం ఎప్పుడు?

దాదాపు సంవత్సరకాలం నుండి ఉపాధ్యాయులకు చెల్లించవలసిన సిపిఎస్ ఉద్యోగులకు ఇచ్చేటటువంటి 90 శాతం నగదు డిఎ మూడు విడతలుగా ఇచ్చే బకాయిలు, సంవత్సరకాలమైన ఇంకా మంజూరుకాలేదు. పిఆర్‌సి బకాయిలు కేవలం నాలుగు విడతలుగానే ఇచ్చారు. దాదాపు అవి కూడా పెండింగ్ ఉద్యోగులకు ఇచ్చే మెడికల్ బిల్లులు, సరెండర్ లీవ్ ఎన్ క్యాష్మెంట్ బిల్లులు పెండింగ్‌లోనే ఉన్నాయి. వీటి చెల్లింపులు ఎప్పుడు? అర్థంకాని పరిస్థితి ఉంది. ట్రెజరి అధికారులు కూడా సమాచారం ఇవ్వడం లేదు. ఆర్థికశాఖ నుండి క్లియరెన్స్ వచ్చినా కూడా బిల్లులు చెల్లించడం లేదు. ఎన్నికలు తరముకొస్తున్న వేళ, ఇకనైనా ఉపాధ్యాయుల పెండింగ్ బిల్లులు చెల్లించే విధంగా అధికారులు స్పందిస్తే బాగుంటుంది.

-యాడవరం చంద్రకాంత్ గౌడ్, హైదరాబాద్

## వృద్ధులను కాపాడండి

కంటికి రెప్పలా కాపాడాల్సిన జననీ జనకులను వృద్ధాశ్రమాల పాలు చేస్తున్నారు కొంతమంది సుపుత్రులు. తమ కష్టార్జితంతో రెక్కలు ముక్కలుచేసుకొని తమ పిల్లలకు బంగారు భవిష్యత్తును అందించిన తల్లిదండ్రుల పట్ల అత్యంత బాధ్యతారాహిత్యంగా కర్కశంగా వ్యవహరిస్తున్నారు. మాతృదేవోభవ, పితృదేవోభవ అనే పవిత్రపదానికి తూట్లు పొడుస్తున్నారు నేటితరం యువకులు. ముఖ్యంగా నవమోసాలు మోసి కనీ పెంచిన తల్లిదండ్రుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ ఏమాత్రం జాలి, దయ లేకుండా వారివురిని వృద్ధాశ్రమాల పాలు చేస్తున్న కొంతంది సుపుత్రుల తీరు తెన్నులు ఏమాత్రం క్షమార్హం కానివి. నేటితరంయువత కళ్లుతెరచి జరుగుతున్న దారుణాలను చూసి చూడనట్లుగావ్యవహరించకుండా వారికష్టసుఖాలలో పాలు పంచుకుంటూ వారికిఉన్నంతలోఎలాంటి లోటు లేకుండా చూడాల్సిన కనీస ధర్మం బాధ్యత యువత భుజస్కంధాలపై ఉంది.

-బి.మధుపాళి, నంద్యాలజిల్లా

## నిప్పుతో చెలగాటం

భారతదేశ సరిహద్దుల్లో చైనా,పాకిస్థాన్, తదితర దేశ ఉగ్రవాదులు, సైనికులు, పదేపదే మన భూభాగంలోకి చొచ్చుకు రావడం కవ్వింపు చర్యలు చేపట్టడం క్షమించరానిది. డ్రోన్ల ద్వారా అప్పుడప్పుడు కలకలం సృష్టించి,ప్రాణనష్టం, ఆస్తినష్టం చేయడం పరిపాటి. శాంతికి మారు పేరయిన మన సహనాన్ని పరీక్షించడంజవాన్‌లపై, భూభాగంపైకానీ కయ్యానికి కాలు దువ్వుతుండడం ఎంతమాత్రం సహించేది లేదు.

-ఆర్.వెంకటేష్ చరణ్, బెంగళూరు

## రోడ్డు ప్రమాదాలను అరికట్టాలి

రోడ్డు ప్రమాదాలను నివారించి విలువైన ప్రాణాలు కాపాడేందుకు ప్రతిఒక్కరూ కృషిచేయాలి. డ్రైవింగ్ చేసేటప్పుడు సెల్‌ఫోన్ మాట్లాడకూడదని అందరికీ తెలుసు. అయితే దానిని పాటించడంలో మాత్రం తీవ్రనిర్లక్ష్యం చూపుతున్నారు. డ్రైవింగ్‌లో మొబైల్ ఫోన్‌లు ఉపయోగించడం వల్ల సంభవించే రోడ్డు ప్రమాదాలురోజురోజుకు అధికమవుతున్నాయి. ద్విచక్ర వాహనదారులు కచ్చితంగా నాణ్యమైన హెల్మెట్లు ధరించాలి. అలాగే రోడ్డు ప్రమాదాల నివారణకు వాహనదారులు ట్రాఫిక్ నియమ నిబంధనలు పాటించాలి. హెల్మెట్ ధారణపై నిర్లక్ష్యం వహించరాదు. అనేక కారణాల వల్ల యేటా రోడ్డు ప్రమాదాల సంఖ్య పెరుగుతుండడం బాధాకరం.

-పి.మహమ్మద్ రఫి, హైదరాబాద్

## ఆధ్యాత్మిక విలువ ఆధారిత విద్య

ఒక వ్యక్తి జీవితంలో విద్యార్థి దశ అతి ముఖ్యమైనది. అతని భవిష్యత్తును నిర్దేశం చేస్తూ అతని వ్యక్తిత్వాన్ని అభివృద్ధి చేసి రూపుదిద్దేది ఈ దశే. ఆధ్యాత్మిక ఆదర్శమే ఎల్లప్పుడూ భారత్ స్వభావం,ఆకాంక్ష. ఆత్మశక్తితో జీవితాన్ని జయించడం మన ఆదర్శం.దైవఅభివృద్ధికి జరిగేప్రయత్నంగా ప్రపంచాన్ని అంగీకరించాలి.ఇంతవరకు సాధించని అభివృద్ధికై జరిగే ప్రయత్నంగా ఆధ్యాత్మిక విద్యాకృషిని అంగీకరించాలి.సత్యం, వెలుగు, ధర్మ, ఆత్మశక్తితో మన విద్యావిధానం పోతపోయాలి. ఆధునిక పోకడలను ఆకలింపు చేసుకుంటూనే మానవతా విలువలు పెంపొందించే పాఠ్యప్రణాళికలను సిద్ధం చేయాలి. ఆత్మనిర్భర్ భారత్ శక్తితో యువత ముందుకు సాగాలి. ఈ విషయాన్ని సదా మననం చేసుకోవాలి. ఈ గొప్ప పరివర్తన దిశగా పనిచేయడం భారత్‌కే సాధ్యం. వ్యక్తికొరకు అతని వికాసం కోసం అంతర ఆధ్యాత్మిక జీవనాన్ని భారత్ ఆవిష్కరణ చేసింది.

-డా. ఎం. ఉపేంద్రశర్మ, శ్రీకాకుళంజిల్లా

## ప్రతినిధులకు విద్యార్హతలు అవసరం

పంచాయతీ నుండి పార్లమెంటు వరకు గల్లీ నుండి ఢిల్లీ వరకు 2024వ సంవత్సరంలో జరగబోయే ప్రతి ఎన్నికలలో గ్రామ మండల జిల్లా రాష్ట్రస్థాయి ప్రజాప్రతినిధుల నియోజకవర్గాలు స్థాయిలనుబట్టి ప్రజాప్రతినిధులకు విద్యార్హతలు నిర్ణయించాలి. నిరక్షర్యాసులు ప్రజాప్రతినిధులుగా ఉన్నచోట సంక్షేమ పథకాలు అభివృద్ధి కుంటుపడుతుంది. కనుక తప్పనిసరిగా విద్యావంతులైన నిరుద్యోగులు ప్రజాసేవ ప్రజాప్రతినిధిగా ఎన్నిక కావడానికి సేవచేయడానికి అవకాశం ఉంటుంది.అవినీతి నిర్మూలన జరుగుతుంది. సకాలంలో పనులు జరుగుతాయి.

-ఆర్. రవీందర్, జనగాం

**ఎడిట్ పేజీకి..** ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# సంక్షేమాభివృద్ధి రాజకీయలబ్ధికి కాకూడదు!

**అటు ప్రజలు కానీ ఇటు ప్రభుత్వాలు కానీ బాధ్యతాయుతంగా ఈ 'ఉచితాల' ప్రణాళికలను అమలుపరుస్తేనే నిజమైన అభివృద్ధి, సంక్షేమం ఈ పథకాల ద్వారా లభ్యపడుతుంది. విద్య, ఆరోగ్యం, ఉచితంగా అందించే బాధ్యత ప్రభుత్వాలదే అన్న విధానం తు.చ తప్పకుండా ఆచరిస్తే ఎన్నికల ప్రలోభాల కోసం ఆ పేరుతో రాజకీయ పార్టీలు పబ్బం గడుపుకుంటున్నాయన్న విమర్శగా వినిపిస్తున్న వాస్తవం, తక్షణం తొలగిపోతుంది. ప్రజాస్వామ్య వ్యవస్థలకు అది శుభసూచికగా మారుతుంది. ఏ విధంగా అభివృద్ధి సాధించాలన్నది ప్రస్తుతం రాష్ట్రాలకూ, కేంద్రానికి సవాలుగా మారిన ఈ తరుణంలో అభివృద్ధి,సంక్షేమం, జనామోదంతో రాజకీయాలబ్ధికోసం, ఓట్లను ప్రభావితం చేయడం కోసం కాకుండా నిజమైన ప్రగతికోసం తలపెట్టినప్పుడే జాతి పురోభివృద్ధిని సాధిస్తుంది. రాజకీయ పార్టీలు ఆ వాస్తవాన్ని గుర్తిస్తే బాగు. అందరికీ మేలు చేసినవారవుతారు.**



రావులపాటి సీతారాంరావు

ఎన్నికల హడావిడి మొదలైందని కాదు కానీ అభివృద్ధి సంక్షేమం అన్న ఎజెండాలతో అన్ని పార్టీలూ ఓటర్లను ఆకట్టుకోవడానికి మేనిఫెస్టోలు రూపొందించుకొని ఎన్నికలతో సంబంధం ఉన్న ప్రతివారిని ప్రభావితం చేయడానికి ప్రయత్నాలు యిహ మళ్లీ మొదలుపెట్టారు. కాంగ్రెస్‌పార్టీ స్వాతంత్ర్యం తర్వాత ప్రభుత్వ పగ్గాలు చేపట్టి పంచవర్ష ప్రణాళికలతోపాటు రాజకీయ స్వాతంత్రం, ఆర్థిక స్వాతంత్రం కూడా దేశ ప్రజలకు సమకూర్చాలని ఆరాటపడ్డ మాటను ఎవరూ కాదనలేరు! నాగార్జున సాగర్‌లాంటి బృహత్తర కార్యక్రమాలూ,మౌలిక వసతులు కల్పించే ప్రాజెక్టులు, రోడ్లు, బ్రిడ్జిలు, రైల్వేలు, విమానాశ్రయాలు, మారిన్ ప్రాజెక్టులు (పోర్టులు, హార్బర్లు, డాక్స్ లాంటివి) బిల్డింగ్ ప్రాజెక్టులు (పేద, మధ్య తరగతి గృహసముదాయాలు) ఇండస్ట్రియల్ ప్రాజెక్టులు (పవర్ ప్లాంట్స్, స్టీల్ ప్లాంట్స్, ఫర్టిలైజర్ ప్లాంట్స్ లాంటివి) పెద్దఎత్తున తలపెట్టి నిజమైన అభివృద్ధికి రాజబాటలను వేసింది. ఇతర రాజకీయ పార్టీలు కూడా కాంగ్రెస్ పార్టీ దేశాధికారాన్ని కోల్పోయిన తర్వాత అభివృద్ధితోపాటు సంక్షేమం మీద దృష్టిపెట్టి అవసరాలు తీర్చడానికి అట్టడుగు మైనార్టీ వర్గాల వారికి ఉచితంగా సంక్షేమ చర్యలు తలపెట్టాయి. దేశానికి కావల్సింది ప్రజలు సుఖసంతోషాలతో ఉండటం సామాజికాభివృద్ధితోపాటు, రాజకీయ ఎదుగుదల, ఆర్థికాభివృద్ధిని ప్రతి ఒక్కరూ సాధించడం, రాజ్యాంగం వెల్ఫేర్ స్టేట్ స్థాపించాలన్న మార్గదర్శక సూత్రాన్ని ఎంపిక చేసుకోవడానికి ముఖ్య కారణం కూడా అభివృద్ధి సంక్షేమం ప్రజలకు సాధించుకోవాలనే! ప్రధానమంత్రి సెప్టెంబరు 14న మధ్యప్రదేశ్ రాష్ట్రంలో 50,700 కోట్ల రూపాయలు వెచ్చించే ప్రాజెక్టులకు నిర్మాణాలకు పునాదిరాళ్ల కార్యక్రమం పెట్టుకున్నది ఎన్నికల సందర్భంగానే. ఆ విధంగానైనా రాష్ట్రానికి మంచి జరిగితే ఎవరు కాదనగలరు? అయితే పునాదిరాళ్లను ఎన్నికల తర్వాత మర్చిపోతే ప్రజలు ఇలాంటి వాగ్దానాలను ఎన్నికల వాగ్దానాలుగానే గుర్తుపెట్టుకుంటారు. పదికొత్త పారిశ్రామిక ప్రాజెక్టులతోపాటు, కెమికల్ కాంప్లెక్స్ కూడా ఈ అభివృద్ధి కార్యక్రమాల ప్రారంభంలో ఒక భాగం. సెప్టెంబర్ 18న తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ ఓటర్లకు 'గ్యారంటీ కార్డు' ఎన్నికల హామీగా ప్రసాదించింది. మహిళలకు 2,500 రూపాయలు నెలసరి ఆర్థిక సహాయం,500 రూపాయలు చేసే గ్యాస్ సిలిండర్లు, ఐదు లక్షలు పేదలకు ఇళ్లు కట్టుకోవడానికి, ఉచితంగా రాష్ట్రంలో మహిళలకు బస్సు ప్రయాణం, రూ.15వేలు యేదాదికి ప్రతిరైతుకు ఉచిత ఆర్థిక సహాయం, 200 యూనిట్ల కరెంట్ సహాయం, ప్రతిపేద గృహస్థుకూ, 10 లక్షల ఉచిత ఇన్సూరెన్స్ కవర్, ఐదు లక్షల ఆర్థిక సహాయం ప్రతి పేద విద్యార్థికీ (పెద్ద చదువుల నిమిత్తం)



ఉచితాలుగా ఎన్నికల సందర్భంగా ప్రకటించింది. ఇలాంటివి కర్ణాటక రాష్ట్ర ఎన్నికల సందర్భంగా ప్రకటించి కాంగ్రెస్ ఎన్నికలు గెలిచింది కూడా. తెలంగాణలో నిన్నగాక మొన్న ప్రధానమంత్రి ఉచితాలు తన పర్యటనలో ప్రకటించడం కూడా ఈ సందర్భంగా జ్ఞాపకం చేసుకోవాలి. అభివృద్ధి అనేది నెమ్మదిగా కాలక్రమేణా సాధించుకొనే ప్రగతిని సూచిస్తే, ఉచితాలు ఎన్నికల సందర్భంలో ఓట్లను ఆకర్షించే ఆయుధంగా గుర్తించడానికి ప్రజలు మన దేశంలో అలవాటుపడ్డారు. అయితే ఈ మధ్య కాలంలో అభివృద్ధి పథకాలు, సంపద సృష్టి అన్ని రాష్ట్రాల్లోనూ కుంటుపడుతున్నది. జనాకర్షక పథకాలు లెక్కకు మించి లెక్కలోకి వస్తున్నాయి. అప్పు చేసి పప్పుకూడు రాజకీయ పార్టీలు తినిపిస్తున్నాయి. అని అందరూ అనుకుంటున్నారు. అయితే ఆ అప్పు తమ తలల మీదనే భవిష్యత్తులో పెనుభారంగా పడబోతున్నదన్న సంగతి తక్షణ సహాయం లభించిందనే సంతోషంతో లాభం పొందినవారు లెక్క చేయడం లేదు. అది వేరే సంగతి. ఆర్థికాభివృద్ధి సాధించాలనే విషయాన్ని తప్పుపట్టడానికి ఎవరూ సాహసించరు కానీ జనాకర్షక పథకాలు కాలగమనంలో ఎలాంటి ప్రగతిని సాధిస్తాయన్నది ఇంకా జవాబు దొరకని ప్రశ్నగానే మిగిలిపోయింది. సంపద సృష్టికి అప్పులు చేసి ఆ సృష్టించిన సంపద ద్వారా అప్పుల బెడదను అధిగమించి, ప్రగతిని రాష్ట్రాభివృద్ధికి సాధించడం అందరూ హర్షిస్తారు. జనాకర్షక పథకాలు అంటే ఎక్కువగా 'ఉచితాలు'గా గుర్తింపబడుతున్న ఆర్థిక సహాయాలు, ఒక విధంగా దళారీ వ్యవస్థకు స్వస్తి పలికినమాట నిజం. నేరుగా ఉచితాలు పొందు వారి బ్యాంకుల్లోనే చాలావరకు డబ్బు చేరుతుండడం వలన కొన్ని లోసుగులు వున్నా వారి చేతికి ఆ సహాయం అందుతున్నదనే తృప్తి ప్రభుత్వాలకు కలగొచ్చు. అయితే ఆ సహాయాన్ని పొందిన వారు వారి అభివృద్ధికి వినియోగించుకుంటున్నారా- లేదా అనేది ఇంకా లోతుగా అధ్యయనం చేస్తేనే గాని తెలదు. చదువుకుంటున్న పిల్లల తల్లులకు విద్యకోసం నేరుగా చేసే సహాయం ఎంత వరకు సద్వినియోగపడుతున్నది? ఆవిధంగా కాకుండా పిల్లలు చదివే విద్యాసంస్థలకే నేరుగా ఆ డబ్బు అందచేస్తే కచ్చితంగా ఆ విద్యార్థులు విద్యకే ఉపయోగపడుతుంది కదా! తల్లులు తమకు పిల్లల విద్యకోసం అందే సహాయం అనేక కారణాలవల్ల వినియోగించుకోవడం లేదనేది ఈ మధ్య వినపడుతున్న విమర్శ. కేవలం ఎన్నికల్లో రాజకీయ లబ్ధి కోసం ఇలాంటి ప్రణాళికలను ఉపయోగించుకోవడం సరిగాదు. ఈ ఉచితాల కోసం ప్రభుత్వాలు అప్పు చేయక తప్పదు. ఆ అప్పు ఏవిధంగా తీర్చుకోవాలన్నది ఆ అప్పు చేసిన ప్రభుత్వాల బాధ్యతే అన్న నిబంధన విధించే అవకాశం రాజ్యాంగంలో లేదు. అటు ప్రజలు కానీ ఇటు ప్రభుత్వాలు కానీ బాధ్యతాయుతంగా ఈ 'ఉచితాల' ప్రణాళికలను అమలుపరుస్తేనే నిజమైన అభివృద్ధి, సంక్షేమం ఈ పథకాల ద్వారా లభ్యపడుతుంది. విద్య, ఆరోగ్యం, ఉచితంగా అందించే బాధ్యత ప్రభుత్వాలదే అన్న విధానం తు.చ తప్పకుండా ఆచరిస్తే ఎన్నికల ప్రలోభాల కోసం ఆ పేరుతో రాజకీయ పార్టీలు పబ్బం గడుపుకుంటున్నాయన్న విమర్శగా వినిపిస్తున్న వాస్తవం, తక్షణం తొలగిపోతుంది. ప్రజాస్వామ్య వ్యవస్థలకు అది శుభసూచికగా మారుతుంది. ఏ విధంగా అభివృద్ధి సాధించాలన్నది ప్రస్తుతం రాష్ట్రాలకూ, కేంద్రానికి సవాలుగా మారిన ఈ తరుణంలో అభివృద్ధి,సంక్షేమం, జనామోదంతో రాజకీయాలబ్ధికోసం, ఓట్లను ప్రభావితం చేయడం కోసం కాకుండా నిజమైన ప్రగతికోసం తలపెట్టినప్పుడే జాతి పురోభివృద్ధిని సాధిస్తుంది. రాజకీయ పార్టీలు ఆ వాస్తవాన్ని గుర్తిస్తే బాగు. అందరికీ మేలు చేసినవారవుతారు. ●

# గ్రామాల స్వయం సమృద్ధి ద్వారానే దేశాభివృద్ధి

గడీల సుధాకర్‌రెడ్డి

ఒక ఆలోచన దాని ఆచరణ జీవితాలను అత్యున్నత స్థాయికి చేరుస్తుంది. సమిష్టి కృషి అభివృద్ధికి పునాదులు వేస్తుంది. రాచబాటలై రారాజులను చేస్తుంది. ఎవరో వచ్చి ఏదో చేసి మన బతుకులు బాగు చేస్తారనే బానిస మనస్తత్వాన్ని వదులుకోవడం నేటి రైతులకు నిరుద్యోగులకు అత్యావశ్యకం.అదీ దేశానికే వెన్నెముకలైన రైతులకు మరీ అవసరం. రైతులుస్వయం ఆలోచనలతో తమ వ్యవసాయం ద్వారా స్వయం సమృద్ధిసాధిస్తే దేశాభివృద్ధికి ఢోకా ఉండదు. మానవ సమాజం పురోగమిస్తోంది. ప్రతి అపజయం విజయానికి మెట్టుకావాలి. అనుభవం జీవితాలకు గుణపాఠంకావాలి. అప్పుడే సరైన వ్యవసాయం ద్వారా ప్రతి పల్లె ప్రగతి బాటలో పయనిస్తుంది. పట్టణ నగర జీవన వసతులతోపాటు ప్రకృతి సౌందర్య సొగసులు పల్లె ప్రజల జీవితాలను ఆనందమయం చేస్తాయి. అత్యద్భుతమైన మానవ సమాజ నిర్మాణానికి నాంది పలుకుతాయి. ఐకమత్యమే మహాబలం అనే సామెత ఊరకనే పుట్టలేదు. ఇప్పటి మూడున్నర దశాబ్దాలరైతుల ఆత్మహత్యలపరంపర విషాదానికి ప్రధాన కారణం గ్రామాలలోని రైతుల్లో ఐక్యతాభావన కొరవడడం, సమిష్టి కృషికి స్వస్తి పలకడం, తాము కంపెనీల వలలో చిక్కుకుని నిరంతరంగా చేస్తున్న స్వయం తప్పిదాల నుండి ఎలాంటి గుణపాఠాలు నేర్చుకోకపోవడమే కాకుండా పూర్తిస్థాయిలో పరాయీకరించబడిన బానిస మనస్తత్వాన్ని వదలకపోవడం, ప్రగతిశీల ఆలోచనారాహిత్యం మొదలగు అవలక్షణాలు గ్రామీణ వ్యవసాయ సంక్షోభానికి అతిపెద్ద కారణంగా చెప్పొచ్చు.బహుళజాతి కంపెనీల కుట్రలు కుతంత్రాలకు వ్యవసాయం బలిపీటమెక్కి ప్రజాజీవితం విషపూరిత ఆహారంతో రకరకాల కేన్సర్‌లాంటి అతిభయంకర రోగాలతో పటాపంచలవుతుంది. మానవ జీవనానికి మూలాధారమైన భూమిలో విచక్షణారహితంగా ఇంకా ఇతరత్రా అవాంఛనీయ రసాయన పదార్థాలను వాడి నిర్జీవం చేసి రైతులు అధిక పెట్టుబడి భారంతో ఆత్మహత్యల పాలవుతూ ఆరోగ్యకరమైన ఆహార సంక్షోభానికి కారణమవుతున్నారు.సరైన ఆలోచన చేస్తే అభివృద్ధికి సవాలక్ష మార్గాలు.ఆచరిస్తే అభివృద్ధి సుగమవుతుంది. పర్యావరణ, ప్రకృతిహిత వ్యవసాయానికి దారులు పడతాయి. నేటి, రాబోయే తరాల ఆరోగ్య జీవనాలకు మార్గ నిర్దేశనం చేసిన



వారవుతారు. గతం నుండి నేర్చుకొని, వర్ధమానంలో ఆచరిస్తూ, భవిష్యత్తును తీర్చిదిద్దుకోవాలి.స్వయం తప్పిదాలకు స్వస్తి పలకాలి. అంకితభావంతో కూడిన నిరంతర సమిష్టి కృషితోనే అభివృద్ధి సాధ్యమనే నగ్నసత్యాన్ని ఆధునిక రైతులు గ్రహించాలి. గ్రామగ్రామాన రైతులు వ్యవసాయాన్ని సమూల మార్పులతో రసాయనరహితంగా, స్థానిక విత్తనాలతో, పంటల వైవిధ్యంతో మోనోకల్చర్‌కు స్వస్తి పలకడం ద్వారా గ్రామాలు వ్యవసాయం ద్వారానే స్వయం సమృద్ధి సాధిస్తూ దేశాభివృద్ధికి పెద్ద పీట వేయవచ్చు. స్వయం సమృద్ధి సాధించిన గ్రామాల్లో అంకాపూర్ దేశంలోనే ప్రముఖమైనది. ఒకప్పుడు అన్ని గ్రామాల లాగే విత్తనాల పెట్టుబడులతో అప్పుల బాధలతో ఆత్మహత్యలు వెళ్లదీసిన చరిత్ర అంకాపూర్‌కూ ఉన్నది. కానీ ఆ రైతులు తాము చేస్తున్న స్వయం తప్పిదాలను గ్రహించారు. ఆత్మావలోకనంతో స్థానిక విత్తనాలతోనే సంక్షోభం గట్టెక్కొచ్చు అనే అభిప్రాయానికి వచ్చి ఎర్రజొన్న, మొక్కజొన్న, సోయాబీన్, పసుపును విరివిగా మేలు రకంగా పండించడం మొదలు పెట్టారు. ఆ విత్తనాలకు స్థానికంగా, జిల్లావ్యాప్తంగా, రాష్ట్రస్థాయిలో, జాతీయస్థాయిలో డిమాండ్ పెరిగింది. కోట్ల రూపాయలు గడించింది. రైతులు ధనికులయ్యార్యరు. 35 సంవత్సరాల క్రితమే గ్రామాభివృద్ధి కమిటీతోపాటు ఇతర కమిటీలు వేసుకొని సమిష్టిగా ఐక్యతతో రాజకీయాలను పక్కన పెట్టి వ్యవసాయాభివృద్ధికి పునాదులు వేశారు. గ్రామాభివృద్ధి కమిటీ చర్యల ద్వారా లాభదాయక వ్యవసాయ విధానాలను అవలంబిస్తూ నాటుకోళ్లనుపెంచడం మొదలు పెట్టారు. 32 విత్తనశుద్ధి కర్మాగారాలు అక్కడ నెలకొన్నాయి. ఏ రైతు బంధు పథకాలు, బీమాలు తమను వ్యవసాయ సంక్షోభం నుండి గట్టెక్కించలేవని, తమ పురోగమన ఆలోచనలే, గ్రామ రైతుల స్ఫూర్తిదాయక విధానాలే తమ అసలైన బంధులని గ్రహించాలి. ఇప్పుడున్న రాజకీయాల వలన ఇంకో వంద సంవత్సరాలైనా తాము అప్పుల బాధల నుండి గట్టెక్కలేమనిగ్రహించి తమ విత్తనాలకు తామే ధరలు నిర్ణయించుకునేలా, తాము ఏ పంటలు పండించాలో తామే నిర్ణయించుకుంటే గ్రామ స్వయం సమృద్ధిని సాధించడం ఖాయం. దేశం అభివృద్ధి చెందడం సులభం.పాలకులకు ఇసుమంత చిత్తశుద్ధిఉన్నా గ్రామ రైతుల స్ఫూర్తిని వాళ్ల వ్యవసాయ విధానాలను,వాళ్ల సమిష్టితత్వాన్ని, మహిళా రైతుల శ్రమతత్వాన్ని ముందుకు తీసుకెళ్తే యావద్దేశాన్నే స్వయం సమృద్ధిని సాధించేలా చేసి విదేశీ అప్పులనుండి బంధ విముక్తి గావించొచ్చు. మనమే ఇతర దేశాలకు రుణలివ్వొచ్చు. రాజకీయం వ్యాపారంకాదు. రాజకీయాలు ప్రజాసేవార్థమనే భావన ప్రతి ఆధునిక రాజకీయ నాయకుడిలో కలగాలి. ఆచరించాలి. ●

# ఆర్థిక స్థిరీకరణ కోసం ఉగ్రవాదాన్ని అరికట్టవలసిందే!

డాక్టర్ పి.ఎస్.చారి

భారతదేశం తన అంతర్గత భద్రత నిర్వహణలో అనేక రకాల సవాళ్లను ఎదుర్కొంటోంది. వాటిలో ఉగ్రవాదం ఒకటి. ఆధునిక కాలంలో "ఉగ్రవాదం" అనగా ఒక ప్రైవేట్ సమూహం మీడియా దృశ్యాన్ని సృష్టించే విధంగా అమాయక ప్రజలను చంపడం.నవంబర్ 2004లో, ఐక్యరాజ్యసమితి భద్రతా మండలి నివేదిక ఉగ్రవాదాన్ని "పౌరులు లేదా పోరాటేతరులకు మరణం లేదా తీవ్రమైన శారీరక హానికలిగించే ఉద్దేశం,జనాభాను భయపెట్టడం లేదా ప్రభుత్వం లేదా అంతర్జాతీయ సంస్థను ఏదైనా చర్య చేయమని లేదా చేయకుండా ఉండమని బలవంతం చేసే చర్యగా అభివర్ణించింది. ఉగ్రవాదం దాని అన్ని రూపాలు దేశాల పౌరుల భద్రతకు, అంతర్జాతీయ స్థిరత్వం, శ్రేయస్సుకు ప్రత్యక్ష ముప్పును కలిగిస్తుంది. దేశంలోని వివిధ ప్రాంతాల్లో తీవ్రవాద కార్యకలాపాలు, సరిహద్దు ఉగ్రవాద కార్యకలాపాలు, తిరుగుబాటు గ్రూపులు తీవ్రమవుతున్నాయి.ఉగ్రవాదం ఇప్పుడు ప్రపంచ స్థాయిలను సంతరించుకుంది. కమ్యూనికేషన్ వ్యవస్థ, రవాణా, అధునాతన ఆయుధాలు,అనేక ఇతర మార్గాల రూపంలో అందుబాటులో ఉన్న హైటెక్ సౌకర్యాలను ఉపయోగించి టెర్రరిస్టు గ్రూపులు, సంస్థలు అనుసరించే పద్ధతులు ఆధునిక కమ్యూనికేషన్, టెక్నాలజీని ఉపయోగించుకుంటాయి. దీంతో వారు ఇష్టానుసారంగా దాడులు చేసి ప్రజల మధ్య భయాందోళనలు సృష్టించగలిగారు. భారతదేశంలో మతపరమైన రూపంలో ఉగ్రవాద కార్యకలాపాలు ఉన్నాయి. మతపరమైన ఉగ్రవాదం అనేది సమూహాలు లేదా వ్యక్తులు చేసే ఉగ్రవాదం, సిద్ధాంతాలు, విశ్వాసం, అభిప్రాయ వ్యవస్థను వ్యాప్తి చేయడం లేదా అమలు చేయాలనే ఆశతో శతాబ్దాలుగా తీవ్రవాద కార్యకలాపాలు ఉద్యమాలకు కారణమని చెప్పవచ్చు. ప్రస్తుత పరిస్థితుల్లో భారత్‌లో దేశీయ, తీవ్రవాద కార్యకలాపాలు పెరుగుతున్నాయి. ఇది కాకుండా మతతత్వ, రాజకీయాలు, మత ఉద్యమాలు, రాజకీయ, మత నాయకుల బాధ్యతారహిత ప్రకటనలు, మానవ హక్కులు అతిక్రమించడం మొదలైనవి ఉగ్రవాదానికి కారణాలు. 1947 నుంచి భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి దేశంలోని 608 జిల్లాల్లో కనీసం 232 జిల్లాలు వివిధ తిరుగుబాటు, తీవ్రవాద ఉద్యమాల ద్వారా విభిన్న తీవ్రతలతో బాధపడుతున్నాయి. ప్రస్తుత పరిస్థితుల్లో దేశంలో దాదాపు 800 ఉగ్రవాద సంస్థలు పనిచేస్తున్నాయి. కొన్ని ప్రధాన తీవ్రవాద దాడులు గమనిస్తే మార్చి 12, 1993 వరుస 13 బాంబులు 257 మందిని చంపాయి. మార్చి 14, 2003 ములుండ్‌లో రైలులోబాంబు పేలడంతో 10 మంది మరణించారు. అక్టోబరు 29,2005 ఢిల్లీ బాంబు దాడులు, 2005 అయోధ్యలో రామజన్మభూమి దాడి, 2006 వారణాసి బాంబు దాడులు, జులై 11,2006 రైళ్లలో ఏడు బాంబుల శ్రేణి పేలింది. నవంబరు 26, 2008 నుంచి నవంబరు 29, 2008 వరకు సమన్వయంతో జరిగిన దాడుల్లో కనీసం 170 మంది మరణించారు. ఫిబ్రవరి 15, 2010 సిల్దా క్యాంప్ దాడిలో 28మంది మరణించారు. 13 జులై, 2011 ముంబై బాంబు పేలుళ్లలో 26 మంది మరణించారు. మార్చి 11, 2014 ఛత్తీస్‌గఢ్ దాడిలో 16 మంది మరణించారు.జూన్ 18, మార్చి 25 2019 జమ్మూ బస్టాండ్ గ్రెనేడ్ పేలుడులో ముగ్గురు మృతి, ఏప్రిల్ 20, 2023 పూంచ్-రాజౌరి దాడిలో అయిదుగురు మృతి, 8 ఏప్రిల్ 2023 ఎలత్తూరు రైలు దహనంలో ముగ్గురు మృతి చెందారు. భారతదేశంలో ఉగ్రవాద సూచి 2002 నుంచి 2021 వరకు సగటున 7.65 పాయింట్లు, 2011లో ఆల్ టైమ్ గరిష్టస్థాయి 8.12 పాయింట్లు, 2004లో రికార్డు కనిష్టస్థాయి 7.22పాయింట్లకు చేరుకుంది. భారత తీవ్రవాద సూచిక-విలువలు, చారిత్రక డేటా చార్టులు-మే 2023న చివరిగా నవీకరించబడింది.హింసకు సంబంధించిన ఆర్థిక వ్యయంలో ప్రపంచంలోని 163 దేశాలలో భారత దేశం 102వ స్థానంలో ఉంది. ఈ వ్యయం భారతదేశ జిడిపిలో 5శాతం. తీవ్రవాదం ఆస్తి, జీవితాలను నేరుగా ఆర్థికంగా నాశనం చేయడం, మార్కెట్ అనిశ్చితి, జెనోఫోబియా, పర్యాటక నష్టం ద్వారా ఆర్థిక వ్యవస్థను పరోక్షంగా ప్రభావితం చేస్తుంది. ఆర్థిక తీవ్రవాదం అనేదిదేశ ఆర్థిక వ్యవస్థను తారుమారు చేస్తుంది. అయితే ఆర్థిక తీవ్రవాదం కూడా అస్పష్టంగా ఉండవచ్చు. ఆర్థిక ఆంక్షల పేరుతో మనం ఇప్పటికే ఎంతో మంది పౌరులను కోల్పోయాం. మన సాయుధ బలగాలపై ఖర్చుకాకుండా, కేవలం తిరుగుబాటును ఎదుర్కోవడానికి, సీమాంతర ఉగ్రవాదాన్ని ఎదుర్కోవడానికి మొత్తం ఏర్పాటును నిర్వహించడానికి, ఆర్థిక వ్యయం రూ.45,000 కోట్లు. తీవ్రవాదం లేదా తిరుగుబాటు వ్యతిరేక కార్యకలాపాల కారణంగా గత 15 యేళ్లలో బడ్జెట్ పెరుగుదల 26 రెట్లు పెరిగింది. ఈ పరిస్థితిని దృష్టిలో పెట్టుకుని మానవాళికి శత్రుత్వం కలిగించే థీసిస్‌కు కఠిన శిక్షలు విధించేందుకు ప్రత్యేక ఉగ్రవాద వ్యతిరేక చట్టాలను రూపొందించడం అవసరమని భావించారు. అందువల్ల చట్టవిరుద్ధ కార్యకలాపాల నివారణ చట్టం (యుఎపిఎ) 1967,టెర్రరిస్ట్ అండ్ డిస్రప్టివ్ యాక్టివిటీస్ నివారణ చట్టం(టిఎడిఎ) 1987,మహారాష్ట్ర కంట్రోల్ ఆఫ్ ఆర్గనైజ్డ్ క్రైమ్ యాక్ట్,1999 (ఎంసిఒసిఎ), ఉగ్రవాద నిరోధక చట్టం (పిఒటిఎ),2002,చట్టవిరుద్ధ కార్యకలాపాల నివారణ సవరణచట్టం (యుఎపిఎ),2004 మొదలైన చట్టాలు తీసుకువచ్చారు. ఉదాహరణకు పంజాబ్‌లో ఉగ్రవాదులతో పోరాడడం ద్వారా దేశ భద్రత,సమగ్రతను రక్షించడానికి టాడా అమలు చేయబడినప్పటికీ, జాతీయ భద్రతకు ఎటువంటి ముప్పులేని ఉత్తరప్రదేశ్, గుజరాత్‌లకు కూడా ఇది వర్తింపజేయబడింది.అనుమానాస్పద లావాదేవీలను నివేదించాలని కోరేచట్టాలు ఉగ్రవాదాన్ని నిరోధించడంలో సహాయపడతాయి.ఉగ్రవాదం ప్రపంచరూపాన్ని సంతరించుకున్నందున,ఉగ్రవాదదాడులను నిరోధించడంలో లేదా తగ్గించడంలో దేశాల మధ్య గూఢచార భాగస్వామ్యంకీలకం.తీవ్రవాద కంటెంట్‌పై ప్రపంచసహకారం అవసరం ఈ ప్రణాళికపై భారతదేశం సంతకం చేసింది. ఉగ్రవాద నిరోధక అధిపతులపై యుఎన్‌ఒ అత్యున్నత స్థాయి సమావేశంలో ప్రసంగిస్తూ,భారతదేశం ఐదుపాయింట్లఫార్ములాను విస్తరించింది. సమయానుకూలమైన చర్య తీసుకోగల తెలివితేటల మార్పిడి, ప్రైవేట్‌రంగం సహకారంతో ఆధునిక కమ్యూనికేషన్ దుర్వినియోగాన్ని నిరోధించడం,మెరుగైన సరిహద్దునియంత్రణల కోసం సామర్థ్యాలను పెంపొందించడం, సమాచారాన్ని పంచుకోవడం. ప్రయాణికుల కదలికకు సంబంధించి, గ్లోబల్ టెర్రర్‌తో పోరాడటానికి కౌంటర్-టెర్రర్ ఫోకల్‌పాయింట్ల హోదా అవసరం మొదలైన వాటిని సూచించింది.ప్రపంచ ఉగ్రవాదంపై పోరాడేందుకు ఐక్యరాజ్యసమితి ప్రపంచకేంద్రంగా మారాలి. ఉగ్రవాద ముప్పును తటస్తం చేయడానికి భారతదేశం చురుకైన పాత్రపోషించాలి. ఉగ్రవాద గ్రూపులను కఠినంగా ఎదుర్కొనేందుకు ప్రపంచం చేతులు కలపాలి.భారత్ ప్రతిపాదించిన అంతర్జాతీయ ఉగ్రవాదంపై సమగ్ర సదస్సు (సిసిఐటి)ని ఆమోదించడం మంచి మొదటి అడుగు. ●

# ఇజ్రాయెల్ సరిహద్దుల్లో హోరాహోరీ





ఇజ్రాయెల్ వైమానిక దాడుల్లో ధ్వంసమైన భవనం, హమాస్ దాడుల్లో ఇజ్రాయెల్‌లో ధ్వంసమైన ఇళ్లు

## 400 మంది ఉగ్రవాదులను మట్టుబెట్టాం: ఇజ్రాయెల్ సైన్యం

### రాకెట్ల దాడిని కొనసాగించిన హమాస్ మిలిటెంట్లు

### హమాస్‌కు హిజ్బుల్లా మద్దతు, 600 దాటిన మృతులు

### ఎయిరిండియా విమానాల రద్దు

**టెల్‌అవీవ్, అక్టోబరు 8:** గాజాలో తలదాచుకున్న సుమారు400మంది హమాస్ ఉగ్రవాదులను మట్టు బెట్టామని, పదులసంఖ్యలో వారిని బందీలుగా పట్టుకున్నామని ఇజ్రాయెల్ రక్షణ దళం (ఐడిఎఫ్) ప్రకటించింది. ఈ విషయమై ఐడిఎఫ్ అధికార ప్రతినిధి డానియేల్ హాగరి మాట్లాడుతూ హమాస్ ఉగ్రవాదుల కోసం పలు పట్టణాల్లో వేట కొనసాగుతోందని చెప్పారు. 'ఇప్పటి దాకా కిఫర్‌అజాలో దళాలు పోరాడుతున్నాయి. వేర్వేరు నగరాల్లో గాలింపు చర్యలు కొనసాగుతున్నాయి. అన్ని నగరాల్లో ఐడిఎఫ్ బలగాలు మోహరించాయి. ఐడిఎఫ్ లేని ఊరే లేదని' ఓ ఇజ్రాయెల్ పత్రికలో ఆయన వ్యాఖ్యానించారు.

రేర్ అడ్మిరల్ హాగరి చెప్పిన వివరాల ప్రకారం దళాలు తొలుత గాజా సరిహద్దు వెంబడి నివసిస్తున్న ప్రజలను ఖాళీ చేయిస్తున్నాయి. అక్కడ దాడులను తగ్గించి, భద్రతను కట్టుదిట్టం చేస్తున్నారు. అలాగే ఉగ్రవాదులను లక్ష్యంగా చేసుకొని దాడులు కొనసాగుతున్నాయి. ఇజ్రాయెల్ దళాలకు, హమాస్ ఉగ్రవాదులకు మధ్య కిఫర్ అజాలో భీకరపోరు కొనసాగుతోంది. ఈ ప్రాంతం గాజా సరిహద్దులో ఉంటుంది. దాంతో కనిపించిన ఉగ్రవాదులందరినీ మట్టుబెట్టేందుకు ఐడిఎఫ్ ప్రయత్నిస్తోంది. ఆదివారం ఉదయం ఇజ్రాయెల్ ఫైటర్ జెట్లు హమాస్ ఉగ్రవాద సంస్థ ఇంటెలిజెన్స్ చీఫ్ నివాసం సమీపంలోని సైనిక కేంద్రాలను ఢీకొట్టాయని ఐడిఎఫ్ పేర్కొంది. అందుకు సంబంధించిన ఓ విడియోను ట్విట్టర్‌లో పోస్టు చేసింది. గాజా సరిహద్దు వెంట దాడులను కొనసాగిస్తామని వెల్లడించింది.

హమాస్ శనివారం నుంచి చేస్తున్న దాడుల్లో మరణించిన వారి సంఖ్య ఆదివారం నాటికి 300 దాటింది. మరో 1864 మంది గాయపడినట్లు తెలిసింది. గాజాలో అనేకమంది ఇజ్రాయెల్ పౌరులను బందీలుగా పట్టుకున్నారని ఓ ఇజ్రాయెల్ పత్రిక పేర్కొన్నది. ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు ఇప్పటికే హమాస్‌ను గట్టిగా హెచ్చరించారు. ఐడిఎఫ్ మొత్తం శక్తి సామర్థ్యాలను వినియోగించి దాడులను అణచివేస్తామని ఆయన తాజాగా ట్విట్టర్‌లో పేర్కొన్నారు. 'హమాస్ దళాలు ఈ ఉదయం ఇజ్రాయెల్ భూభాగాన్ని ఆక్రమించాయి. సెలవుదినం, షబ్బత్ రోజున అమాయక ప్రజల ప్రాణాలను బలిగొన్నారు. మృతుల్లో పిల్లలు, వృద్ధులు ఉన్నారు. హమాస్ క్రూరమైన, దుష్ట యుద్ధాన్ని మొదలుపెట్టింది. ఈ యుద్ధంలో విజయం మాదే. ఇది



మనందరికీ చాలా కష్టమైన రోజు' అని పోస్టు పెట్టారు. ఇజ్రాయెల్ పౌరులందరినీ హమాస్ హత్య చేయాలని చూస్తోందని నెతన్యాహు ధ్వజమెత్తారు. అది పిల్లలు, తల్లులు మంచాలపై నిద్రిస్తుండగానే వారిని హత మార్చిన శత్రువని అన్నారు. అంతేకాకుండా చిన్నారులు, యువతులు, బాలికలను హమాస్ అపహరిస్తోందని ఆరోపించారు. సరదాగా సెలవుల్ని గడిపేందుకు వెళ్లిన పిల్లలను,పౌరులను కొట్టి మరీ చంపుతున్నారని చెప్పారు. శనివారం ఇజ్రాయెల్‌లో జరిగిన ఘటనలు మరోసారిజరగకుండా చూసుకుంటానని ఆయన చెప్పారు.

**హమాస్‌కు హిజ్బుల్లా మద్దతు.. ఇజ్రాయెల్‌లోన 600 పెరిగిన మృతుల సంఖ్య:** ఇజ్రాయెల్-పాలస్తీనా సంక్షోభం నేటికి రెండో రోజుకు చేరింది. శనివారం హమాస్ ఇస్లామిక్ గ్రూప్ మిలిటెంట్లు ఇజ్రాయెల్ భూభాగంపై భారీగా రాకెట్ దాడులు చేపట్టడం తెలిసిందే. హమాస్ ప్రయోగించిన చాలా రాకెట్లు ఐరన్ డోమ్ వ్యవస్థను ఛేదించుకుని ఇజ్రాయెల్ భూభాగంపై విధ్వంసం సృష్టించాయి. దానికితోడు హమాస్ ఉగ్రవాదులు పారా గ్లైడర్ల సాయంతో ఇజ్రాయెల్ గడ్డపై దిగి విచక్షణ రహితంగా కాల్పులు జరిపి నరమేధం సృష్టించారు. చాలామంది ఇజ్రాయెల్ పౌరులను హమాస్ ఉగ్రవాదులు బందీలుగా పట్టుకున్నారు. హమాస్ మారణకాండలో మృతి చెందిన వారిసంఖ్య 600కి పెరిగినట్లు ఇజ్రాయెల్ మీడియా సంస్థలను ఉటంకిస్తూ అంతర్జాతీయ న్యూస్ ఏజెన్సీ రాయిటర్స్ పేర్కొంది.

తాజాగా, ఈ సంక్షోభంలో కీలక పరిణామం చోటుచేసుకుంది. హమాస్‌కు లెబనాన్ మిలిటెంట్ గ్రూప్ హిజ్బుల్లా బహిరంగంగా మద్దతు ప్రకటించింది. 'మా చరిత్ర, మా తుపాకులు, మా రాకెట్లు.. మాకు సంబంధించిన ప్రతిదీ ఇక మీతోనే' అంటూ హిజ్బులా సీనియర్ ప్రముఖుడు హాషీమ్ సఫిద్దీన్ పేర్కొన్నారు. పాలస్తీనా యోధులకు సంఘీభావం ప్రకటిస్తున్నట్టు తెలిపారు.

**వారంరోజులపాటు ఎయిర్ ఇండియా విమానాలు రద్దు**


ఇజ్రాయెల్‌లో యుద్ధ పరిస్థితుల నెలకొన్న నేపథ్యంలో.. భారత్ నుంచి అక్కడికి రాకపోకలు సాగించే విమానాలను వారంపాటు రద్దు చేసినట్లు ఎయిర్ ఇండియా ప్రకటించింది. 'ప్రయాణికులు, సిబ్బంది భద్రత దృష్ట్యా టెల్ అవీవ్‌కు రాకపోకలు సాగించే ఎయిర్ ఇండియా విమానాలను ఈ నెల 14 వరకు నిలిపే స్తున్నాం' అని సంస్థ ఒక ప్రకటనలో పేర్కొంది. ఈ తేదీల్లో టికెట్ కన్‌ఫర్మ్‌అయిన ప్రయాణికులకు అన్ని విధాలా తోడ్పాటు నందిస్తామని పేర్కొంది. శనివారం సైతం టెల్‌అవీవ్‌కు రాకపోకలు సాగించే విమానాలను ఎయిర్ ఇండియా రద్దుచేసింది. ఇదిలాఉండగా హమాస్ మిలిటెంట్లు ఇజ్రాయెల్‌పై మెరుపుదాడులకు పాల్పడిన విషయం తెలిసిందే. ఈ దాడులనుంచి తిరిగి తేరుకుని ఇజ్రాయెల్.. పాలస్తీనాలోని గాజాపై వైమానిక దాడులకు దిగింది.

**ఈజిప్టులో ఇజ్రాయెల్ యాత్రికులపై కాల్పులు..ముగ్గురు మృతి:** ఇజ్రాయెల్ దళాలకు హమాస్ ఉగ్రవాదులకు భీకరపోరు కొనసాగుతోంది. రెండువైపులా వందలాది మంది ప్రాణాలు కోల్పోయారు. మరోవైపు ఈజిప్టులోని ఇజ్రాయెల్ యాత్రికులపై కాల్పులు జరిగాయి. మధ్యధరా సమీపంలోని అలెగ్జాండ్రియా నగరంలో ఆదివారం జరిగిన ఈ ఘటనలో ముగ్గురు అసువులు బాసారు. స్థానిక మీడియా కథనాల ప్రకారం అలెగ్జాండ్రియా నగరంలో ఉన్న ఓ పర్యాటక కేంద్రంలో స్థానిక పోలీసు ఒకరు టూరిస్టులపై విచక్షణారహితంగా కాల్పులు జరిపాడు. ఈ ఘటనలో ఇజ్రాయెల్‌కు చెందిన ఇద్దరు పౌరులు, ఈజిప్టు వ్యక్తి ఒకరు ప్రాణాలు కోల్పోయారు. ఈ విషయాన్ని ఈజిప్టు మీడియాకు వెల్లడించింది. అంతేకాకుండా, పాంపీస్ పిల్లర్‌సైట్ వద్ద జరిగిన మరొక దాడిలో ఓవ్యక్తి గాయపడినట్లు తెలుస్తోంది. దాడి జరిగిన ప్రాంతాన్ని వెంటనే భద్రతా బలగాలు చుట్టుముట్టాయి. ఈ ఘటనలో ఓ అనుమానితుడిని పోలీసులు అదుపులోకి తీసుకున్నట్లు మీడియా కథనాలు పేర్కొన్నాయి.

# బిజెపి పాలిత రాష్ట్రాల్లో కులగణన ఎందుకు చేపట్టడం లేదు

## కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రటరీ జైరాం రమేష్

**న్యూఢిల్లీ, అక్టోబరు 8:** కులగణనపై ప్రధానమంత్రి నరేంద్రమోడీ మౌనం వహిస్తున్నారంటూ కాంగ్రెస్ పార్టీ విమర్శలు గుప్పించింది. అంతేకాకుండా బిజెపి పాలిత రాష్ట్రాల్లో కులగణనను ఎందుకు చేపట్టడంలేదని ప్రశ్నించింది. కుల గణనను నిర్వహించేందుకు కాంగ్రెస్ అధికారంలో ఉన్న రాజస్థాన్ ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసిన నేపథ్యంలో ఆ పార్టీ ఈ విధంగా స్పందించింది. భారత్ జోడో యాత్ర సమయంలో రాజస్థాన్‌లో అనేక వర్గాల ప్రజలతో రాహుల్ గాంధీ భేటీ అయ్యారు. ఆసందర్భంగా కుల గణనను అక్కడి బిసి సంఘాలు ప్రధానంగా ప్రస్తావించాయి. వారి మాటలను రాహుల్ గాంధీ పరిగణనలోకి తీసుకున్నారు. ఈ క్రమంలోనే స్థానిక ప్రజల మనోభావాలకు అనుగుణంగా కులగణనను చేపట్టాలని రాజస్థాన్ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఇది స్వాగతించాల్సిన విషయం అని కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రటరీ జైరాంరమేశ్ పేర్కొన్నారు. ఎస్సీ, ఎస్టీలతోపాటు ఒబిసిలకోసం విధానాలను రూపొందించేందుకు ఇది దోహదపడుతుందన్న జైరాంరమేష్ సామాజిక న్యాయం,జనాభా ప్రాతిపదికన వారికి హక్కులు కల్పించడం ఎంతో ముఖ్యమన్నారు. అయితే ఇటువంటి చర్యలను బిజెపి పాలిత ప్రభుత్వాలు ఎందుకు తీసుకోవడం లేదన్నారు. ప్రధానమంత్రి కూడా కులగణనపై ఎందుకు మౌనంగా ఉంటున్నారని జైరాం రమేష్ ప్రశ్నించారు. దేశవ్యాప్తంగా కులగణన చేపట్టాలని కాంగ్రెస్ పార్టీ డిమాండ్ చేస్తున్న విషయం తెలిసిందే. విపక్షాల కూటమి ఇండియా కూడా దీన్నే ప్రధాన ఎజెండాగా తీసుకుని ముందుకు వెళుతోంది. కులగణన చేపట్టి వాటి వివరాలను వెల్లడించడంలో బీహార్ ముందు వరుసలో నిలిచింది. తాజాగా ఆ వైపు అడుగులు వేస్తోన్న రాజస్థాన్ కులగణన చేపట్టేందుకు ఆదేశాలు జారీ చేసింది.



# మణిపూర్‌లో మంత్రి ఇంటిపై బాంబుదాడి, ఇద్దరు జవాన్లకు తీవ్రగాయాలు

**ఇంఫాల్, అక్టోబర్ 8:** బిజెపి పాలిత మణిపూర్‌లో హింసాత్మక సంఘటనలు ఇంకా కొనసాగుతున్నాయి. తాజాగా ఆ రాష్ట్రమంత్రి ఇంటిబయట బాంబు పేలింది. ఈ సంఘటనలో సెంట్రల్ రిజర్వ్ పోలీస్ ఫోర్స్ జవాన్, ఒక మహిళ గాయపడ్డారు. రాజధాని ఇంఫాల్‌లో ఈ సంఘటన జరిగింది. గుర్తుతెలియని వ్యక్తి బైక్‌పై వచ్చాడు. బిజెపి ఎమ్మెల్యే, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధిశాఖ మంత్రి యుమ్నం ఖేమ్‌చంద్ నివాసం వెలుపల గేటు వద్ద గ్రెనేడ్ వంటి బాంబు విసిరాడు. అది పేలడంతో అక్కడ సెక్యూరిటీగా ఉన్న సిఆర్‌పిఎఫ్‌జవాన్, స్థానిక మహిళ గాయపడ్డారు. కాగా, ఈ పేలుడు గురించి తెలిసిన వెంటనే ముఖ్యమంత్రి ఎన్ బీరేన్ సింగ్ సంఘటన ప్రాంతానికి చేరుకున్నారు. అక్కడి పరిస్థితిని సమీ క్షిం చారు. మంత్రి ఇంటిబయట పేలుడు నేపథ్యంలో భద్రతను మరింత పెంచారు. ఈ సంఘటనపై దర్యాప్తు చేసి నిందితుడిని పట్టుకుంటామని పోలీస్ అధికారి తెలిపారు.



రాకెట్ నమూనాలతో షార్ వారి ప్రదర్శన

# రాకెట్ నమూనాలతో ఆకట్టుకున్న ఇస్రో ప్రదర్శనలు

## ముగిసిన అంతరిక్ష వారోత్సవాలు

**శ్రీహరికోట (తడ), అక్టోబర్ 8 ప్రభాతవార్త:** ప్రపంచ అంతరిక్ష వారోత్సవాలు 2023 ఆదివారం పలుచోట్ల కన్నులపండువగా కొనసాగాయి. సెలవు రోజు కావడంతో షార్ శాస్త్రవేత్తలు ఈ కార్యక్రమాలను భారీఎత్తున రూపొందించారు. ఈ నెల 4నుంచి జరుగుతున్న కార్యక్రమాలు ఆదివారం సాయంత్రానికి పలు చోట్ల ముగింపు దశకు చేరుకున్నాయి. ఏపీలోని విశాఖపట్నం, రాజమండ్రి, కర్నూలుతో పాటు తమిళనాడులోని తిరుచ్చిరాపల్లిలో ఆదివారం ముగింపు కార్యక్రమాల సందర్భంగా ఇస్రో ఇప్పటిదాకా ప్రయోగించిన రాకెట్ల నమూనాలతో ప్రదర్శనలు నిర్వహించారు. ఆయా చోట్ల ఇస్రోపై నిర్వహించిన పోటీల విజేతలకు బహుమతులు పంచిపెట్టారు. దూరప్రాంతాల్లో జరిగిన ప్రపంచ అంతరిక్ష వారోత్సవాలలో పాల్గొన్న శాస్త్రవేత్తలు మళ్లీ తిరిగి షార్‌ను చేరుకుంటున్నారు. శ్రీహరికోటకు సమీపంలోని సూళ్లూరుపేట పట్టణంలో షార్ ఉద్యోగులు నివాసం ఉండే కాలనీల వారు పెద్దసంఖ్యలో పాల్గొని ఆదివారం ప్రదర్శన చేశారు. ఈ సందర్భంగా ట్రాక్టర్లలో, వివిధ భారీ వాహనాలలో రాకెట్ నమూనాలు స్థానికులను కూడా ఆకట్టుకున్నాయి. సోమవారం శ్రీహరికోటలో మరోసారి అంతరిక్ష పరిశోధనశాలలను తిలకించే అవకాశం కల్పించారు. మంగళవారం ముగింపురోజు ఆర్‌హెచ్ 200 రాకెట్ ప్రయోగంతో పాటు ముగింపు ఉత్సవాలు షార్‌లో ఘనంగా ఏర్పాటు చేశారు.

# హైదరాబాద్‌లో నకిలీ 'ఐఫోన్'ల జోరు!

## సెల్‌ఫోన్ దుకాణాలపై టాస్క్‌ఫోర్స్ దాడులు, పెద్ద సంఖ్యలో ఐ ఫోన్లు, ఇతర సామాగ్రి జప్తు



టాస్క్‌ఫోర్స్ దాడుల్లో పట్టుబడ్డ నకిలీ ఐ ఫోన్లు, ఇతర సామాగ్రి

**హైదరాబాద్, అక్టోబర్ 8, ప్రభాతవార్త:** హైదరాబాద్ నగరంలో నకిలీ వస్తువుల అమ్మకాలు ఆగడం లేదు. ఇప్పటికే ఆహార వస్తువులు మొదలుకుని సిగరెట్ల వరకు నకిలీ ఉత్పత్తులు పట్టుబడగా తాజాగా ఈ జాబితాలో ఏకంగా సెల్‌ఫోన్ రంగంలో ప్రపంచ వ్యాప్తంగా పేరొందిన ఐ ఫోన్ కంపెని పేరిట నకిలీ ఫోన్లు కూడా చేరిపోయాయి. నగరంలోని అబిడ్స్, హిమాయత్‌నగర్ లో గల నాలుగు సెల్‌ఫోన్ దుకాణాలలో నకిలీ ఐ ఫోన్లు అమ్ముతున్న వైనంపై రంగంలో దిగిన టాస్క్‌ఫోర్స్ పోలీసులు దీని బండారం రట్టు చేశారు. ఈ సందర్భంగా నలుగురు వ్యక్తులను అరెస్టు చేయడంతో పాటు పెద్ద సంఖ్యలో నకిలీ ఐ ఫోన్లు, ఇంకొన్ని ఉపకరణాలను జప్తుచేశారు. దీనికి సం బంధించిన వివరాలను టాస్క్‌ఫోర్స్ డిసిపి రాధాకిషన్ రావు ఆదివారం మీడియాకు వెల్లడించారు. అబిడ్స్‌లోని జగదీష్ మార్కెట్‌లో గల జై రాజేశ్వర్ మొబైల్ దుకాణం, న్యూ కలెక్షన్ టార్గెట్ మొబైల్ దుకాణం, టెలికం మొబైల్ దుకాణం, హిమాయత్ నగర్‌లోని ట్రినిటి మొబైల్ దుకాణంలో నకిలీ ఐ ఫోన్లతో పాటు వాటికి సంబంధించి న ఉపకరణాలను నకిలీవి అమ్ముతున్నట్లు టాస్క్‌ఫోర్స్ పోలీసులకు సమాచారం అందింది. ఈ ఫిర్యాదు ఆధారంగా శనివారం సాయంత్రం ఈ నాలుగు దుకాణాలపై సెంట్రల్ జోన్ టాస్క్‌ఫోర్స్ ఇన్‌స్పెక్టర్ రాజునాయక్ నేతృత్వంలోని పోలీసు బృందంతో పాటు అబిడ్స్, దోమల్‌గూడ పోలీసులు దాడులు చేశారు. ఈ సందర్భంగా జై రా జేశ్వర్ మొబైల్ దుకాణం యజమాని భరత్ రాం (40) (ఇతనుండేది గౌలిగూడ కాగా స్వస్థలం రాజస్తాన్), న్యూ కలెక్షన్ టార్గెట్ మొబైల్ దుకాణం యజమాని పదం సి ంగ్ (25) (ఇతనుండేది ఆగాపురా కాగా ఇతని స్వస్థలం రాజస్తాన్), టెలికం మొబైల్ దుకాణం యజమాని విసారాం పురోహిత్ అలియాస్ విశాల్ (28) (ఇతనుండేది సుల్తాన్‌బజార్, స్వస్థలం రాజస్తాన్), ట్రినిటి మొబైల్ దుకాణంలో సేల్స్‌మెన్‌గా వున్న శివ వరప్రసాద్ (21) (ఇతనుండేది మోండా మార్కెట్)లను అరెస్టు చేశారు. ఈ స ందర్భంగా నాలుగు మొబైల్ దుకాణాలలో 63 నకిలీ ఐ ఫోన్లతో పాటు పెద్ద సంఖ్యలో ఇతర ఉపకరణాలను జప్తు చేశారు. ఈ ఉపకరణాలన్నీ నకిలీవి కాగా ఇవన్నీ ఐ ఫోన్ కంపెనీకి చెందినవిగా తెలిపే విధంగా వాటి పై స్టిక్కర్లు అంటించారు. నకిలీ ఐ ఫోన్లు అమ్ముతూ దొరికిపోయిన వారిలో అబిడ్స్ పరిధిలో పట్టుబడ్డ భరత్ రాం, పదం సింగ్, విసారం పురోహిత్‌లతో పాటు ఇక్కడ లభించిన నకిలీ వస్తువులను అబిడ్స్ పోలీసులకు తదుపరి విచారణ నిమిత్తం అప్పగించగా శివ వరప్రసాద్‌ను అతని దుకాణంలో లభించిన నకిలీ వస్తువులను తదుపరి విచారణ నిమిత్తం దోమల్‌గూడ పోలీసులకు అప్పగించారు.

# సరైన మార్గంలో దూసుకు వెళ్తున్న 'ఆదిత్య'

## లాంగ్రేజియన్ పాయింట్‌కు చేరడానికి ప్రయాణం

**బెంగళూరు, అక్టోబర్8:** ఆదిత్య ఎల్1 మిషన్ భారతీయ అంతరిక్ష పరిశోధన సంస్థ ఆదివారం కీలక అప్‌డేట్‌ను అందించింది. అంతరిక్ష నౌక సక్రమంగానే పనిచేస్తుందని, సూర్యుడివైపు దూసుకుపోతుందని పేర్కొంది. అయితే సరైన మార్గంలో ఆదిత్య ఎల్1ని ఉంచేందుకు కీలకమైన ఆపరేషన్ నిర్వహించినట్లు పేర్కొంది. అయితే సరైన మార్గంలో ఆదిత్య ఎల్ 1ని ఉంచేందుకు కీలకమైన ఆపరేషన్ నిర్వహించినట్లు పేర్కొంది. స్పేస్‌క్రాఫ్ట్‌లోని ఇంజిన్లను 16 సెకన్లపాటు మండించి ట్రాజెక్టరీ కరెక్షన్ మ్యాన్‌యూవర్‌ను నిర్వహించినట్లు పేర్కొంది. ఈ నెల 6న దిద్దుబాటు కార్యక్రమం జరిగిందని, ఈ ప్రక్రియలో స్వల్ప మార్పులు చేసినట్లు పేర్కొంది. ఇలాంటి కరెక్షన్‌ను ఇస్రో చేపట్టడం ఇదే తొలిసారి సెప్టెంబర్ 19న చివరిసారిగా ట్రాన్స్ లాగ్రాంజియన్ పాయింట్ 1 ఇన్సర్షన్ మాన్యువర్‌ను పూర్తిచేసిన తర్వాత దాని ట్రాక్‌ను సరిచేయడానికి ఇది అవసరమని ఇస్రో పేర్కొంది. ట్రాన్స్‌లాగ్రాంజియన్ పాయింట్ చుట్టూ హాలో ఆర్బిట్ చొప్పించాల్సి వచ్చినట్లు ఇస్రో చెప్పింది. ట్రాజెక్టరీ కరెక్షన్ చేయడంతో ఆదిత్య ఎల్ 1 అంతరిక్ష వాహకనౌక ఉద్దేశించిన మార్గంలో సాగుతోందనే విషయం నిర్ధారణకు వస్తుందని పేర్కొన్నారు. ఇంకొన్ని రోజుల్లో మాగ్నెటో మీటర్ మళ్లీ ఆన్ చేయనున్నట్లు వివరించింది.

ఇదిలా ఉండగా ఆదిత్య ఎల్1 మిషన్‌ను సెప్టెంబర్ 2న ఇస్రో చేపట్టిన విషయం తెలిసిందే. పిఎస్ఎల్‌సి 57 లాంచ్ వెహికిల్ నుంచి ఆదిత్య ఎల్ 1ని ఇస్రో విజయవంతంగా ప్రయోగించింది. ఎపిలోని శ్రీహరికోటలోని సతీశ్‌ధావన్ స్పేస్ సెంటర్ నుంచి ప్రయోగం నిర్వహించింది. ఆ తర్వాత కక్ష్యను మార్చుకుంటూ సూర్యుడివైపు బయలుదేరింది. దాదాపు 120 రోజులపాటు ప్రయాణించి లాగ్రేంజియన్ పాయింట్‌కు చేరుకోనున్నది. ఇది భూమికి 1.5 మిలియన్ కిలోమీటర్ల దూరంలో ఉంటుంది. అక్కడ నుంచి సూర్యుడిపై అధ్యయనం చేయనున్నది. సౌరగాలులు, సౌరతుఫాన్లతో పాటు నక్షత్రాల అధ్యయనంలోనూ సహాయం అందించనున్నది. నక్షత్రాలు, గెలాక్సీ, ఖగోళ శాస్త్రానికి సంబంధించి అనేక రహస్యాలను అర్థం చేసుకోవడం సహాయపడనున్నది.



# దేశంలో కరోనా తాజా కేసులు-43

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,అక్టోబర్8:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది.గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 43 కేసులు నమోద య్యాయి. మృతి నమోదు కాలేదు. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,49,99,328కు చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది.మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,44,66,925 మంది కోలుకోగా 369మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు. ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,32,034కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.82 శాతంగా ఉంది. దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.18 శాతంగా ఉంది. మహా రాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 81,71,707కి చేరగా,80,23,040 మంది వరకు కోలుకున్నారు.1,48,561 మంది ప్రాణాలు కోల్పోయారు.కేరళలో కరోనా పాజిటీవ్ కేసులసంఖ్య 69,07,335కి చేరింది.అందులో 68,35,259 మంది కోలుకున్నారు.72,043మంది మరణించారు.



# అఫ్ఘానిస్థాన్ భూకంపంలో 2000కు పెరిగిన మృతుల సంఖ్య

**కాబూల్, అక్టోబర్8:** అఫ్ఘానిస్థాన్ వరుస భూకంపాల్లో మృతుల సంఖ్య గణనీయంగా పెరిగింది. భూకంపధాటికి ఇప్పటివరకు రెండువేల మందికిపైగా మరణించారు. 400 మందికి పైగా గాయపడ్డారు. హేరాట్ నగరంలో కేవలం గంట వ్యవధిలోనే వరుసగా ఏడు భూకంపాలు సంభవించాయి. పశ్చిమ అఫ్ఘాన్‌లో 6.3 తీవ్రతతో వచ్చిన ఈ భూకంపం కారణంగా పలుచోట్ల కొండచరియలు విరిగిపడ్డాయి.వందలాది భవనాలు నేలమట్టమయ్యాయి. భవనాలు కూలిపోవడంతో శిథిలాల కిందనలిగిపోయి ఇప్పటివరకు రెండువేల మందికి పైగా దుర్మరణం చెందారు. 402 మంది గాయపడ్డారు. కాగా, హేరాట్ నగరానికి వాయవ్య మూల 40కిలోమీటర్ల దూరంలో భూకంపకేంద్రం ఉన్నట్లు అమెరికా జియాలాజికల్ సర్వే వెల్లడించింది.కాగా,అఫ్ఘాన్‌లో తరచూ ఏర్పడే భూకంపాల కారణంగా తీవ్ర ప్రాణ,ఆస్తి నష్టం ఏర్పడుతుంది. గత ఏడాది జనవరిలో ఏర్పడిన భారీ భూకంపం వల్ల వెయ్యిమంది మృతి చెందగా వేలాది మంది నిరాశ్రయులయ్యారు.

# అమెరికా నిధులతోనే ఇజ్రాయెల్‌పై దాడి!: బైడెన్‌పై ట్రంప్ తీవ్ర ఆరోపణలు



**వాషింగ్టన్, అక్టోబర్8:** ఇజ్రాయెల్‌పై హమాస్ దాడికి అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ పరోక్షంగా కారణమని మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఆరోపించారు. అమెరికా ప్రజలు చెల్లించిన పన్నులతోనే ఈ దాడులకు నిధులు అందడం అవమానకరమని ట్రంప్ పేర్కొన్నారు. ఇజ్రాయెల్‌పై హమాస్ దాడులు బాధాకరం. బలమైన శక్తితో దాడులను తిప్పికొట్టే హక్కు ఇజ్రాయెల్‌కు ఉంది. అమెరికా ప్రజలు చెల్లించిన పన్నులతో ఈ దాడులకు నిధులు అందడం అవమానకరం. బైడెన్ యంత్రాంగం నుంచి బయటికి వచ్చిన పలు నివేదికలు ఈ విషయాన్ని స్పష్టం చేస్తున్నాయి అని ట్రంప్ ఆరోపించారు. అంతకుముందు రిపబ్లికన్ పార్టీ బైడెన్ యంత్రాంగంపై తీవ్ర ఆరోపణలుచేసింది. ఇరాన్‌కు అమెరికా గత నెలలో ఆరు బిలియన్ డాలర్ల ఆర్థిక సాయం అందించిందని, ఆ నిధులతోనే హమాస్‌కు ఇరాన్ ఆయుధాలు సరఫరా చేసిందని ఆరోపించింది. అయితే ఈ ఆరోపణలను వైట్‌హౌస్ డిప్యూటీ ప్రెస్ సెక్రటరీ ఆండ్రూ బేట్స్ ఖండించారు. ఇరుపక్షాలు ఐక్యంగా ఇజ్రాయెల్‌కు మద్దతు ఇవ్వాల్సిన సమయంలో ఇలాంటి ఆరోపణలు చేయడం బాధాకరం. అమెరికా ఇచ్చిన నిధులు ఆహారం, ఔషధాలు వంటి అవసరాల కోసం మాత్రమే ఉపయోగిస్తారు అని ఆండ్రూ బేట్స్ స్పష్టం చేశారు. మరోవైపు హమాస్ ఉగ్రవాదులు వందమంది ఇజ్రాయెల్ పౌరులు, సైనికులను అపహరించినట్లు టెల్‌అవీవ్ తెలిపింది. హమాస్‌కు లెబనాన్‌లోని మిలిటెంట్ సంస్థ హెజ్బొల్లా ఇజ్రాయెల్‌పై దాడి చేసింది. అయితే ఈ దాడిని సమర్థవంతంగా తిప్పికొట్టినట్లు ఇజ్రాయెల్ దళాలు తెలిపాయి.

# తూంకుంటలో మంత్రి వర్సెస్ కౌన్సిలర్!



తూంకుంటలోని కాలనీలో ప్రజలతో మాట్లాడుతున్న మంత్రి మల్లారెడ్డి, పాల్గొన్న మున్సిపల్ చైర్మన్ కె.రాజేశ్వర్‌రావు, కౌన్సిలర్ ఎస్.రజినివేణుగోపాల్‌రెడ్డి, పార్టీ అధ్యక్షుడు ఎన్.శ్రీనివాస్‌రెడ్డి, పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు.

## పెరిగిన మాటా..మాట, భగ్గుమన్న విభేదాలు

**శామీర్‌పేట, అక్టోబరు 8, ప్రభాతవార్త:** తూంకుంట గ్రామాన్ని సందర్శించిన మంత్రి మల్లారెడ్డి, స్థానిక కౌన్సిలర్ ఎస్.రజినివేణుగోపాల్‌రెడ్డిల మధ్యన మాటా మాటా పెరిగి విభేదాలు భగ్గుమన్నాయి. బిఆర్ఎస్ పార్టీ అయినా వీరి మధ్య విభేధాలు తప్పటం లేదని ఈ విషయం ఆదివారం తూంకుంట మున్సిపాల్టీలో చర్చనీయాంశంగ మారింది. శామీర్‌పేట మండలంలోని తూంకుంట మున్సి పాల్టీ 3వ వార్డులోని ఎస్సీకాలనీలో మంత్రి మల్లారెడ్డి స్వంత నిధులతో నిర్మాణం చేపట్టిన రోడ్లను మంత్రి సందర్శించి పరిశీలించారు. మంత్రి పర్యటన కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్ ఎస్.రజిని వేణుగోపాల్‌రెడ్డి కూడ పాల్గొనటం జరిగింది. ప్రజల ముందే మంత్రి కౌన్సిలర్‌ను ఏమి చేస్తున్నారని ప్రజలకు పథకాలు అందుతున్నాయా అంటూ అనటంతో, కౌన్సిలర్ ఎపుడూ రాడు తనను అడగరు అని ప్రజల ముందే అనటంతో, అక్కడే ఉన్న కౌన్సిలర్ భర్త వేణుగోపాల్‌రెడ్డి స్పందించి కౌన్సిలర్లు దొంగలు అని అంటున్నావని అలా అనటం ఎంత వరకు సబబు అని మంత్రి మల్లారెడ్డిని ప్రశ్నించారు. ఇంటికి పలు సార్లు వచ్చినట్లు, సమస్యలు తెలిపినా పరిష్కారం కాలేదని అన్నారు. అయితే తనను మంత్రి మల్లారెడ్డి వస్తున్నట్లు కార్యక్రమానికి రావాలని పిలిచి ప్రజల ముందు ఇజ్జత్ తీస్తావా అంటూ మంత్రి మల్లారెడ్డిని ప్రశ్నించారు. తనకు సమాచారం లేకుండ సిసి రోడ్లు వేస్తున్నట్లు, వేసినా కూడ తనకు చెప్పలేదని, అయితే మంత్రి మల్లారెడ్డి స్వంత నిధులతో పార్టీ అధ్యక్షులు శ్రీనివాస్‌రెడ్డి ఆధ్వర్యంలో సిసి రోడ్లను వేయించటంతో వారి మధ్యన విభేదాలు భగ్గుమన్నట్లు స్పష్టం అవుతుంది. అయితే కనీసం రోడ్లు వేస్తున్నట్లు కూడ సమాచారం ఇవ్వకపోవటం తాను బిఆర్ఎస్‌లో ఉన్నానని తెలిసి కూడ అవమాన పరుస్తున్నట్లు వేణుగోపాల్‌రెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు. తూంకుంట మున్సిపల్ చైర్మన్ కె.రాజేశ్వర్‌రావు, పలువురు కౌన్సిలర్లు, పార్టీ అధ్యక్షులు, పలువురు బిఆర్ఎస్ నాయకులు సమక్షంలోనే మంత్రి, కౌన్సిలర్ మద్యన వాగ్వివాదం జరగటం చర్చనీయాంశంగ మారింది. అయితే తూంకుంటలోని ఎస్సీకాలనీలో ప్రజలతో మాట్లాడుతూ ఆ వార్డులో దళితబంధు, బిసిబంధు సంక్షేమ పథకాలు అందాయా అని అడిగారు. తూంకుంట మున్సిపాల్టీలోని 3వ వార్డు పరిధిలో మంత్రి మల్లారెడ్డి స్వంత నిధులతో నిర్మించిన సిసి రోడ్లను ఆయన విచ్చేసి పరిశీలించారు. ఈ సందర్భంగ వచ్చిన మంత్రి మల్లారెడ్డిని తాను బిఆర్ఎస్‌లో ఉన్నప్పటికీ తనకు తెలియకుండ సమాచారం లేకుండ తన వార్డులో సిసి రోడ్లనిర్మాణాలు పార్టీ అధ్యక్షులు చేయటం ఎంత వరకు సబబు అని మంత్రి మల్లారెడ్డి ముందు పేర్కొన్నారు. అయితే నీవు ఎపుడు ఇంటికి రావటం లేదని ఏమి కావాలని అడగటం లేదని మంత్రి మల్లారెడ్డి అనటంతో పలు సార్లు మీఇంటికి వచ్చినట్లు కౌన్సిలర్ ఎస్.రజినీ భర్త వేణుగోపాల్‌రెడ్డి పేర్కొన్నారు. అంతాయిపల్లి గ్రామ ప్రజలు కలెక్టరేట్ భవన నిర్మాణంలో భూములు కోల్పోయారని బాధితులను ఆదుకోవాలని అడగటం జరిగిందని చేయలేదని, తూంకుంటలో డబుల్‌బెడ్‌రూమ్ ఇండ్లలో భూములు కోల్పోయిన బాధితులకు ఇండ్లు ఇవ్వాలని కోరటం జరిగిందని అదీ కూడ పరిష్కారం కాలేదని మంత్రి గారు తాను రాలేదని అనటం సరికాదని వేణుగోపాల్‌రెడ్డి పేర్కొన్నారు. ఇక్కడికి పిలిచి ప్రజల మధ్యలో అవమాన పర్చటం సరికాదని వేణుగోపాల్‌రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. దళితబంధు, బిసి బంధు, గృహలక్ష్మి పథకాలు ఇప్పిస్తానని మంత్రి కాలనీ ప్రజలకు తెలియజేశారు. బిట్స్ కాలనీని కూడ మంత్రి మల్లారెడ్డి పర్యటించి కాలనీ సమస్యలు పరిష్కరిస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో తూంకుంట మున్సిపల్ చైర్మన్ కె.రాజేశ్వర్‌రావు, డిసిఎంఎస్ వైస్‌చైర్మన్ ఆర్.మధుకర్‌రెడ్డి, స్థానిక కౌన్సిలర్ ఎస్.రజినివేణుగోపాల్‌రెడ్డి, పలువురు కౌన్సిలర్లు రాజుయాదవ్, సురేశ్, మరికొందరు, కోఆప్షన్‌సభ్యులు శ్రీధర్‌రెడ్డి, బిఆర్ఎస్ అధ్యక్షులు ఎన్.శ్రీనివాస్‌రెడ్డి, మాజీ ఎంపిపిలు బి.చంద్రశేఖర్‌యాదవ్, నాలిక యాదగిరి, బిఆర్ఎస్ నాయకులు పి.వీరారెడ్డి, జి.కృష్ణారెడ్డి, పలువురు నాయకులు పాల్గొన్నారు. ఉద్దెమర్రి, కేశ్వాపూర్ గ్రామాలను కూడ మంత్రి పర్యటించారు.



ఆదివారం ఎంసిహెచ్‌ఆర్‌డిలో నిర్వహించిన సిటిజన్ యూత్ పార్లమెంట్ కార్యక్రమాన్ని జ్యోతి వెలిగించి ప్రారంభించిన మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు

## కండువా మార్చినంత సులభంగా పార్టీలు మారుస్తున్నారు!

### యువత రాజకీయాల్లోకి రావాల్సిన అవసరం ఉంది

### మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు

**హైదరాబాద్, అక్టోబర్ 8, ప్రభాతవార్త :** ప్రస్తుతం రాజకీయ నాయకులు భుజాన కండువ మార్చినంత సులభంగా పార్టీలు మారుస్తున్నారని భారత మాజీ ఉపరాష్ట్రపతి ఎం.వెంకయ్యనాయుడు అన్నారు. రాజకీయాల్లో రూ.కోట్లు లేనిదే ఓట్లు రావనే పరిస్థితి ఉందనీ, ఈ పరిస్థితిలో మార్పు రావాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. ఆదివారం ఇక్కడి ఎంసిహెచ్‌ఆర్‌డీలో నిర్వహించిన సిటిజన్ యూత్ పార్లమెంట్ కార్యక్రమానికి వెంకయ్యనాయుడు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో హోంమంత్రి మహమూద్ అలీ, ఎంఐడీసీ చైర్మన్ ఎర్రోళ్ల శ్రీనివాస్ సహా పలువురు ప్రముఖులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వెంకయ్య నాయుడు మాట్లాడుతూ ఓ వ్యక్తి పార్టీ మారితే ఆ పార్టీలో ఉండగా వచ్చిన పదవికి సైతం రాజీనామా చేయాలన్నారు. ప్రస్తుత తరుణంలో యువత ఎక్కువ సంఖ్యలో రాజీకాయాల్లోకి రావాల్సిన అవసరం ఉందన్నారు. రాజకీయాల్లోకి వచ్చేందుకు ఎలాంటి బ్యాక్‌గ్రౌండ్ అవసరం లేదనీ, అయితే, అందులో రాణించాలంటే అధ్యయనం చేయాల్సిన అవసరం ఉందని సూచించారు. దీని ద్వారా భవిష్యత్ తరాలకు మరింతగా ప్రయోజనం చేకూరుతుందని స్పష్టం చేశారు. నమ్మిన సిద్ధాంతాల కోసం పనిచేసినప్పుడే యువత ఏ రంగంలోనైనా రాణించగలుగుతారన్నారు. సిద్ధాంతాలకు కట్టుబడి చేసే రాజకీయాల వల్ల మాత్రమే ప్రజలకు ప్రయోజనం కలుగుతుందని పేర్కొన్నారు. చట్టసభల్లో ఫలవంతమైన చర్చలు జరిగి ప్రజలకు ఉపయోగపడే చట్టాలు రూపకల్పన జరగాలన్నారు. గతంతో పోలిస్తే ప్రస్తుత రాజకీయాలలో భారీ మార్పులు చోటు చేసుకున్నాయనీ, అయితే, ఏ మార్పు జరిగినా అది సమాజ హితం కోసం మాత్రమే పనిచేయాలని ఈ సందర్భంగా వెంకయ్యనాయుడు స్పష్టం చేశారు.

## పెంబర్తి, చంద్లాపూర్‌లో పర్యటించిన దక్కన్ హెరిటేజ్ అకాడమి ప్రతినిధులు

**హైదరాబాద్, అక్టోబరు 8, ప్రభాతవార్త:** పర్యాటక మంత్రిత్వ శాఖ పరిధిలోని గ్రామీణ పర్యాటక కేంద్రం నోడల్ ఏజెన్సీ జనగామా జిల్లా పెంబర్తి, సిద్దిపేటలోని చంద్లాపూర్ గ్రామాలను ఉత్తమ గ్రామీణ పర్యాటక గ్రామాలుగా గుర్తించిన సందర్భంగా ఆదివారం దక్కన్ హెరిటేజ్ అకాడమి ట్రస్ట్ డైరెక్టర్ రె.ప్రభాకర్, ప్రొ.వేదకుమార్, ధనంజయ్య, ల్యాండ్‌స్కేప్ అర్కిటెక్ రామ్‌రాజ్ తధితరులు సామాజిక కార్యకర్తలతో కలిసి పెంబర్తి గ్రామాలను సందర్శించి కళాకారులను కలుసుకొని కళలు, వాటి గురించి చర్చించి కళాకారులను సత్కరించారు. కాకతీయ వంశ కాలం నుంచి పెంబర్తి హస్తకళలు, లోహపు పనులకు ప్రసిద్ది చెందింది. పెంబర్తి గ్రామానికి గొప్ప కళాఖండాలుగా ప్రపంచపటంలో సుస్థిర స్థానం కలిగి వుంది. గృహాఅలంకరణ వస్తువులను.. గుడి, బడి మొదలగు అనేక హస్తకళా రూపాలను చేతి నైపుణ్యంతో తయారు చేస్తారు. నాజాం నవాబు కాలంలో ఈ కళను ప్రభువులు బాగా ఆదరించడం ఈ కళకు జీవం పోసింది. పెంబర్తి హస్తకళాకారులు తయారుచేసిన షీల్డ్స్, మెమెంటోలు ప్రపంచ మార్కెట్‌లో మంచి డిమాండ్ ఉంది. ఇలాంటి వస్తువులను తయారు చేసే కళాకారులను ప్రోత్సహించేందుకు ప్రభుత్వంతో పాటు ప్రజలు కూడా ముందుకు రావాలని వారు కోరారు.



అగ్ని కీలల్లో చిక్కుకున్న ఆర్టీసి బస్సు

## కోరుట్ల ఆర్టీసి డిపోలో అగ్నిప్రమాదం

### ఆహుతైన బస్సు

### మూడు లక్షల విలువైన ఫర్నీచర్ దగ్ధం

**కోరుట్ల, ప్రభాతవార్త:** కోరుట్ల ఆర్టీసీ డిపోలో రాజధాని బస్సులో షాట్ సర్క్యూట్ కారణంతో మంటలు రాజుకొని ఆర్టీసీ బస్సు పూర్తిగా దగ్ధమైన సంఘటన ఆదివారం మధ్యాహ్నం జరిగింది. డిపో మేనేజర్ విజయమాధురి వివరాల ప్రకారం హైదరాబాద్ నుండి కోరుట్లకు వచ్చిన రాజధాని (ఏసీ) టీఎస్ 21జెడ్ 0074నెంబర్ గల ఆర్టీసీ బస్సు డిపోకు చేరుకుంది. ఆ బస్సును డిజిల్ ట్యాంక్ వద్ద నిలిపి హైండ్‌బ్రేక్ వేశారు. దీంతో డ్రైవర్ సమీపంలో ఒక్క సారిగా షాట్ సర్క్యూట్ జరిగి బస్సులో వేగంగా పెద్ద ఎత్తున మంటలు వ్యాప్తి చెందాయి. దీంతో అలర్ట్ అయిన లీడింగ్ హెడ్ బాల నర్సయ్య బస్సు హైండ్ బ్రేక్ తీసి మంటలు ఆర్పే ప్రయత్నం చేయగా తన చేతులకు గాయాలయ్యాయి. మరో ఆర్టీసీ బస్సుతో ఆ బస్సును బంక్ ప్రాంతం నుండి ముందుకు కదిలించే ప్రయత్నం చేసినప్పటికీ బస్సు కదలలేకపోయింది. దీంతో డిపో సిబ్బంది మంటలు ఆరే ్ప ప్రయత్నం చేసినప్పటికీ మంటలు పెద్ద ఎత్తున చెలరేగడంతో అగ్నిమాపక కేంద్రానికి సమాచారం ఇచ్చామన్నారు. ఫైరింజన్ వచ్చేలోపు బస్సుతో పాటూ డిజిల్ బంక్ వద్ద ఉన్న మిషన్‌తో పాటూ ఫర్నీచర్ అగ్నికి ఆహుతైంది. ఈ ప్రమాదంలో సుమారు 55లక్షల విలువ గల బస్సుతో పాటూ 3లక్షల ఫర్నీచర్ ధ్వంసం అయినట్లు మేనేజర్ వివరించారు.

### నిర్లక్ష్యం వహించిన ఫైర్ సిబ్బంది?

ఆర్టీసీ డిపోలో ఆర్టీసీ బస్సు అగ్ని ప్రమాదానికి గురైందని ఫైర్ సిబ ్బందికి సమాచారం అందించారు. సమాచారం అందించిన సుమారు 30నిమిషాల నుండి 45నిమిషాల వ్యవధిలో సంఘటన స్థలానికి ఫైరింజన్ రావడంతో పూర్తి స్థాయి బస్సు అగ్నికి ఆహుతికాగా ఫర్నీచర్ సైతం దగ్ధం అయ్యింది. సంఘటన స్థలానికి చేరుకున్న ఫైర్ సిబ ్బంది కేవలం 10నిమిషాల లోపే మంటలను ఆర్పినప్పటికీ, 10కిలోమీటర్ల దూరంలో ఫైర్ స్టేషన్ ఉన్నా 10కిలోమీటర్ల దూరం నుండి రావడానికి నిర్లక్ష్యంగా అరగంటకు పైగా పట్టడంతో ప్రమాద తీవ్రత పెరిగిందని పట్టణ ప్రజలు అసహనం వ్యక్తం చేశారు.

## చిచ్చురేపిన 'బిసి బంధు' డబ్బు

### తమ్ముడు ఆత్మహత్య

**చిన్నశంకరంపేట, అక్టోబరు 8, ప్రభాతవార్త:** బిసి బంధు పథకం ద్వారా వచ్చిన డబ్బుల విషయంలో అన్నదమ్ముల మద్య చిచ్చురేగడంతో మస్థాపానికి గురై తమ్ముడు ఆత్మహత్య చేసుకున్న సంఘటన పట్టణ కేంద్రమైన చిన్నశంకరంపేటలో ఆదివారం చోటు చేసుకుంది. పట్టణానికి చెందిన కుమ్మరి శంకర్(38) ఇటీవల ప్రభుత్వం ప్రకటించిన బీసీ బంధుకు కొన్ని రోజుల క్రితం దరఖాస్తు చేసుకున్నాడు. అతని అన్న ముత్యాలు కూడ బీసీ బంధుకు దరఖాస్తు చేసుకోగా కుమ్మరి శంకర్‌కు మంజూరు కాకుండా అన్న ముత్యాలుకు పథకం మంజూరైంది. వీరు ఇరువురు వేరువేరుగా జీవిస్తున్నారు. నాయకులు అన్నదమ్ములు ఇరువురితో మాట్లాడి వచ్చిన డబ్బులను చెరిసగం పంచుకోవాలని వారికి సూచించారు. రెండవ విడుతలో శంకర్‌కు వచ్చేలాగా చూస్తామని అన్నారు. శనివారం అర్థరాత్రి శంకర్ ఇంటికి వచ్చి తనకు రావాల్సిన బీసి బంధు పథకం డబ్బులను ఇవ్వాలని అన్న ముత్యాలును అడిగాడు. ఈ క్రమంలో శంకర్ అతని భార్య శామమ్మకు చిన్నపాటి గోడవ జరిగింది. డబ్బులను ఇప్పించడానికి ఎవరూ సహాకరించడం లేదని మనస్థాపానికి గురైన శంకర్ కుటుంబసభ్యులు నిద్రించాక ఉరి వెసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. మృతునికి భార్య శామమ్మ, ఏడు సంవత్సరాలలోపు ఉన్న పిల్లలు సాత్వీక్, నందులు ఉన్నారు. మృతుని భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ నారాయణ తెలిపారు.

## 'గాంధీ'లో అందుబాటులోకి సంతాన సాఫల్య కేంద్రం



**హైదరాబాద్, అక్టోబరు 8, ప్రభాతవార్త:** సికిందరాబాద్‌లోని గాంధీ ఆస్పత్రిలో తొలిసారిగా ఆధునాతన సంతాన సాఫల్య కేంద్రం అందుబాటులోకి వచ్చింది. ఐదో అంతస్తులోని తల్లిపిల్లల విభాగంలో ఏర్పాటు చేసిన ఈ కేంద్రాన్ని రాష్ట్ర హోంశాఖ మంత్రి మహమూద్ అలీ ప్రారంభించారు. దీంతో ఇకపై గాంధీ ఆస్పత్రిలో పైసా ఖర్చు లేకుండానే ఐవీఎఫ్ పద్ధతిలో సంతానం పొందే అవకాశముంది. సంతాన లేమితో ఎంతో మంది దంపతులు ఆసుపత్రుల చుట్టూ తిరుగుతూ రూ.లక్షలు ఖర్చు చేస్తున్నారు. ఆర్థికంగా స్థోమత లేకున్నా అప్పులు చేసి మరీ ప్రైవేటు క్లినిక్‌లలో ఐవీఎఫ్ కోసం ప్రయత్నిస్తున్నారు.
వాస్తవానికి 2018లోనే గాంధీ సంతాన సాఫల్య సేవలు అందుబాటులోకి వచ్చాయి. కేవలం టెస్టులు, కౌన్సెలింగ్‌తోపాటు ఇంట్రాయుటెరిన్ ఇన్సెమినేషన్ (ఐయూఐ) పద్ధతిలో సంతానం పొందేలా ప్రయత్నం చేసేవారు. ఈ ప్రక్రియలో భర్త నుంచి సేకరించిన వీర్యాన్ని ల్యాబ్‌లో శుద్ధి చేసి భార్య అండాశయంలోకి ప్రవేశపెడతారు. ఈ విధానంలో ఇప్పటికే కొందరికి సంతానం భాగ్యం దక్కింది. తాజాగా ప్రారంభమైన కేంద్రంలో రూ.5 కోట్లతో అత్యాధునిక ఇన్‌విట్రో ఫెర్టిలైజేషన్ (ఐవీఎఫ్) చికిత్సలను అందుబాటులోకి తెచ్చినట్లు ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రాజారావు తెలిపారు. ఈ పద్ధతిలో ల్యాబ్‌లోనే పిండాన్ని ఫలదీకరణ చేశాక మహిళ గర్భంలో ప్రవేశపెడతారు. ఐయూఐతో పోల్చితే ఇది చాలా ఖర్చుతో కూడుకున్న చికిత్స. ప్రైవేటులో రూ.లక్షల్లో ఖర్చు అవుతుంది. గాంధీ ఆస్ప త్రిలో మాత్రం దీన్ని ఉచితంగా అందించనున్నారు.

## త్వరలో రెవెన్యూ శాఖలో పదోన్నతులు

### ఇటీవలే సీనియర్ అసిస్టెంట్లకు డిప్యూటీ తహసీల్దార్లుగా డిపిసి ఆమోదం

**హైదరాబాద్, అక్టోబరు 8, ప్రభాతవార్త:** రెవెన్యూ శాఖలో త్వరలో జూనియర్ అసిస్టెంట్లకు పదోన్నతులు లభించనున్నాయి. ఇటీవలే ఆ శాఖలో సీనియర్ అసిస్టెంట్లుగా విధులు నిర్వర్తిస్తున్న 838 మందికి డిప్యూటీ తమసీల్దార్లుగా పదోన్నతి దక్కింది. దీనికి సంబంధించి శాఖాపరమైన పదోన్నతుల కమిటీ రూపొందించిన జాబితాకు ఇటీవల భూ పరిపాలన శాఖ ప్రధాన కమిషనర్ నవీన్ మిత్తల్ ఆమోదం తెలిపారు. ఇందులో భాగంగా సౌత్ జోన్ పరిధిలో 464 మంది, ఆరోజోన్ పరిధిలో 374 మంది సీనియర్ అసిస్టెంట్లకు పదోన్నతులు లభించనున్నాయి. 2017'18, నుంచి 2022'23 వరకు సంబంధించిన ప్యానెళ్లలోని వారికి పదోన్నతులు దక్కనున్నాయి. దీంతో ఖాళీ కానున్న సీనియర్ అసిస్టెంట్ల స్థానాలను త్వరలో జూనియర్ అసిస్టెంట్లకు పదోన్నతులు ఇవ్వడం ద్వారా భర్తీ చేయనున్నారు. ఇటీవలే నవీన్ మిత్తల్‌తో తెలంగాణ రెవెన్యూ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు రవీందర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి గౌతం కుమార్ భేటీ అయ్యారు. ఈ సందర్భంగా రెవెన్యూ శాఖలో కంప్యూటర్ ఆపరేటర్లు, హ్యాండ్ హోల్డింగ్స్ పర్సన్స్ వేతన బిల్లులు, ఉద్యోగ క్రమబద్ధీకరణ తదితర సమస్యలు పరిష్కరించాలని కోరారు. ఈ నేపథ్యంలో సీనియర్ అసిస్టెంట్లుగా విధులు నిర్వర్తిస్తున్న వారికి డిప్యూటీ తహసీల్దార్లుగా పదోన్నతలులు లభించగా, త్వరలోనే జూనియర్ అసిస్టెంట్లకు సైతం పదోన్నతులు లభించనున్నాయి.

### ఉపాధ్యాయుల బదలీలు, పదోన్నతులు

## ఎన్నికల షెడ్యూల్ లోపే పూర్తి చేయాలి

### సిఎం కెసిఆర్‌కు లేఖ రాసిన ఎమ్మెల్సీ నర్సిరెడ్డి

**హైదరాబాద్, అక్టోబరు 8, ప్రభాతవార్త :**రాష్ట్రంలోని ప్రభుత్వ, మండల, జిల్లా పరిషత్ పాఠశాలలతోపాటు మోడల్ స్కూల్స్‌లో పని చేస్తున్న ఉపాధ్యాయుల బదలీలు, పదోన్న తులను ఎన్నికల షెడ్యూల్ కంటే ముందే పూర్తి చేయాలని వరంగల్–ఖమ్మం– నల్గొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి డిమాండ్ చేశారు. ఈ మేరకు ముఖ్యమంత్రి కె చంద్రశేఖర రావుకు ఆయన ఆదివారం లేఖ రాశారు. రాష్ట్రంలో ఉపాధ్యాయుల బదలీలు, పదోన్న తులు మధ్యలోనే ఆగిపోయిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ఉపాధ్యాయుల బద లీలు, పదోన్నతులను ఎన్నికల షెడ్యూల్ కంటే ముందే పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని సీఎంకి రాసిన లేఖలో నర్సిరెడ్డి కోరారు. ఉపాధ్యాయుల బదలీలు, పదోన్న తులపై హైకోర్టులో కేసులు ఎక్కువగా పడుతున్నాయని వాటిని నివారించడంలో పాఠశాల విద్య శాఖ విఫలం అవుతుందని సీఎంకి రాసిన లేఖలో నర్సిరెడ్డి గుర్తు చేశారు. బదలీలు పదోన్నతుల గురించి సీఎంగా 2022 మార్చిలో జరిగిన బడ్జెట్ సమావేశాల్లో ప్రకటించారని.. తరువాత 2022 ఏప్రిల్‌లో విద్యా శాఖ మంత్రి కూడా ప్రకటించారని గుర్తు చేశారు. 2023 జనవరిలో షెడ్యూల్ విడుదల చేసిన ఇప్పటి వరకు ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అన్నట్టుగా ఉంది తప్ప ప్రక్రియ ముందుకు సాగలేదన్నారు. ఈ నేపథ్యంలో ఉపాధ్యాయుల బదలీలు, పదోన్న తులను ఎన్నికల షెడ్యూల్ వచ్చేలోపు పూర్తి చేయాలని ఆ లేఖలో ఎమ్మెల్సీ నర్సిరెడ్డి కోరారు.

## టికాంగ్రెస్ ఇన్‌చార్జ్ ఠాక్రేతో కోదండరాం చర్చలు

**హైదరాబాద్, అక్టోబరు 8, ప్రభాతవార్త :** తెలంగాణ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి ఠాక్రేతో టీజేఎస్ అధ్యక్షుడు ప్రొ.కోదండరాం వచ్చే అసెంబ్లీ ఎన్నికలలో పొత్తులు, సీట్ల కేటాయింపుపై చర్చలు జరిపినట్లు సమాచారం. ఇటీవల ఢిల్లీకి వెళ్లిన కోదండరాం ముందుగా కాంగ్రెస్ పార్టీ అధిష్టానంతో చర్చలు జరిపారు. ఈ సందర్భంగా వచ్చే ఎన్నికలలో టీజేఎస్ కాంగ్రెస్‌తో కలసి పోటీ చేయడానికి సిద్ధంగా ఉన్నట్లు వెల్లడించారు. అనంతరం తాజాగా హైదరాబాద్‌లో కోదండరాం ఠాక్రేతో సమావేశమై రాష్ట్రంలోని ఆరు నియోజకవర్గాలలో టీజెఎస్ బలంగా ఉన్నందున ఆ నియోజకవర్గాలను తమ పార్టీకి కేటాయించాలని కోరినట్లు సమాచారం. తెలంగాణలో కేసీఆర్‌ను ఓడించాలంటే కోదండరాం సహకారం కూడా అవసరమని భావిస్తున్న కాంగ్రెస్ అధిష్టానం టీజేఎస్ కేటాయించాలని కోరిన సీట్లపై సానుకూలంగా స్పందించినట్లు సమాచారం. ఈ మేరకు వచ్చే ఎన్నికలలో టీజేఎస్ పోటీ చేయాలని భావిస్తున్న అసెంబ్లీ నియోజకవర్గాలకు చెందిన లిస్టును ఠాక్రేకు అందజేశారు.

## టిఎస్ఆర్టీసి లాభాల బాటలోకి తెస్తా

### సంస్థ చైర్మన్‌గా ముత్తిరెడ్డి బాధ్యతల స్వీకారం



**హైదరాబాద్, అక్టోబరు 8, ప్రభాతవార్త:** టీఎస్ఆర్టీసీ నూతన చైర్మన్‌గా జనగామ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి బాధ్యతలు స్వీకరించారు. హైదరాబాద్ బస్‌భవన్‌లోని తన చాంబర్‌లో ఆయన ఆదివారం పదవీ బాధ్యతలు చేపట్టారు. ఆయన ఈ పదవిలో రెండు సంవత్సరాల పాటు కొనసాగనున్నారు. ఈ సందర్భంగా సంస్థ ఎండి, వీసీ సజ్జన్నార్ ఇతర ఉన్నతాధికారులు ఆయనకు శుభాకాంక్షలు తెలిపి సన్మానించారు. టీఎస్ఆర్టీసీ చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన అనంతరం ముత్తిరెడ్డి మాట్లాడుతూ అనుభవజ్ఞులైన ఎండీ సజ్జన్నార్ నేతృత్వంలో ఆర్టీసీ అన్ని రంగాలలో ముందుకు దూసుకుపోతున్నదని ఆన్నారు. తనపై నమ్మకంతో ప్రభుత్వం ఈ బాధ్యతను అప్పగించిందనీ, తన శక్తి మేరకు సంస్థ పురోభివృద్ధికి పాటుపడతానని స్పష్టం చేశారు. సంస్థ ఉద్యోగులలో తాను కూడా ఒకరిగా సమిష్టిగా పనిచేసి లాభాల బాటవైపునకు తీసుకెళ్లేందుకు కృషి చేస్తానని పేర్కొన్నారు. టీఎస్ ఆర్టీసీ చైర్మన్‌గా తనను నియమించినందుకు సీఎం కేసీఆర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంస్థ సీవోవో డా.రవీందర్, జాయింట్ డైరెక్టర్ డా.సంగ్రామ్ సింగ్, ఈడీలు మునిశేఖర్, కృష్ణకాంత్, పురుషోత్తం, వెంకటేశ్వర్లు, వినోద్‌తో పాటు యాదగిరిరెడ్డి కుటుంబసభ్యులు పాల్గొన్నారు. కాగా, త్వరలో ఎన్నికల కోడ్ రాబోతున్న తరుణంలో ఆదివారం ముత్తిరెడ్డి బాధ్యతలు స్వీకరించినట్లు తెలిసింది.

## వీర జవాన్‌కు కన్నీటి వీడ్కోలు

### సైనిక లాంఛనాలతో అంత్యక్రియలు

**హైదరాబాద్, అక్టోబరు 8, ప్రభాతవార్త :** సిక్కింలో మరణించిన నిజామాబాద్ జిల్లా బోధన్ మండలంలోని కుమ్మన్‌పల్లి ప్రాంతానికి చెందిన ఆర్మీ జవాన్ ప్రసాద్ అంత్యక్రియలు ఆదివారం సైనిక లాంఛనాలతో పూర్తయ్యాయి. వీర జవాన్‌కు ఆ ప్రాంత ప్రజలు కులమతాలకు అతీతంగా తరలివచ్చి కన్నీటి నివాళి అర్పించారు. అంత్యక్రియల నిమిత్తం వీర జవాన్ భౌతికకాయాన్ని తీసుకుని వస్తున్నారన్న సమాచారం అందడంతో గ్రామ ప్రజలు భారీ సంఖ్యలో తరలివచ్చారు. యువకులు త్రివర్ణ పతాకాన్ని చేత పట్టుకుని ఆచన్‌పల్లిలో భారీ బైక్‌ర్యాలీ చేపట్టారు.
వీర జవాన్ ప్రసాద్ అంత్యక్రియలు సైనిక లాంఛనాలతో ఆర్మీ అధికారులు నిర్వహించారు. జిల్లా కలెక్టర్ రాజీవ్‌గాంధీ హన్మంతు, పోలీస్ కమిషనర్ సత్యనారాయణ జవాన్ కుటుంబ సభ్యులను సందర్శించి ఓదార్చారు. ఈ సందర్భంగా ఆర్మీ అధికారులు సైనిక లాంఛనాలతో నివాళులు అర్పించి గాలిలోకి కాల్పులు జరిపి శ్రద్ధాంజలి ఘటించారు.

## లాడ్జిలో వ్యభిచారం.. వెబ్‌సైట్ ద్వారా సెక్స్‌వర్కర్ల సరఫరా

### ● గుట్టురట్టు చేసిన టాస్క్‌ఫోర్స్

**హైదరాబాద్, అక్టోబరు 8, ప్రభాతవార్త:** హైదరాబాద్ నగరంలో వ్యభిచార గృహాల నిర్వాహకులు తెలివిమీరారు. ఇప్పటి వరకు చాటుమాటుగా కొనసాగిన ఈ గోల్‌మా ల్ వ్యాపారాన్ని ప్రస్తుతం ఓపెన్ మార్కెట్‌గా మార్చడంతో పాటు విటులను ఆకర్షించేందుకు ఏకంగా వెబ్‌సైట్‌ను ప్రారంభించి అంతా ఆన్‌లైన్ సర్వీస్ చేయసాగారు. ఇం దుకు గానూ నాంపల్లిలో ఓ లాడ్జిలో రెండు గదులు అద్దెకు తీసుకుని ఈ దందాను సాగిస్తున్నారు. దీనిపై పక్కా సమాచారం అందుకున్న టాస్క్‌ఫోర్స్ పోలీసులు దాడిచే సి వ్యభిచార కూపం నిర్వాహకుడితో పాటు ఒక విటుడు మరో ఇద్దరు మహిళా సహాయకులను అరెస్టు చేశారు. ఇదే సమయంలో ఇద్దరు సెక్స్ వర్కర్లను కాపాడి హోం కు తరలించారు. దీనికి సంబంధించిన వివరాలను టాస్క్‌ఫోర్స్ డిసిపి రాధాకిషన్ రావు ఆదివారం మీడియాకు వెల్లడించారు. నాంపల్లిలోని నీలోఫర్ ఆసుపత్రి వద్ద గల హోటల్ మెరీడియన్ ఆర్చిడ్‌లో కొంతకాలంగా వ్యభిచారం కొనసాగుతోంది. ఈ హోటల్‌లో రెండు గదుల్లో ఈ బాగోతం జరుగుతోంది. కుత్బుల్లాపూర్‌లోని సలావుద్దీన్ ఖాన్ (29) అనే వ్యక్తి ఇక్కడ వ్యభిచార గృహాన్ని నిర్వహించసాగాడు.
తన దందా బాగా సాగేందుకు ఇతగాడు ఏకంగా ఎనీ టైం కార్ల్ గర్ల్స్ కం పేరిట ఓ వెబ్‌సైట్‌ను నిర్వహించసాగాడు. ఇందులో తనతో పరిచయం అయ్యే వారికి ఒక రాత్రికి మూడు వేల రూపాయల నుంచి నాలుగు వేల రూపాయల వరకు డబ్బులు తీసుకుని సెక్స్ వర్కర్లను పంపించే వాడు. కాగా దీనిపై పక్కా సమాచారం అందుకున్న సెంట్రల్ జోన్ టాస్క్‌ఫోర్స్ ఇన్‌స్పెక్టర్ రాజు నాయక్ నేతృత్వంలోని పోలీసు బృందం శనివారం రాత్రి దాడి చేసింది.
ఈ సందర్భంగా సలావుద్దీన్‌తో పాటు ఇర్ఫాన్ (25) అనే విటుడు (ఇతను మలక్‌పేట్ వాసి)లు వారికి సహాయంగా వున్న ఇద్దరు మహిళలు దొరికిపోయారు. ఇదే సమయంలో ఇద్దరు సెక్స్ వర్కర్లు పట్టుబడగా వారిని హోంకు తరలించారు. ఈ సందర్భంగా కండోంలతో పాటు 2200 రూపాయల నగదు, మూడు సెల్‌ఫోన్లు, ఒక ద్విచక్ర వాహనం లభించగా వాటిని జప్తు చేశారు. పట్టుబడ్డ నిందితులను తదుపరి విచారణ నిమిత్తం నాంపల్లి పోలీసులకు అప్పగించారు.

## ఉద్యోగులు, పెన్షనర్ల కోసం ఎంప్లాయిస్ హెల్త్‌కేర్ ట్రస్ట్ ఏర్పాటు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, అక్టోబరు 8:** రాష్ట్రంలోని ఉద్యోగులు,పెన్షనర్లకు ముఖ్యమంత్రి కెసిఆర్ తీపి కబురు అందించారు. ఉద్యోగులు,పెన్షనర్లకు నగదు రహిత,మరింత నాణ్యమైన చికిత్స అందించేందుకు ఎంప్లాయిస్ హెల్త్ స్కీమ్‌ను ప్రత్యేకంగా ఎంప్లాయి హెల్త్ కేర్ ట్రస్ట్(ఈహెచ్‌సిటి)మ ఏర్పాటు చేసి అమలు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు వైద్యారోగ్య శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ ట్రస్ట్ నిర్వహణకు సిఎస్ నేతృత్వంలో బోర్డు ఏర్పాటు చేయనఉన్నారు. ఈ బోర్డులో ఆర్థిక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి, వైద్యారోగ్య శాఖ, విద్యాశాఖ, జిఏడి శాఖల కార్యదర్శులు, హోం శాఖ ముఖ్యకార్యదర్శి, మెడికల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్, ఆరోగ్య శ్రీ ట్రస్ట్ సీఈవో సభ్యులుగా ఉంటారు. ఈహెచ్ఎస్ సీఈవో సభ్య కార్యదర్శిగా వ్యవహరిస్తారు. ఉద్యోగుల తరఫున ఆరుగురిని,పెన్షనర్ల తరఫున ఇద్దరిని ప్రభుత్వం నామినేట్ చేస్తుంది. ఉద్యోగులు,పెన్షనర్లు తమ కాంట్రుబ్యూషన్‌గా ట్రస్ట్‌కు ప్రతి నెల నిర్దేశిత మొత్తాన్ని జమ చేస్తారు. ఈ మొత్తం ప్రతి నెలవారి వేతనం నుంచి ఆటోమెటిక్‌గా ట్రస్ట్‌కు బదిలీ అవుతుంది. ప్రభుత్వం నుంచి అంతే మొత్తం మ్యాచింగ్ గ్రాంట్‌గా ప్రతి నెల జమ చేస్తుంది. పథకం అమలుకు సంబంధించిన విధి విధానాలను ప్రత్యేకంగా విడుదల చేస్తారు.

### మంత్రి హరీశ్‌రావు హర్షం

ఉద్యోగులు,పెన్షనర్లకు నూతన ఎంప్లాయిస్ హెల్త్ స్కీమ్ అమలు చేయాలని సిఎం కెసిఆర్ నిర్ణయించడంపై ఆర్థిక,వైద్యారోగ్య శాఖల మంత్రి హరీశ్‌రావు హర్షం వ్యక్తం చేశారు. ప్రత్యేకంగా ట్రస్ట్ ఏర్పాటు చేయడంపై సిఎం కెసిఆర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఉద్యోగులు,పెన్షనర్ల సంక్షేమానికి కట్టుబడి ఉన్నామని, తమది ఎంప్లాయి ఫ్రెండ్లీ ప్రభుత్వమని సిఎం కెసిఆర్ నిరూపించారని స్పష్టం చేశారు.

## బండారు వ్యాఖ్యలపై సుప్రీంకోర్టుకు వెళ్తా

### ఎపి మంత్రి ఆర్కే రోజా



**విజయవాడ,అక్టోబరు8,ప్రభాతవార్తప్రతినిధి:** తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు బండారు సత్యనారా యణ మూర్తి వ్యాఖ్యలపై సుప్రీం కోర్టును ఆశ్ర యిస్తానని,న్యాయపరంగా పోరాడాతనని మంత్రి ఆర్కే రోజా తెలిపారు. తనపై అత్యంత లజ్జకరంగా, సిగ్గులేకుండా కువిమర్శలు చేసిన బండారు వంటి చీడపురుగులను ఏరిపారేయలంటూ ఆగ్రహం వ్యక్తం చేసారు. తనపై బండారు చేసి వ్యాఖ్యలను రాజకీయాలకతీతంగా ఖండించిన మహిళలకు, వివిధ పార్టీ మహిళా నేతలకు ఆమె కృతజ్ఞతలు తెలిపారు.మహిళలను కించపరిస్తే చరిత్రహీనులుగా మిగిలిపోతారన్నారు. చంద్రబాబు జైలుకెళ్లడంతో టిడిపినేతలకు పిచ్చెక్కిందన్నారు.చంద్రబాబు తప్పు చేయకుంటే ఎందుకు బయటకు రాలేకపోతున్నారన్నారు. టిడపిపి ఫెయిల్యూర్‌ను డైవర్ట్ చేయ డానికి నన్ను టార్గెట్ చేసారన్నారు. టిడిపి, జన సేనకు దిగజారుడు రాజకీయాలే తెలుసునన్నారు. అడ్డగోలు వాగుళ్లతో టిడిపి నేతలు ప్రజాదరణ పొందలేరన్నారు. చంద్రబాబుపై సిఐడి పక్కా ఆధారాలతో కేసు నమోదుచేసిందన్నారు. చంద్రబాబుపై నేరాభియోగానికి సంబంధించి ఆధారాలను గమనించిన తరువాత కోర్టు న్యాయపరిధిలో వ్యవహరించిందన్నారు. ఇందుకు ప్రభుత్వం ఎలా బాధ్యత వహిస్తుందన్నారు.

## బోర్లాగ్ అంతర్జాతీయ సదస్సుకు మంత్రులు

**హైదరాబాద్, అక్టోబరు 8, ప్రభాతవార్త:** బోర్లాగ్ అంతర్జాతీయ సదస్సుకు మంత్రులు కల్వకుంట్ల తారకరామారావు, ఎస్ నిరంజన్‌రెడ్డిలు హాజరు కానున్నారు. ఈ నెల 24 నుండి 26 వరకూ అమెరికాలోని అయోవా రాష్ట్రంలో ఈ బోర్లాగ్ సదస్సు జరుగనుంది. ఈ మేరకు అనుమతిస్తూ ఆదివారం తెలంగాణ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. తెలంగాణ వ్యవసాయ రంగ ప్రగతిపై ప్రస్తానంపై ప్రసంగించాలని కేటీఆర్‌ను వరల్డ్ ఫుడ్ ప్రైజ్ ఫౌండేషన్ అధ్యక్షుడు టెర్రీ బ్రాన్‌స్టాడ్ ఆహ్వానించారు. 1ప్రపంచ వ్యవసాయ రంగంలో ఆహార భద్రత సవాళ్లపై ఈ సమావేశాల్లో జరిగే చర్చల్లో 1,200 మంది హాజరుకానున్నారు.

## బిసి గురుకులాల్లో చేపల కూర

**హైదరాబాద్, అక్టోబరు 8, ప్రభాతవార్త:** తెలంగాణలోని వెనుకబడిన తరగతుల గురుకుల పాఠశాలల్లో విద్యార్థులకు చేపల కూర పెట్టాలని రాష్ట్ర సర్కార్ నిర్ణయించింది. దసరా తర్వాత బిసి గురుకులాల్లోని విద్యార్థులకు భోజనంలో ఫిష్ ఫెడరేషన్ ద్వారా చేపల కూర అందించనుంది. ప్రస్తుతానికి ఈ పథకాన్ని ప్రయోగాత్మకంగా చేపట్టాలని భావిస్తోంది. ఇందుకు గాను రాష్ట్రంలోని ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో పైలెట్ ప్రాజెక్టుగా అమలు చేసేందుకు ఫిష్ ఫెడరేషన్ ఏర్పాట్లు చేస్తోంది. ఒక్కో విద్యార్థికి 150 గ్రాముల చొప్పున ప్రతీ బుధవారం 15 వేల మందికి ఈ చేపల కూరను అందించనుంది. ఇందుకు అనుగుణంగా గురుకుల పాఠశాలల్లోని వంటలు చేసే వారికి చేపల కూర వండటంపై ఒక రోజు శిక్షణ కూడా ఇవ్వనున్నట్లు మత్స్య శాఖ అధికారులు చెబుతున్నారు.



పట్టువస్త్రాలను తీసుకువస్తున్న దుర్గామల్లేశ్వరస్వామి దేవస్థానం అధికారులు

## ఘనంగా ముగిసిన కాణిపాకం బ్రహ్మోత్సవాలు

**కాణిపాకం, అక్టోబరు 8 ప్రభాతవార్త:** కాణిపాకం శ్రీవరసిద్ధి వినాయకస్వామి దేవస్థానంలో 21 రోజులు పాటు జరిగిన స్వామివారి వార్షిక బ్రహ్మోత్సవాలు ఆదివారం రాత్రి జరిగిన తెప్పోత్సవంతో ఘనంగా ముగిశాయి. ఆలయంలో గత నెల 18 నుండి ప్రారంభమైన ఉత్సవాలు ఆదివారం నాటితో ముగిశాయి. ఈమేరకు ఈనెల 19న ధ్వజారోహణం, హంసవాహనసేవతో ప్రారంభమైన నవరాత్రి బ్రహ్మోత్సవాలు 27న జరిగిన ధ్వజావరోహణం, వడాయత్తుఉత్సవం, ఏకాంతసేవతో ముగిశాయి. అదేవిధంగా 28న అధికార నందివాహనసేవతో ప్రారంభమైన ప్రత్యేక ఉత్సవాలు ఆదివారం రాత్రి జరిగిన తెప్పోత్స వంతో ఘనంగా ముగిశాయి. ఈఉత్సవాలను 21 రోజులుపాటు అత్యంత వైభవోపేతంగా నిర్వహిం చడంలో ఆలయ అధికారులు సఫలీకృతులయ్యారు. గతంలో ఎన్నడూ లేని విధంగా ఉభయదారులు పోటీలుపడి ఉత్సవాలను నిర్వహించడంతో వైవిధ్యభరితంగా ఉత్సవాలు సాగాయి. అలాగే ఉత్సవాల సందర్భంగా స్థానిక ఆస్థాన మండపంలో సంప్రదాయమైన రీతిలో సాంస్కృతిక కార్యక్రమా లను నిర్వహించి ఆహుతులను రంజింపజేశారు. రాష్ట్రంలోని ప్రముఖ కళాకారులచే వివిధరకాల సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు. ఉత్స వాల సందర్భంగా ప్రతిరోజూ కాణిపాకం సందర్శ నార్థం వచ్చే భక్తులకు 21 రోజులుపాటు దేవస్థానం ఆధ్వర్యంలోని నితాన్నదాన పథకం ఉచితభోజన వసతి కల్పించారు. ఈకార్యక్రమానికి భక్తులనుండి అనూహ్య స్పందన లభించింది. ఇదిలావుండగా ఉత్సవాలను ప్రశాంతంగా నిర్వహించడంలో పోలీసులు కీలకపాత్ర పోషించారు. చితూరు డీఎస్పీ శ్రీనివాసమూర్తి, చిత్తూరు రూరల్ వెస్ట్ సీఐ రవి శంకర్‌రెడ్డిల ఆధ్వర్యంలో పోలీసులు భారీబందో బస్తు ఏర్పాటు చేశారు.ముందస్తు ప్రణాళికలతో చిన్న చిన్న అవాంచనీయ సంఘటనలు సైతం కూడా జరుగకుండా పోలీసులు చర్యలు తీసుకోవడంతో ఉత్సవాలు ప్రశాంతంగా ముగిశాయి.

# రాష్ట్ర వ్యయం రూ.95 వేల కోట్లు

- రూ.99 వేల కోట్ల ఆదాయం
- పన్నుల ద్వారా రూ.55 వేల కోట్లు
- కేంద్ర పన్నుల్లో వాటాగా రూ.5,064 కోట్లు

**హైదరాబాద్, అక్టోబరు 8, ప్రభాతవార్త:** ప్రస్తుత 2023-24 ఆర్థిక సంవత్సరంలో మొదటి ఐదు నెలల్లో తెలంగాణ ప్రభుత్వానికి దాదాపు లక్ష కోట్ల రూపాయల మేర రెవెన్యూ సమకూరింది. అగస్టు నెలాఖరు వరకూ అన్ని విధాలుగాను 99,104 కోట్ల రూపాయల చొప్పున ఆదాయం వచ్చింది. వార్షిక అంచనా బడ్జెట్‌లో మొత్తం రెవెన్యూ 2,59,861 కోట్ల రూపాయలుగా పేర్కొనగా, ఇందులో తొలి ఐదు నెలల్లో వచ్చింది 38 శాతంగా ఉంది. అలాగే అగస్టు నెలాఖరు వరకూ రాష్ట్ర సర్కార్ 95 వేల కోట్ల రూపాయల మేర ఖర్చు చేసింది. వార్షిక బడ్జెట్ 2,49,209 కోట్ల రూపాయలుగా అంచనా వేయగా, అందులో ఐదు నెలల్లో ఖర్చు చేసిన వ్యయం 38 శాతంగా నమోదైంది. ఈ మేరకు వీటికి సంబంధించి శనివారం ప్రభుత్వానికి నివేదిక అందింది. రాష్ట్ర ఖజానాకు చేరిన రెవెన్యూ ఆదాయంలో పన్నుల ద్వారా 55 వేల కోట్ల రూపాయలకు పైగా ఉండగా, బడ్జెట్ అంచనాల్లో ఇది 36 శాతం పైగా నమోదైంది. 2023-24 ఆర్థిక సంవత్సరంలో ఈ ఐదు నెలల్లో కెల్లా అగస్టులోనే అత్యధికంగా 12,729 కోట్ల రూపాయలు పన్నుల ద్వారా సమకూరాయి. పన్నేతర ఆదాయం ద్వారా 14 వేల కోట్ల రూపాయలకు పైగా సమకూరింది. జీఎస్టీ కింద 18,754 కోట్ల రూపాయలు, అమ్మకం పన్ను ద్వారా 12,386 కోట్ల రూపాయలు, ఎక్సైజ్ పన్నుల రూపంలో 10,149 కోట్ల రూపాయలు వచ్చాయి. మరోపక్క కేంద్ర పన్నుల్లో రాష్ట్ర వాటాగా 5,064 కోట్ల రూపాయలు, ఇతర పన్నుల రూపంలో మరో 3,234 కోట్ల రూపాయలు వచ్చాయి. ఇక పన్నేతర ఆదాయం అగస్టు నెలలోనే భారీగా వచ్చింది. ఏప్రిల్ నుండి జూలై నెల వరకూ 1,815 కోట్ల రూపాయలు పన్నేతర ఆదాయం రాగా, ఒక్క అగస్టు నెలలోనే 12,666 కోట్ల రూపాయలు సమకూరాయి. ప్రధానంగా హైదరాబాద్ ఓఆర్ఆర్ లీజు, మద్యం దరఖాస్తులు, భూముల అమ్మకానికి సంబంధించిన నిధులు రావడంతో పన్నేతర ఆదాయం అగస్టు నెలలో భారీగా వచ్చింది. కాగా కేంద్ర ప్రభుత్వం నుండి గ్రాంట్ల రూపంలో ఐదు నెలల్లోనూ 3,009 కోట్ల రూపాయలు వచ్చాయి. 2023-24 వార్షిక అంచనా బడ్జెట్‌లో కేంద్రం నుండి గ్రాంట్లు కింద 41,259 కోట్ల రూపాయలు వస్తాయని పేర్కొనగా, అగస్టు నెల వరకూ వచ్చిన గ్రాంట్ల మొత్తం 7 శాతంగా ఉంది. రుణాల కింద ఇదే కాలానికి 26,158 కోట్ల రూపాయలు మేర తీసుకుంది. ఇక వ్యయం విషయానికి వస్తే 95,081 కోట్ల రూపాయలు చేసింది. ఇదులో రెవెన్యూ వ్యయం 76,648 కోట్ల రూపాయలు కాగా, మూలధన వ్యయం 18,432 కోట్ల రూపాయలుగా ఉంది. వ్యయంలో సాధారణ రంగంపై 21,836 కోట్ల రూపాయలు, సామాజిక రంగంపై 29,274 కోట్ల రూపాయలు, ఆర్థిక రంగంపై 43,970 కోట్ల రూపాయలు ఖర్చు చేసింది. వీటిలో వేతనాల కోసం 16,937 కోట్ల రూపాయలు, పెన్షన్ల కోసం 6,973 కోట్ల రూపాయలు, రాయితీల కింద 4,014 కోటన రూపాయలు, తెచ్చిన అప్పులకు సంబంధించిన వడ్డీల కింద 8,851 కోట్ల రూపాయలు వ్యయం చేసింది.

## యాదాద్రి పవర్‌స్టేషన్ అనుమతిపై జాప్యం

### ఇప్పటికే రూ.21,837 కోట్ల ఖర్చు

**హైదరాబాద్, అక్టోబరు 8, ప్రభాతవార్త:** యాదాద్రి థర్మల్ పవర్ స్టేషన్ ప్రారంభించేందుకు అవసరమైన అనుమతిని ఇవ్వడంలో కేంద్రం తీవ్ర జాప్యం చేస్తోంది. థర్మల్ పవర్ స్టేషన్ ప్రారంభించడానికి కేంద్ర అటవీ, పర్యావరణ మంత్రిత్వ శాఖకు లేఖలు రాసినప్పటికీ అక్కడ నుండి ఎటువంటి స్పందన లేదని తెలంగాణ విద్యుత్ ఉత్పత్తి సంస్థ జెన్‌కో అధికారుల చెబుతున్నారు. జెన్‌కో 5/800 మెగావాట్ల థర్మల్ పవర్ స్టేషన్ నిర్మాణం పనులను 2017 జూలై నుండి ప్రారంభించింది. ఇప్పటికే 73 శాతం పనులు పూర్తయ్యాయి. మొత్తం ప్రాజెక్టు నిర్మాణ వ్యయం 29,965.48 కోట్ల రూపాయలు కాగా, ఇప్పటికే 21,837.02 కోట్ల రూపాయల విలువైన పనులు జరిగాయి. వాస్తవానికి 2017 జూన్ నెలలో యాదాద్రి థర్మల్ పర్ స్టేషన్‌కు కేంద్ర పర్యావరణ, అటవీ, వాతావరణ మార్పు మంత్రత్వ శాఖ పర్యావరణ అనుమతిని ఇచ్చింది. అయితే ప్రాజెక్టును ఉల్లంఘించి నిర్మిస్తున్నారని ఆరోపిస్తూ కన్జర్వేషన్ యాక్షన్ ట్రస్ట్ (ముంబై), సమత (విశాఖపట్నం) అనే రెండు స్వచ్ఛంద సంస్థలు చేసిన ఫిర్యాదుల మేరకు నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ (ఎన్‌జిటి) దక్షిణ మండల బెంచ్ గత ఏడాది సెప్టెంబరు 30న పర్యావరణ అనుమతిని సస్పెండ్ చేసింది. అయితే జెన్‌కో నిర్మాణాన్ని కొనసాగించేందుకు ట్రిబ్యునల్ అనుమతించగా, ట్రయల్ రన్ చేపట్టకుండా అడ్డుకుంది. ఇందుకు ఎన్‌జిటి అడిగిన అధ్యయనాలు నిర్వహించి నివేదికను కేంద్రానికి సమర్పించింది. అనుమతి మంజూరు చేయడానికి గాను నివేదిక అంశాలను పరిగణలోకి తీసుకుని 9 నెలలోగా ప్రాజెక్టు ప్రారంభించేందుకు అనుమతి ఇవ్వాల్సి సుండగా, ఈ గడువు ఈ ఏడాది జూన్‌తో ముగిసినప్పటికీ పర్యావరణ, అటవీ మంత్రిత్వ శాఖ ఇప్పటి వరకూ ఆ దిశగా చర్యలు తీసుకోలేదని జెన్‌కో అధికారులు అంటున్నారు.

## కెసిఆర్ ది వందేళ్ల ముందుచూపు

### హైదరాబాద్ నగరాభివృద్ధికి కారణం

### అదే: మంత్రి కెటిఆర్ ట్వీట్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, అక్టోబరు 8:** నాలుగు వందల ఏళ్ల చరిత్ర కలిగిన హైదరాబాద్ ముఖ్యమంత్రి కెసిఆర్ వల్లే విశ్వనగరంగా రూపాంతరం చెందిందని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కల్వకుంట్ల తారక రమారావు తెలిపారు. కెసిఆర్ ది వందేళ్ల ముందు చూపు అని, ఆయన తీసుకున్న విప్లవాత్మకమైన నిర్ణయాలు హైదరాబాద్ నగర గతిని మార్చివేశాయని వివరించారు. ట్విట్టర్ ఎక్స్ వేదికగా స్పందించారు. మెట్రో రైలు, రహదారి వ్యవస్థలో మార్పులు, పారిశ్రామిక విధానం, మౌలిక సదుపాయాల కల్పన,హరితహారం, ఆవిష్కరణలకు ప్రోత్సాహం అందించే వాతావరణం వంటి అంశాలతో హైదరాబాద్ నగరం తెలంగాణ హృదయ స్పందనగా మారిందని కెటిఆర్ పేర్కొన్నారు. గతంలో లేని అభివృద్ధి ఇప్పుడు హైదరాబాద్ నగరంలో కనిపిస్తోందని, గత తొమ్మిదేళ్లలో దేశంలో మరే నగరం ఇంత అభివృద్ధిని సాధించలేకపోయిందని వివరించారు.



బిఆర్ఎస్ ప్రభుత్వం అనుసరిస్తున్న సమగ్ర అభివృద్ధి వ్యూహమే అందుకు కారణమని, ముమ్ముందు ఇంకా అభివృద్ధిని చూపిస్తామని స్పష్టం చేశారు. ఇదే మన తెలంగాణ... కెసిఆర్ మన నాయకుడు అంటూ కెటిఆర్ నినదించారు. ఈ మేరకు హైదరాబాద్ అభివృద్ధికి సంబంధించి పలు ఫోటోలను కూడా పోస్ట్ చేశారు.

## సింగరేణిలో ముగిసిన నామినేషన్లు

### ఉపసంహారణకు 9 వరకూ గడువు

### ఇప్పటికీ ఓటర్ల జాబితా విడుదల చేయని యాజమాన్యం

**హైదరాబాద్, అక్టోబరు 8, ప్రభాతవార్త:** సింగరేణి గుర్తింపు సంఘం ఎన్నికల నామినేషన్ల గడువు ముగిసింది. గుర్తింపు సంఘం ఎన్నికల కోసం హైదరాబాద్‌లోని సెంట్రల్ డిప్యూటీ లేబర్ కమిషనర్ కార్యాలయంలో రెండు రోజుల పాటు నామినేషన్లను స్వీకరించారు. సింగరేణి గుర్తింపు సంఘం కోసం గట్టి పోటీ ఎదురవుతున్న నేపథ్యంలో మొత్తం 14 కార్మిక సంఘాలు నామినేషన్లు వేశాయి. మరోపక్క నామినేష్ల ఉపసంహారణకు ఈ నెల 9వ తేదీ వరకూ గడువు ఇచ్చారు. ఈ నెల 10వ తేదీన ఉపసంహారణ అనంతరం ఎన్నికల బరిలో ఉన్న కార్మిక సంఘాలకు గుర్తులను కేటాయించనున్నారు. ఈ నెల 28వ తేదీన ఎన్నికలు జరగనున్నాయి. అయితే ఎన్నికల నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ పూర్తి అయినా ఇంత వరకూ ఓటర్ల జాబితాను సింగరేణి యాజమాన్యం విడుదల చేయలేదు. ఈ నేపథ్యంలో నామినేషన్లను ఉపసంహారించుకునేలా చేసేందుకు పలువురు ప్రజాప్రతినిధులు, వివిధ పార్టీల నేతలు రంగంలోకి దిగారు. పోటీ నుండి ఉపసంహారించుకునేలా వివిధ కార్మిక సంఘాలతో చర్చలు జరుపుతున్నట్లు సమాచారం. మరికొందరు అయితే నామినేషన్లను ఉపసంహారించుకోవాలని కొన్ని కార్మిక సంఘాలపై వత్తిడి తెస్తున్నట్లు సమాచారం. కాగా గుర్తింపు సంఘం ఎన్నికలను వాయిదా వేయాలంటూ సింగరేణి యాజమాన్యం హైకోర్టులో పిటీషన్ దాఖలు చేసింది. దీనిపై ఈ నెల 11వ తేదీన తీర్పు రానుంది. దీనికి తగినట్లుగా గుర్తింపు సంఘం ఎన్నికలకు సింగరేణ యాజమాన్యం సహకరించడం లేదని కేంద్ర కార్మిక శాఖ శనివారం హైకోర్టులో మరో పిటీషన్ వేసింది. ఇంత వరకూ తుది వాటర్ల జాబితాను విడుదల చేయకుండా సింగరేణి యాజమాన్యం సహాయ నిరాకరణ చేస్తోందని కోర్టు దృష్టికి తీసుకువచ్చింది. దీనిపై ఈ నెల 11కు ధర్మాసనం వాయిదా వేసింది.

## నాలుగు రకాల పురుగుమందుల వాడకంపై నిషేధం

### మరికొన్ని మందులను కొన్ని పంటలకు వాడొద్దన్న కేంద్రం

**హైదరాబాద్, అక్టోబరు 8, ప్రభాతవార్త:** క్రిమిసంహారక పురుగుమందుల విషయంలో కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. నాలుగు పురుగు మందు వాడకంపై నిషేధం విధించింది. డైకోపాల్, డైనోక్యాప్, మేతోమిల్, మోనోక్రోటోఫాస్‌ల వినియోగాన్ని పూర్తిగా నిషేధిస్తూ శనివారం నోటిఫికేషన్ విడుదల చేసింది. ఈ జాతిలో తొలి మూడు మందులకు ఇచ్చిన రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్లు, విక్రయాలు, పంపిణీని పూర్తిగా రద్దు చేస్తున్నట్లు ప్రకటించింది. అంతేకాకుండా మోనోక్రోటోఫాస్ మందు తయారీకి ఇక నుండి కొత్తగా ఎటువంటి రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్లు జారీ చేయబోమని స్పష్టం చేసింది. మరోపక్క మరి కొన్ని పురుగు మందులను కూరగాయలు, పండ్ల తోటలకు వినియోగించ వద్దని హెచ్చరించింది. మలాథియాన్ పురుగు ముందును జొన్నలు, శనగ, సోయాబీన్, ఆముదం, పొద్దుతిరుగుడు, బెండ, వంకాయ, క్యాలీఫ్లవర్, ముల్లంగి, యాపిల్, మామిడి, ద్రాక్ష, టమాటాలకు, క్వినాల్ ఫాస్ పురుగు మందున జూట్, యాలకులు, జొన్నక, మ్యాన్ కోజెబ్ పురుగు మందును జొన్న, జామ, టాపియోకాకు, ఆక్సీ ఫోర్ ఫెన్ పురుగు మందును వేరుశెనగ, బంగాళా దుంపలకు, డైమిథోయేట్ పురుగు మందును పండ్లు, కూరగాయలకు, క్లోరీఫైరీఫాస్ పురుగు మందును రేగు, నిమ్మ, పొగాకు, బత్తాయి పంటలకు వినియోగించ వద్దని కేంద్రం హెచ్చరించింది.

## క్రిమిసంహారకాలపై కేంద్రం బ్యాన్

**హైదరాబాద్, అక్టోబరు 8, ప్రభాతవార్త:** క్రిమిసంహారక పురుగు మందుల విషయంలో కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. నాలుగు పురుగు మందు వాడకంపై నిషేధం విధించింది. డైకోపాల్, డైనోక్యాప్, మేతోమిల్, మోనోక్రోటోఫాస్‌ల వినియోగాన్ని పూర్తిగా నిషేధిస్తూ శనివారం నోటిఫికేషన్ విడుదల చేసింది. ఈ జాతిలో తొలి మూడు మందులకు ఇచ్చిన రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్లు, విక్రయాలు, పంపిణీని పూర్తిగా రద్దు చేస్తున్నట్లు ప్రకటించింది. అంతేకాకుండా మోనోక్రోటోఫాస్ మందు తయారీకి ఇక నుండి కొత్తగా ఎటువంటి రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్లు జారీ చేయబోమని స్పష్టం చేసింది. మరోపక్క మరి కొన్ని పురుగు మందులను కూరగాయలు, పండ్ల తోటలకు వినియోగించ వద్దని హెచ్చరించింది. మలాథియాన్ పురుగు ముందును జొన్నలు, శనగ, సోయాబీన్, ఆముదం, పొద్దుతిరుగుడు, బెండ, వంకాయ, క్యాలీఫ్లవర్, ముల్లంగి, యాపిల్, మామిడి, ద్రాక్ష, టమాటాలకు, క్వినాల్ ఫాస్ పురుగు మందున జూట్, యాలకులు, జొన్న, మ్యాన్ కోజెబ్ పురుగు మందును జొన్న, జామ, టాపియోకాకు, ఆక్సీ ఫోర్ ఫెన్ పురుగు మందును వేరుశెనగ, బంగాళాదుంపలకు, డైమిథోయేట్ పురుగు మందును పండ్లు, కూరగాయలకు, క్లోరీఫైరీఫాస్ పురుగుమందును రేగు, నిమ్మ, పొగాకు, బత్తాయి పంటలకు వినియోగించ వద్దని కేంద్రం హెచ్చరించింది.

## అమావాస్య తర్వాత బిజెపి తొలి జాబితా ఖరారు?

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, అక్టోబరు 8:** తెలంగాణలో అసెంబ్లీ ఎన్నికల నగరా మోగనుండటంతో అభ్యర్థుల ఎంపికపై బిజెపి ప్రత్యేక దృష్టి పెట్టింది. ఏకాభిప్రాయం కుదిరిన 40 మందితో కూడిన జాబితాను ఇప్పటికే రాష్ట్ర నాయకత్వం అధిష్ఠానానికి పంపినట్లు సమాచారం. ఆ జాబితాను జాతీయ నాయకత్వం పరిశీలించిన తర్వాత స్వల్ప మార్పులతో... అమవాస్య తర్వాత ఈనెల 15 లేదా 16న 38 మందితో కూడిన అభ్యర్థుల తొలి జాబితాను విడుదల చేయనున్నట్లు తెలుస్తోంది. మూడు జాబితాల్లో 119 మంది అభ్యర్థులను ప్రకటించనున్నట్లు బిజెపి వర్గాలు తెలిపాయి. ఏకాభిప్రాయం కుదరని మిగితా స్థానాల అభ్యర్థుల ఎంపికు సంబంధించిన కసరత్తును ముమ్మరం చేసింది. అయితే బిజెపి ప్రకటించే 38 మందితో కూడిన తొలి జాబితాలో వీరి పేర్లు ఉన్నాయని విస్తృత ప్రచారం జరుగుతోంది. దీనిపై బిజెపి మాత్రం ఇప్పటి వరకు ఎలాంటి అధికారిక ప్రకటన చేయలేదు. అంబర్‌పేట-కిషన్‌రెడ్డి, ముషీరాబాద్-బండారు విజయలక్ష్మీ, సనత్‌నగర్-మర్రి శశిధర్‌రెడ్డి, ఉప్పల్-ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్, మల్కాజిగిరి- రాంచందర్‌రావు, ఖైరతాబాద్-చింతల రామచంద్రారెడ్డి, గోషామహల్-విక్రమ్‌గౌడ్, మహేశ్వరం- శ్రీరాములు యాదవ్, కల్వకుర్తి-తల్లోజు ఆచారి, గద్వాల-డికె అరుణ, మహబూబ్‌నగర్- జితేందర్‌రెడ్డి, తాండూరు-కొండా విశ్వేశ్వర్‌రెడ్డి, ఇబ్రహీంపట్నం-బూర నర్సయ్యగౌడ్, కుత్బుల్లాపూర్-కూన శ్రీశైలంగౌడ్, భువనగిరి-గూడూరు నారాయణరెడ్డి, ఆలేరు-కాసం వెంకటేశ్వర్లు,హుజురాబాద్-ఈటల రాజేందర్, కరీంనగర్-బండి సంజయ్, చొప్పదండి-బోడిగే శోభ, వరంగల్ తూర్పు-ఎర్రబెల్లి ప్రదీప్‌రావు, భూపాలపల్లి-చందుపట్ల కీర్తిరెడ్డి, వేములవాడ-చెన్నమనేని వికాస్‌రావు, ఆదిలాబాద్-పాయల్ శంకర్, బోథ్-సోయం బాపూరావు, ఆర్మూర్-ధర్మపురి అర్వింద్, మునుగోడు-కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి, సూర్యాపేట-సంకినేని వెంకటేశ్వర్లు, పరకాల-గుజ్జుల ప్రేమేందర్‌రెడ్డి, దుబ్బాక-రఘునందన్‌రావు, వర్ధన్నపేట-కొండేటి శ్రీధర్, మహబూబాబాద్-హుస్సేన్ నాయక్, సికింద్రాబాద్-బండ కార్తీకరెడ్డి, నర్సంపేట-రేవూరి ప్రకాశ్‌రెడ్డి, నిర్మల్-మహేశ్వర్‌రెడ్డి, వరంగల్ పశ్చిమ-ఏనుగుల రాకేశ్‌రెడ్డి, స్టేషన్‌ఘన్‌పూర్-విజయరామారావు, రాజేంద్ర నగర్-తోకల శ్రీనివాస్‌రెడ్డి పేర్లు తొలి జాబితాలో ఉన్నట్లు సమాచారం.

## టిక్కెట్లు రాని సిట్టింగ్‌లు పార్టీ గెలుపునకు సహకరించరా?

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, అక్టోబరు 8:** బిఆర్ఎస్‌లో టిక్కెట్లు కోల్పోయిన పలువురు సిట్టింగ్ ఎమ్మెల్యేలు తీవ్ర అసంతృప్తులు ఏదో రూపంలో వెల్లడిస్తూనే ఉన్నారు. ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు రంగంలోకి దిగి వారిని బుజ్జగించి నామినేటెడ్ పదవులు ఇచ్చినప్పటికీ వారిలో ఇంకా మార్పు రావట్లేదు. వారు అక్కడ హాట్ కామెంట్స్ చేస్తూనే ఉన్నారు. అధికారికంగా ప్రకటితులైన అభ్యర్థుల గెలుపు కోసం మనసు పెట్టి పనిచేసేలా లేరు. పార్టీ గెలుపునకు వారు సహకరించరా? అనే అనుమానాలు కలుగుతున్నాయి.

ఇంతకాలం నియోజకవర్గంలో ప్రజలతో మమేకంగా ఉండి విజయాలు సాధించి ఇప్పుడు ఏకంగా పార్టీ నుంచి టిక్కెట్ దక్కకపోవడంతో వారు ఆందోళన చెందుతున్నారు. అధికారిక అభ్యర్థుల ముందే సిట్టింగ్‌లు పరోక్షంగా అధిష్ఠానం ఆదేశాలు పాటించేది లేదన్న సంకేతాలు ఇస్తున్నారు. వేములవాడ ఎమ్మెల్యే చెన్నమనేని రమేశ్‌బాబు మరోసారి హాట్ కామెంట్స్ చేశారు. వేములవాడ అర్బన్ మండలం అనుపురంలో వేములవాడ బిఆర్ఎస్ అభ్యర్థి చల్మెడ లక్ష్మీ నరసింహారావుతో కలిసి గ్రామపంచాయతీ భవన ప్రారంభోత్సవంలో మిడ్ మానేరు ముంపు గ్రామాలను ఉద్దేశించి తన మనసులో మాటలన్నీ వెళ్లగక్కారు. మిడ్ మానేరు ప్రాజెక్టు ముంపు గ్రామాల సమస్యలు పరిష్కారం కాకుంటే తానే తిరగబడి పోరాటం చేస్తానంటూ తనదైన ధిక్కార స్వరాన్ని వినిపించిన చెన్నమనేని ముంపు గ్రామాలు సిరిసిల్ల నియోజకవర్గంలో ఉండి ఉంటే ఎప్పుడో సమస్యలు పరిష్కారం అయ్యేవన్నారు. ఆ విషయాన్ని సూటిగా కెటిఆర్‌తో కూడా ప్రస్తావించినట్లు చెప్పారు. అసెంబ్లీలో ముంపు గ్రామాల సమస్యలపై అధికార పక్షంలాగా

### చెన్నమనేని రమేశ్, తాటికొండ రాజయ్య హాట్ కామెంట్స్

కాకుండా... ఓ ప్రతిపక్ష నేతగా పోరాటం చేశానన్న చెన్నమనేని రమేశ్‌బాబు... తాను మంత్రినైనా బాగుండేదేమో, ముంపు గ్రామాల సమస్యలు పరిష్కారం సులభమయ్యేదే మోనన్నారు. మిడ్ మానేరు ముంపు గ్రామాల సమస్యలపై నేను ప్రశ్నించానన్న విషయాలు ప్రజలకు తెలియాల్సిన అవసరం ఉంది కాబట్టే చెబుతున్నాన్న చెన్నమనేని, ముంపు గ్రామాల సమస్యల పరిష్కారం కోసం ఎక్కని గడప,దిగని గడప లేదన్నారు. కాళ్లు పట్టుకోవడం తప్ప అన్నీ చేశానని, చెన్నమనేని రాజేశ్వరరావు కుమారిడిని కాబట్టి ఆత్మగౌరవం ఉంది కాబట్టి, ఆ పని చేయలేక పోయానన్నారు.

స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య మరోసారి కీలక వ్యాఖ్యలు చేశారు. కేశవనగర్ గ్రామ పంచాయతీ భవనం ప్రారంభోత్సవంలో తాటికొండ రాజయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాజయ్య మీడియాతో మాట్లాడుతూ రాజకీయ పరిస్థితులు చూస్తే నేను నియోజకవర్గానికి రావాల్సిన అవకాశం లేదన్నారు. నియోజకవర్గంలో కష్టమైన పరిస్థితులు నడుస్తున్నాయని, డప్పు కొట్టాలన్నా, ఫ్లెక్సీలు కట్టాలన్నా కావట్లేదన్నారు. జనవరి 17 వరకు నేనే ఎమ్మెల్యేనని, స్టేషన్‌ఘన్‌పూర్‌కు నేనే సుప్రీం అని తాటికొండయ్య వ్యాఖ్యానిం చారు. గత కొన్ని రోజులుగా స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గంలో కడియం శ్రీహరికి రాజయ్యకు కోల్డ్‌వార్ జరుగుతోంది. ఈ స్టేషన్‌ఘన్‌పూర్ నుంచి తాటికొండ రాజయ్య కాకుండా ఈసారి కడియం శ్రీహరి బిఆర్ఎస్ నుంచి బరిలో దిగుతు న్నారు. ఈ మేరకు ఆయన పేరును అధిష్ఠానం ఖరారు చేసింది కూడా. ఈ క్రమంలోనే అసంతృప్తితో ఉన్న తాటికొండ రాజయ్యకు తెలంగాణ రైతుబంధు ఛైర్మన్ పదవిని కట్టబెట్టింది. దీంతో స్టేషన్‌ఘన్‌పూర్ కథ సుఖాంతం అయిందనుకుంటే ఇప్పుడు రాజయ్య చేసిన వ్యాఖ్యలు మరోసారి హాట్ టాపిక్‌గా మారుతున్నాయి.

# బుల్లితెర ప్రీమియర్ డేట్, టైం



మెగాస్టార్ చిరంజీవి ప్రధాన పాత్రలో నటించిన హిట్ మూవీ వాల్తేరు వీరయ్య. బాబీ దర్శకత్వం వహించారు. మాస్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా ప్రేక్షకులను అలరించింది.. బాక్సా ఫీసు వద్ద భారీ వసూళ్ల రాబట్టుకుంది.. ఈచిత్రం ఇపుడు వరల్డ్ టెలివిజన్ ప్రీమియర్‌గా బుల్లితెర ప్రేక్షకులకు కనువిందు చేయబోతోంది.. ఈ చిత్రం దసరా సందర్భంగా బుల్లితెరపై కన్పించనుంది.. అక్టోబర్ 24న సాయంత్రం 6 గంటలకు జెమినీ టివిలో ప్రసారం కాబోతోంది.. ఈ చిత్రంలో శ్రుతిహాసన్ హీరోయిన్‌గా నటించింది.. మాస్‌మహారాజా రవితేజ ,కేథరిన్ థెరిస్సా, ప్రకాష్‌రాజ్, జయం సింహ కీలకపాత్రల్లో అలరించిన సంగతి తెలిసిందే. దేవిశ్రీప్రసాద్ సంగీతం అందించారు. మైత్రీమూవీ మేకర్స్ ఈచిత్రాన్ని నిర్మించింది.

# డిజిటల్ ప్రీమియర్‌కు రెడీ




యంగ్ హీరో సుధీర్‌బాబు ప్రధానపాత్రలో నటించిన తాజా చిత్రం మామా మశ్చీంద్ర. ఈచిత్రానికి నటుడు, రైటర్ హర్షవర్ధన్ రచన, దర్శకత్వం వహించారు.. అక్టోబర్ 20 నుంచి ఈ సినిమా స్ట్రీమింగ్‌కు అందుబాటులోకి రానుందని అమెజాన్ ప్రైమ్ వీడియో ప్రకటించింది.. డిజిటల్ ప్లాట్‌ఫామ్ ఈ దసరా సీజన్‌కు కొన్ని చిత్రాలను విడుదల చేస్తోంది.. మామా మశ్చీంద్ర అందులో ఒకటిగా నిలిచింది.. సుధీర్‌బాబు నటించిన ఈచిత్రం థియేటర్లలో విడుదలైన తర్వాత ఇపుడు ఓటిటిలోకి రాబోతోంది. హర్షవర్ధన్, ఆలీరెజా, రాజీవ్ కనకాల, హరితేజ, అజయ్, మిర్చికిరణ్, తదితరులు నటించారు. శ్రీ వెంకటేశ్వర సినిమాస్‌ఎల్‌ఎల్‌పి , సృష్టిసెల్యులాయిడ్‌లపై ఈసినిమాను నిర్మించారు. చైతన్ భరధ్వాజ్ సంగీతం అందించారు.. ఈషారెబ్బా, మృణాళిని రవి హీరోయిన్లుగా నటించారు.

# ఫెయిల్యూర్ మూవీస్ నుంచే కొత్త విషయాలు నేర్చుకుంటా..

క్లాస్,మాస్ అనే తేడా లేకుండా అన్నివర్గాల ప్రేక్షకుల పల్స్ తెలిసిన దర్శకుడు మారుతి.. ఆయన సినిమాలు థియేటర్‌లో బెంచ్ టికెట్ నుంచి బాల్కనీ దాకా ఆడియెన్స్ ఎంజాయ్ చేసేలా ఉంటాయి. కమర్షియల్ సినిమాలు చేస్తూ ఆ కథల్లోన్ల ఏదో ఒక మంచి విషయాన్ని ప్రేక్షకులకు చెప్పటం మారుతి ప్రత్యేకత. ఈ రోజుల్లో బస్‌స్టాప్ సినిమాలతో యూత్‌ట్రెండ్ మళ్లీ తీసుకొచ్చారాయన.. డిజిటల్ టెక్నాలజీ ఉపయోగించుకుని 5డీలో పిక్చరైజ్ చేసి సక్సెస్‌ఫుల్ సినిమా ఇవ్వొచ్చని ప్రూవ్ చేశారు.. ప్రేమకథా చిత్రమ్‌తో హారర్ కామెడీతో మారుతి ఒక ట్రెండ్ క్రియేట్ చేశారు. భలే భలే మగాడివోయ్ సినిమాతో ఇండస్ట్రీకి క్లీన్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ అందించి



డైరెక్టర్‌గా మరో మెట్టు ఎదిగారు మారుతి. ఆయన సినిమాలు యావరేజ్‌గా ఆదరణ పొందినా డిస్ట్రిబ్యూటర్స్, ప్రొడ్యూసర్స్‌కు లాభాలు తెచ్చిపెడుతుంటాయి... హీరోలందరి ఫేవరేట్ డైరెక్టర్ మారుతి.. తన ఫెయిల్యూర్ మూవీస్ నుంచే నిత్యం కొత్త విషయాలు నేర్చుకుంటానని అందుకే కంటిన్యూ ఫ్లాప్స్ తనకెపుడూ రాలేదని చెబుతుంటారు.. తనే ఒక ప్రొడ్యూసర్ కావటంతో ప్రొడ్యూసర్ యాంగిల్‌లో అనుకున్న బడ్జెట్‌లోసినిమాలు చేయటం దర్శకుడిగా మారుతి ప్రొఫెషనలిజం చూపిస్తుంటుంది.. ప్రస్తుతం స్టార్ హీరో ప్రభాస్‌తో భారీ పాన్‌ఇండియా మూవీ రూపొందిస్తున్నారు.. ఇది ఆయన కెరీర్‌లో ఒక సెన్సేషనల్ మూవీ కాబోతోంది.. హీరో ప్రభాస్ ఇమేజ్‌కు తగినట్టు ఉంటూనే తన స్ట్రెంగ్త్ అయిన ఎంటర్‌టైన్‌మెంట్‌తో ఈసినిమా ఉంటుందని మారుతి చెప్పారు.. మంచి పాజిటివ్ వాతావరణంలో ప్రభాస్‌తో తన సినిమా ప్రోగ్రెస్ అవుతోందని మారుతి పేర్కొన్నారు.

# నేషనల్ సినిమా డే సందర్భంగా 'ద్రోహి'

సందీప్‌కుమార్, దీప్తి వర్మ జంటగా విజయ్ పెందుర్తి దర్శకత్వం వహిస్తున్న చిత్రం ద్రోహి.. గుడ్‌ఫెలో మీడియా సఫైరస్ మీడియా, వెడ్‌నెస్‌డే ఎంటర్‌టైన్‌మెంట్ పతాకాలపై విజయ్ పెందుర్తి, శ్రీకాంత్‌రెడ్డి.డి సమర్పిస్తున్నారు.. అన్ని కార్యక్రమాలు పూర్తిచేసుకున్న ఈచిత్రం ఈనెల 13న విడుదల కానుంది.. ఆ రోజు నేషనల్ సినిమా డే సందర్భంగా యూనిట్ ఈచిత్రాన్ని ప్రేక్షకుల ముందుకు తీసుకొస్తున్నారు.. అక్టోబర్13న మాత్రం మల్టీప్లెక్స్‌లో చూడాలని కోరారు.. ఈసందర్భంగా మీడియా సమావేశంలో త్రిగుణ్ టీజర్‌ను విడుదలచేశారు.. అనంతరం ఆయన



మాట్లాడారు.. దర్శకుడు, హీరోకు కళ అంటే ప్రాణమని, ఈ టీం అంతా ప్రేమతో ఈ చిత్రం చేశారన్నారు. మంచి టైటిల్‌తో వస్తున్నారని, టీజర్ ఆసక్తికరంగా ఉందన్నారు. దర్శకుడి పనితీరు టీజర్‌లో కన్పించిందన్నారు. ఈచిత్రం తప్పకుండా హిట్ అవుతుందని అన్నారు. హీరో సందీప్ మాట్లాడుతూ, ద్రోహి టైటిల్ వినగానే వెంటనే ఓకే చేశానని తెలిపారు. అద్భుతమైన డ్రామాగా తెరకెక్కిందన్నారు.. క్రిమినల్ అనగానే క్రైమ్, థ్రిల్లర్ అనుకుంటామని, ఇందులో అన్ని అంశాలు ఉన్నాయన్నారు.. ఈనెల 13న ఈచిత్రం విడుదల అవుతుందని తెలిపారు. కార్యక్రమంలో హీరోయిన్ డెబా డాలీ, దర్శకుడు తదతరులు మాట్లాడారు.

vaartha.com




# నరేష్‌కు టర్కీ గ్లోబల్ కల్చర్ అంబాసిడర్ గౌరవం...

ప్రముఖ సినీనటుడు డాక్టర్ నరేష్ విజయకృష్ణ చిత్ర పరిశ్రమలో తన 50 ఏళ్ల స్వర్ణోత్సవం సందర్భంగా టోకట్ నగరంలో హప్కీ గ్రూప్ అండ్ టర్కీ సాంస్కృతిక మంత్రిత్వశాఖ నిర్వహించిన ఇండో టర్కిస్ ఫెస్టివల్ ఆఫ్ కల్చర్స్ ఈవెంట్‌లో టోకట్ గవర్నర్,సెక్రటరీ జనరల్ చేతులమీదుగా ప్రపంచ సాంస్కృతిక రాయబారి (గ్లోబల్ కల్చర్ అంబాసిడర్) బిరుదు, గౌరవాన్ని



అందుకున్నారు.. నరేష్‌కు టర్కీ, అనేక ఇతర దేశాలతోమంచి దౌతనయ సంబంధాలు ఉన్నాయి.. నరేష్ యునైటెడ్ నేషన్స్‌లో వింగ్ అయిన యునిగోలో కౌన్సిల్ జనరల్‌గా క్రియాశీలకంగా ఉన్నారు.. సినిమా పరిశ్రమకు సేవ అందించటంలో భాగంగా ఆయన టర్కీ, ఇతర దేశాల్లో సినిమా షూటింగ్‌లను ప్రోత్సహించటానికి ఆసక్తి కనబరుస్తున్నారు.. నటుడు శివబాలాజీ (మా కోశాధికారి), హీరో సుమన్, బాలీవుడ్ నుంచి చాలా మంది గాయకులు, మేయర్లు తదితరులు పాల్గొన్నారు.

# 'భగవంత్ కేసరి' నుంచి అర్జున్ రాంపాల్ పరిచయం....

నందమూరి బాలకృష్ణ, అనిల్ రావిపూడి కాంబినేషన్‌లో ప్రముఖ నిర్మాణ సంస్థ షైన్ స్క్రీన్స్ బ్యానర్‌లోరూపొందుతున్న చిత్రం భగవంత్ కేసరి.. చిత్రంతోనేషనల్ అవార్డు విన్నింగ్ యాక్టర్ అర్జున్ రాంపాల్ టాలీవుడ్‌లోకి ఎంట్రీ ఇస్తున్నారు.. అర్జున్ రాంపాల్‌ను రాహుల్ సంఘ్వీగా టెర్రిఫిక్ లుక్‌లో పరిచయం చేస్తూ మేకర్స్ ఆదివారం ఆయన క్యారెక్టర్ పోస్టర్‌ను విడుదల చేశారు.. ఫస్ట్‌లుక్ పోస్టర్‌లో అర్జున్ రాంపాల్ డిజైనరీ వేర్‌లో సూపర్ స్టైలిష్‌గా కన్పిస్తున్న ప్పటికీ , తన ఇంటెన్స్ లుక్స్‌తో భయపెట్టారు. సింహాసనంపై కూర్చునన అర్జున్ రాంపాల్ రాయల్ వైబ్‌న క్రియేట్ చేశారు.. ట్రైలర్‌ను రివీల్ చేసే సమయానినకూడ పోస్టర్ ద్వారా మేకర్స్ తెలిపారు.. ట్రైలర్‌ను సోమ వారం రాత్రి 8.16 గంటలకు విడుదల చేయనున్నారు.. సాహు గారపాటి, హరీష్ పెద్ది నిర్మిస్తున్నారు.. బాలకృష్ణ సరసన, కాజల్ అగర్వాల్ హీరోయిన్‌గా నటిస్తోంది. శ్రీలీల కీలకపాత్రలో కన్పించ నుంది.. జాతీయ అవార్డు విన్నర్ అర్జున్ రాంపాల్ టాలీవుడ్ లోకి అడుగుపెడు తున్నారు. థమన్ సంగీతం అందిస్తున్నారు.. దసరా కానుకగా ఈనెల 19న విడుదల కానుంది.





# వరల్డ్ కప్ మ్యాచ్‌లో 'టైగర్ నాగేశ్వరరావు'

ప్రపంచ క్రికెట్ మ్యాచ్‌లో భాగంగా ఆదివారంటీమిండియా ఆస్ట్రేలియా జట్టుతో చెన్నై మైదానం వేదికగాజరిగిన మ్యాచ్‌లో తెలుగు క్రికెట్ లైవ్‌షోలో 'టైగర్ నాగేశ్వరరావు'- మాస్ మహారాజా రవితేజ ఒకింత సందడి చేశారు.. తన ఎనర్జీతో ఆయన ఊపుతెప్పించారు.. వ్యాఖ్యాలతో కలిసి ఆయన కామెంటరీ ఇచ్చారు. క్రికెట్ అభిమానులతోనూ రవితేజ ముచ్చటించారు. దీనికి సంబంధించిన ఫొటోలు, వీడియోలు ఇపుడు వైరల్ అయ్యాయి. క్రికెటర్స్ సిరాజ్, కోహ్లీ అంటే ఇష్టమని రవితేజ పేర్కొనాననరు. కోహ్లీలోఉండే అగ్రెషన్, యాటిట్యూడ్, లుక్ తనకెంతో ఇష్టమని రవితేజ కామెంట్ చేశారు. ఆయనలోమంచి కాన్ఫిడెన్స్ కన్పిస్తుందని అన్నారు.

# చేగువేరా వర్ధంతి సందర్భంగా 'చే' టీజర్



తెరపై మరో బయోపిక్ రాబోతోంది.. క్యూబా పోరాట యోధుడు చేగువేరా జీవిత చరిత్ర ఆధారంగా రూపొందుతున్న చిత్రం 'చే'.. క్యూబా తర్వాత ప్రపంచంలో తొలిసారి భారతీయ చిత్ర పరిశ్రమలో రూపొందుతున్న చేగువేరా బయోపిక్ ఇది. నవ ఉదయం సమర్పణలో నేచర్ ఆర్ట్స్ బ్యానర్‌పై బిఆర్ సభావత్ నాయక్ టైటిల్ రోల్ పోషిస్తూ. దర్శకత్వం వహిస్తున్నారు.. సూర్య, బాబు, దేవేంద్ర సంయుక్తంగా నిర్మిస్తున్నారు.. ఈమూవీలో లావణ్య సమీరా, పూల సిద్దేశ్వర్, కార్తీక్ నూనె, వినోద్, పసల ఉమామహేశ్వర్ కీలకపాత్రల్లో నటిస్తున్నారు. రవిశంకర్ సంగీతం అందిస్తున్నారు. త్వరలో సినిమా సెన్సార్‌కు వెళ్లనుంది..ఇటీవల చేగువేరా కూతురు డాక్టర్ అలైదా గువేరా ఈమూవీ ఫస్ట్‌లుక్‌ను విడుదల చేశారు. అక్టోబర్ 9న చేగువేరా వర్ధంతి సందర్భంగా టీజర్‌ను యూనిట్ విడుదల చేసింది. అనంతరం హీరో, దర్శకుడు బిఆర్ సబావత్ నాయక్ మాట్లాడుతూ, విప్లవవీరుడు , యువత స్ఫూర్తిదాయకుడు చేగువేరా జీవిత చరిత్రను సినిమాగా తీయటం చాలా గర్వంగా ఫీలవుతున్నానని అన్నారు. ఆయనచేసిన పోరాటాలు, త్యాగాలు ఈచిత్రంలో తీశామన్నారు. అప్పటి పరిస్థితులకు అద్దం పట్టేలా చాలా జాగ్రత్తలు తీసుకున్నామని తెలిపారు.. ఫస్ట్‌కాపీరెడి అయ్యిందని, నవంబర్‌లో మా చిత్రాన్ని విడుదల చేయనున్నామని తెలిపారు.

# 'తెలుగింటి సంస్కృతి' వీడియో

పెళ్లాం ఊరెళితే.,,ఇంద్ర వంటి చిత్రాల ఫేమ్, నటి ప్రశాంతి హారతి కూతురు తాన్య హారతి నటించిన వీడియో ఆల్బమ్.. 'తెలుగింటి సంస్కృతి'.. మ్యూజిక్ లవర్స్‌ను ఆకట్టుకుంటూ సూపర్బ్ సక్సెస్ అందుకుంది.. ఈమ్యూజిక్ వీడియోకు ప్రముఖ దర్శకుడు వీఎన్ ఆదిత్య కాన్సెప్ట్ తయారుచేసిరూపొందించారు. తెలుగింటి సంస్కృతిలో కిరణ్ గుడిపూడి మరో లీడ్‌రోల్ చేశారు..



దర్శకేంద్రుడు కె.రాఘవేంద్రరావు రిలీజ్ చేసిన ఈ మ్యూజిక్ వీడియో వన్ మిలియన్‌కు పైగా వ్యూస్‌తో మంచి సక్సెస్ అందుకుంది... తెలుగింటి సంస్కృతి మ్యూజిక్ వీడియో సక్సెస్ తమ టీమ్‌లో ఆత్మవిశ్వాసాన్ని నింపిందని, ఆడియెన్స్ నుంచి వస్తున్న స్పందన చూస్తుంటే ఆనందంగా ఉందని, మ్యూజిక్ వీడియో టీం తెలిపింది.. ఈ మ్యూజిక్ వీడియోకు రాధాకృష్ణ హారతినిర్మాతా వ్యవహరించారు.. మురళీ రుద్ర అన్వేష్ మామిళ్లపల్లి, ఆనంద్ పవన్‌నాయకుడు ఎడిటర్స్ కాగా, ఎస్ఎ ఖుద్దూస్ సంగీతం అందించారు. ఈ ఆల్బమ్‌ను ప్రముఖ నేపథ్య గాయని శ్రీనిధి ఆలపించారు.

# బన్నీ అపుడే చెప్పారు...

అల్లు అర్జున్ తాజాచిత్రం పుష్ప2 శరవేగంగా షూటింగ్ జరుపుకుంటోందనే సంగతి తెలిసిందే.. ఈ చిత్రం కోసం ప్రేక్షకులు,అభిమానులు ఎంతగానో వెయిట్ చేస్తున్నారు. మరో విశేషం ఏంటంటే ఈచిత్రంలో జాతీయ ఉత్తమ నటి ప్రియమణి కూడ నటింబోతున్నారనే టాక్ విన్పించింది.. ఇందులో ఆమె ఓ కీలక పాత్ర పోషిస్తున్న విజయ్ సేతుపతి భార్య పాత్రలో నటిస్తున్నట్టు కూడ రూమర్లు విన్పించాయి.. కాగా తాజాగా పుష్ప2 సినిమాలో తాను నటిస్తున్నట్టు వస్తున్న టాక్‌పై ప్రియమణి స్పందించారు. తాను ఇందులో నటించటం లేదని, అవకాశం వస్తే.. కచ్చితంగా చేస్తానని పేర్కొన్నారామె. అల్లు అర్జున్‌తో ఇప్పటి వరకు నటించకపోవటం బాధగా ఉందని, అయతే ఏదో ఒక రోజు కచ్చితంగా కలిసి నటించే చాన్స్ వస్తుందని అల్లు అర్జున తనతో చెప్పారన్నారు. పుష్ప2 చిత్రాన్ని మైత్రీ మూవీ మేకర్స్ భారీ ఎత్తున నిర్మిస్తోంది.. దేవిశ్రీ ప్రసాద్‌సంగీతం అందిస్తున్నారు.



# చర్మానికి డీటాక్సింగ్ అవసరం



**ఇప్పుడు స్కిన్ కేర్ రొటీన్ సాధారణమైపోయింది. ఒకదాని తర్వాత ఒకటి బోలెడు ఉత్పత్తులు రాస్తున్నా ఒక్కోసారి ఏదో ఒక సమస్య! అని దూరమవ్వాలంటే చర్మానికీ డీటాక్సింగ్ కావాలంటున్నారు నిపుణులు.**

దీన్నే స్కిన్ ఫాస్టింగ్‌గా కూడా చెప్పొచ్చు. పూజ, డైటింగ్ పేరుతో అప్పుడప్పుడూ ఉపవాసం ఉంటాం కదా! చర్మం విషయంలోనూ అదే చెయ్యాలి. అంటే ముఖం కడిగాక కొద్ది గంటలపాటు దానికి ఏ ఉత్పత్తీ రాయకుండా అలా వదిలేయడమన్న మాట. దీంతో స్కిన్‌కి తనను తాను రిపేర్ చేసుకునే అవకాశం కలుగుతుంది.

- చర్మ సమస్య అనుకోండి.. ఏం చేస్తాం? స్నేహితుల సలహా అడుగుతాం, అవునా! సలహా తీసుకున్నారు సరే. కానీ.. ఇద్దరిదీ ఒకే చర్మతీరు కాకపోతే? సమస్య తగ్గకపోగా పెద్దదవొచ్చు. ఈ విధానంలో చర్మం ఊపిరి పీల్చుకున్నట్లుగా అవడమే కాదు సహజ నూనెలు ఉత్పత్తి చేస్తుంది. దీంతో మీ చర్మతీరేదో తెలుస్తుంది. దానికి అనుగుణంగా తీసుకునే చర్యలు లాభిస్తాయి.
- మీరు వాడే ఉత్పత్తులు సరిగా పనిచేస్తున్నాయో లేదోతెలుసుకోవడానికీ ఇది ఉత్తమ మార్గం. స్కిన్ ఫాస్టింగ్ తర్వాతా చర్మం ఆరోగ్యంగా కనిపిస్తోందంటే ఆ ఉత్పత్తులను కొనసాగించొచ్చు. లేదంటే మారుచ్కోవచ్చు.
- బాగా పొడి, సున్నిత చర్మం, యాక్నే వంటి సమస్యలు ఉన్నవారు మాత్రం దీన్ని ప్రయత్నించకపోవడమే మంచిది. వాళ్ల క్రీములను తప్పనిసరిగా కొనసాగించాలి. ఈ పద్ధతిని రాత్రిపూట లేదా ఇంట్లో ఉన్న సమయంలోనే పాటించాలి. సన్‌స్క్రీన్ వంటివి లేకుండా ఎండలోకి వెళితే చర్మం దెబ్బతింటుంది. ❑

# ప్రజలకు సేవ చేయాలనే ఆసక్తితో..



**ప్రారంభించి ఏడేళ్ల దాటినా సిబ్బంది నియామకం లేదు. పనిచేసేవారంతా తాత్కాలికంగా వచ్చిన వారే! ఏ సమయంలో ఎక్కడ ఉంటారో వాళ్లకే తెలియదు. అలాంటి ఆరోగ్య కేంద్రం వైపు వచ్చేవారే అరుదు, ఇక సాధారణ ప్రసవాలు చేస్తామంటే నమ్మే దెవరు? అలాంటి నస్పూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం స్థితిగతులను మార్చారు ముక్కాల కవిత.**

కవితది ఖమ్మం జిల్లా చిన్నప్పటి నుంచీ చదువంటే ఇష్టం ప్రజలకు సేవ చేయాలనే ఆసక్తితో నర్సింగ్ ఎంచుకున్నారు. అది పూర్తి అయిన వెంటనే ఒక ప్రైవేటు ఆసుపత్రిలో నర్సుగా చేరారు. మంచి జీతం, ఇష్టమైన కొలువు. ఇవేవీ ఆకుకు సంతృప్తినివ్వలేదు. గ్రామాల్లోకి వెళ్ళాలి. అక్కడి ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలనేది ఆమె కోరిక. అందుకే ఉద్యోగం వదిలేశారు. తాత్కాలిక సిబ్బందిగా కుమురంభీం జిల్లాలోని గిన్నెదరి గ్రామంలో స్టాఫ్ నర్సుగా చేరారు. ఆరేళ్లకు పైగా అక్కడ సేవలందించి రోగులకు డాక్టరమ్మ అయ్యారు కవిత. కుటుంబం కోసం మధ్యలో కొన్నాళ్ల విరామం తీసుకున్నారు. భర్త విశ్వేశ్వరరెడ్డి డీఎమ్‌హెచ్‌ఓ ఉద్యోగి. విరామం తర్వాత నరునసగా తన ప్రయాణాన్ని మళ్లీ మొదలు పెట్టాలకున్నారు. పరీక్షలు రాసి పాసై, మంచిర్యాల కుందారం పిహెచ్‌సిలో ఉద్యోగం సంపాదించారు. తర్వాత నస్పూర్ పిహెచ్‌సికి బదిలీ అయ్యారు.

ఇక్కడికి వచ్చిన కొత్తల్లో రక్తపరీక్షలు చేయించుకోవడానికి జ్వరానికి , దగ్గుకి మందులు అడగడానికి మాత్రమే రోగులు వచ్చేవారు. ప్రసవాలు చేస్తామంటే అమ్మో ఇక్కడా? అంటు భయపడ్డారు అంటారీమె. ఆలోచిస్తూ కూర్చొని ఉంటే లాభం లేదని ఆశావర్కర్ల సాయంతో గ్రామాల్లోకి వెళ్లడం మొదలుపెట్టారు. గర్భిణులు, వాళ్ల కుటుంబాలతో మాట్లాడి చికిత్స కోసం పిహెచ్‌సికి రావాలని కోరేవారు. వచ్చిన వారితో స్నేహంగా మెలిగి, వారి ఫోన్ నంబర్లు తీసుకునేవారు. వాళ్లతో రోజూ మాట్లాడుతూ సాధారణ ప్రసవం చేయించుకోవాలని చెపేవారు. ఇలా ఆరు నెలల్లో వంద ప్రసవాలు చేసి ప్రభుత్వ విప్ నుంచి ఉత్తమ నర్సు పురస్కారాన్ని అందుకున్నారు.



**అర్ధరాత్రైనా అందుబాటులోకి...** పిహెచ్‌డి పనివేళలు ఉదయం 9 నుంచి 4గం.ల వరకే అయినా అవసరమైతే రాత్రి వేళల్లోనూ వచ్చి ప్రసవాలు చేసిన సందర్భాలు అనేకం ఈమె చికిత్స అందించే విధానాన్ని మెచ్చి పలువురు బాలింతల కుటుంబసభ్యులు ఆమెకు బహుమతులు ఇచ్చినా సున్నితంగా తిరస్కరించేవారు. తీసుకోవాల్సిందే తప్పదంటూ ఒత్తిడి తెస్తే ఆరోగ్యకేంద్రానికి కావాల్సిన వస్తువులను ఇవ్వవలసినదిగా కోరుతున్న అనే ఈమె సేవలు ప్రశంసనీయమే కదూ. ❑

## చెలి చిట్కా

ఉడికించిన బంగాళదుంప పొట్టుతో అద్దాలను రుద్దితే వాటిపై మరకలు తొలగి స్పష్టంగా కనిపిస్తాయి. ❑

# వికారంగా అనిపిస్తోందా ?



**గర్భం దాల్చిన మొదటి నెల నుంచే 'అమ్మ'కు కష్టాలు మొదలు. హార్మోనుల్లో మార్పులు చికాకు కలిగిస్తోంటే.. వాంతులు, వికారం నీరసం పరుస్తాయి. ప్రతి చిన్న వాసనా కడుపులో తిప్పేస్తు న్నట్లు చేస్తుంది. ఈ సమస్య తొలి నెలల్లో మరీ ఎక్కువ. దీన్నుంచి తప్పించుకోవాలా..**

**చిట్కాలివిగో!**

ఉదయాన్నే చిన్నగ్లాసు నీటిలో కాస్త నిమ్మరసం, తేనె కలిపి తీసుకోండి.. ఉపశమనంగా ఉంటుంది. ఎక్కడికి వెళుతున్నా నిమ్మకాయనో, దాంతో చేసిన ఎసెన్షియల్ ఆయిల్‌ను కర్చీఫ్‌పై వేసుకొనో తీసుకెళ్లండి. వికారంగా అనిపించినప్పుడల్లా వాసన చూస్తే సరి. సమస్య దూరమవుతుంది.

- ఇలాంటి సమయాల్లో బిస్కెట్లు దగ్గర ఉంచుకోవాలట. కడుపులో తిప్పినట్లుగా అనిపించినప్పుడు చిన్న ముక్క తినేస్తే సరి. నీళ్లూ చేదుగా అనిపిస్తున్నాయి కదూ! బలవంగా అనిపించిన ప్పుడు చిన్న ముక్క తినేస్తే సరి.
- నీళ్లూ చేదుగా అనిపిస్తున్నాయి కదూ ! బలవంతంగా తాగితేనేమో వెంటనే బయటికి వచ్చేస్తుంటాయి. అలాంట ప్పుడు. ఒకేసారి తాగొద్దు. గుర్తుంచు కొని మరీ కొద్దికొద్దిగా తాగాలి. అప్పుడే శరీరం డీ హైడ్రేట్ కాకుండా ఉంటుంది. నీటిలో పండ్ల ముక్కలు వేసుకుని తాగొచ్చు. మజ్జిగ, జ్యూసులు తీసుకున్నా మంచిదే.
- విటమిన్ బి6 ఈ సమస్యను దూరం చేయగలదు. అరటి పండ్లు, చేప, అవకాడో, బ్రౌన్ రైస్, మొక్కజొన్న, నట్స్‌లో ఇది సమృద్ధిగా దొరుకుతుంది. వీటిని రోజువారీ ఆహారంలో చేర్చుకుంటే సరి. చిన్న అల్లం ముక్కను బుగ్గన ఉంచు కోండి. లేదూ ఉదయాన్నే స్పూను అల్లం రసంలో తేనె కలిపి తీసుకున్నా, అల్లం టీ తాగినా ప్రయోజనం ఉంటుంది.
- ఎక్కువ నూనె, కారం ఉన్న ఆహారానికి దూరంగా ఉండాలి. మూడు పూటల లెక్కన కాకుండా తక్కువ మొత్తంలో ఎక్కువ సార్లు తింటే ఆహారం సులువుగా జీర్ణమవుతుంది. ❑

# అందమైన గోటాపట్టీలు







చీరకి, డ్రస్సులకి అదనపు అందాన్ని తెచ్చే గోటాపట్టీ గురించి తెలుసుగా! ఇప్పుడీ గోటాతో చీర అంచులనే కాదు.. మెరిసిపోయే ఉంగరాలని, నుదుటికి అలంకరించుకునే మాంగ్‌టిక్కాలనీ, చేతి పర్సులనీ చేస్తున్నారు. తేలిగ్గా ఉండే ఈ నగలని ఓ చూపుర చూడండి.













# తులసీపత్ర వ్రతం

**వస్తు సేకరణ**

ప్రమాదకరమని చెబుతుండే వారు రమణ మహర్షి. అనేక సందర్భాల్లో ఆచరించి చూపారు. కూడా ఒకసారి ఓ భక్తుడు వెండి కప్పులు, కంచాలు ఇస్తే, ఆయన వెనక్కి పంపించేసి నొచ్చుకో వద్దని చెప్పారు. పక్కనున్న శిష్యుడితో 'మన కప్పులున్నాయి కదా'! అంటూ నవ్వి, కొద్ది దూరంలో ఉన్న కొబ్బరి చిప్పల్ని చూసి తల పంకించారు. అవే వారి కప్పులు. ఖరీదైన సామాన్లను ఆశ్రమంలో పోగుచేస్తే వాటిని కాపలా కాయడానికి శిష్యుల సమయం వ్యర్థమవుతుంది అన్నారోసారి. మరో భక్తుడు రమణులకు వెండి పాదుకల పైన బంగారు పువ్వులు తాపడం చేయించి బహుఆనంగా ఇవ్వబోతే 'దేవడిచ్చిన కాళ్ల కన్నా ఇవేం ఎక్కువ కాలం పనిచేవు కదా' అన్నారు.



రమణ మహర్షి సహజ సామగ్రితోనే అనేక వస్తువులు రూపొందించేవారు. ఉన్నవ ఇవిరిగిపోతే మరమ్మతులు చేసేవారు. ఒకసారి ఆయన ధరించే గోచీకి చిరుగులు పడ్డాయి. దాన్ని చూస్తూ ఇంద్రికి వెయ్యి కళ్లన్నట్టుగా నా కౌపీనానికి ఎన్ని కళ్లో' అంటు నవ్వి, తుమ్మ ముల్లును సూదిగా చేసి రంధ్రాలను కట్టేశరు. ఒక బక్తుడు పంఖా ఇవ్వబోతే తన చేతులనూ పక్కనే ఉన్న విసనకర్రనూ చూపిపి.. ఇవి చావా? అన్నారు.

మరోసరి ఒక భక్తురాలు తాను లక్ష తులసీ పత్ర వ్రతం చేయబోతున్నట్టు చెప్పింది. ఆయన ఆందోలనగా వద్దు .. వద్దు తులసీపత్ర వ్రతం చేసే బదులు లక్షసార్లు నీ చేతిని నువ్వుగిల్లుకో న్నారు. లక్ష తులసి ఆకులకు సేకరించేం దుకు లక్ష సార్లు తులసి మొక్కలను గాయపరచొద్దనేది భావం. ఏ రూపంలోనూ ఎవరినీ హింసించకూడదన్నది రమణుల హితబోధ. ❑

ఆధ్యాత్మికం

# షుగర్‌తో డిప్రెషన్ ..

దేశంలోని మెజారిటీ ప్రజలకు తియ్యటి పదార్థాలంటే విపరీతమైన ఇష్టం. కానీ అదే పనిగా తీపి పదార్థాలను తినడం ద్వారా కొవ్వు పెరుగుతందని మనందరికి ఇది వరకే తెలుసు. కానీ ఆశ్చర్యకరంగా తీపి పదార్థాలకు డిప్రెషన్‌కు సంబంధం ఉన్నట్లు బ్రిటిష్ జర్నల్ ఆఫ్ సైకియాట్రీ నివేదిక తలిపింది. అయితే ఆహార పదార్థాల ద్వారా వ్యక్తి స్పందనలు ఉంటాయని తెలిపింది. కాగా రెండు రకాల షుగర్‌లు కీలక పాత్ర పోషిస్తాయి.

1.సింపల్ షుగర్ 2. ప్రాసెస్డ్ షుగర్

**సింపల్ షుగర్ :** కూరగాయలు, పండ్లలో సింపుల్ షుగర్ ఉంటుంది. విటమిన్లు, ఖనిజాలు (మినరల్స్) సమృద్ధిగా లభిస్తాయి.

**ప్రాసెస్ట్ షుగర్:** ఇందులో ఏ విధమైన పోషక విలువలు, కేలరీలు ఉండవు.

**ఉదా:** చాక్‌లెట్స్, సాఫ్టడ్రింక్స్ (కూల్‌డ్రింక్స్) అయతే మన శరీరంలో తియ్యటి పదార్థాల చేరాక కార్బోహైడ్రేట్స్‌గా ఉన్న పదార్థాలను గ్లూకోజ్‌లోకి మార్చుతాయి.

అయితే తియ్యగి పదార్థాలు తింటే ఎక్కువ స్థాయిలో డోపమైన్ విడుదల వుతుంది (సంతోషం కలిగించే హార్మోన్) మరోవైపు ఎక్కువ తియ్యటి పదా ర్థాలు తిన్నట్లయితే షుగర్‌ను స్థిరీకరించేందుకు రసాయన చర్యలు జరుగు తాయి. ఈ క్రమంలో ఒత్తిడి, ఆందోళన, డిప్రెషన్ సమస్యలతో బాదపడతారని నివేధిక తెలిపింది. కాగా షుగర్ ఎక్కువగా తీసుకుంటే పురుషులతో పోలిస్తే మహిళలు ఎక్కువగా మానసిక సమస్యలు, డిప్రెషన్‌తో బాధపడతారని సైన్స్ రిపోర్ట్ జర్నల్ అధ్యయనం తెలిపింది. అయితే షుగర్ (తీపి పదార్థాలు)ను అప్పుడప్పుడు మితంగా తీసుకుంటే సమస్యలు ఉండకపోవచ్చని నివేదిక తెలిపింది. మరోవైపు షుగర్



సమస్యతో బాదపడేవాళ్లు బాగా జగ్రత్తతో ఉండాలని అధ్యయనకర్తలు సూచిస్తున్నారు. టైప్ 1 దయాబెటిస్ (మధుమేహం) సమస్యతో బాధపడేవారు ఇన్సూలిన్ మార్పులను గమనించాలి. లేకుంటే శరీరాన్ని ఆరోగ్యంగా ఉంచే జీవక్రియల సమతూల్యత కోల్పోయి డిప్రెషన్ సమస్యకు దారితీయొచ్చని ప్లస్ వన్‌జర్నల్ అధ్యయనం పేర్కొంది. ❑

# వేపతో అందం,ఆరోగ్యం

మొటిమలు, మచ్చలు.. ఎప్పుడో అప్పుడు ఈ సమస్యలు తప్పవు. అయితే వీటిని తగ్గించడంలో వేప ఎంతగానో ఉపయోగపడతుందన్న విషయం తెలిసిందే. అందులోని యాంటీబయాటిక్ గుణాలు చర్మాన్ని అందంగా, ఆరోగ్యంగా ఉంచుతాయి. కేశ సంరక్షణలోనూ ఉపయోగపడతాయి.



**స్కిన్ టోనర్..** గుప్పెడు వేపాకులను తీసుకొని రెండు లీటర్ల నీటిలో మరిగించండి. ఆ నీళ్లు ఆకుపచ్చగా మారే వరకు వేడి చేయాలి. ఆమిశ్రమాన్ని ఒక బాటిల్‌లో నిల్వ చేసుకోవాలి. ప్రతి రోజూ స్నానం చేసే నీటిలో కొంచెం ఈ మిశ్రమాన్ని కలపడం వల్ల చర్మ సమస్యలు, మొటిమలు, వైట్‌హెడ్స్‌తో పాటు వయసు ప్రభావంతో వచే ముడతలు కూడా తగ్గుతాయి. దీన్ని స్కిన్ టోనర్‌గానూ వాడచ్చు. వేప నీటిలో ఓ కాటన్ బాల్‌ని ముంచి ప్రతి రోజూ రాత్రి ముఖాన్ని తుడుచుకోండి. దీని వల్ల పిగ్మెంటేషన్, మొటిమలు, మచ్చలు వంటివన్నీ తగ్గిపోతాయి.

**వేప ప్యాక్...** ఓ పది వేపాకులు, దానికి కొన్ని నారింజ తొక్కలను కలిపి కొద్దిపాటి



నీటిలో గుజ్జులా మారే వరకు మరిగించండి. దాన్లో కొద్దిగా తేనె, పెరగు, సోయాపాలు వంటివి కలపండి. దీన్ని వారానికి మూడుసార్లు ముఖానికి పట్టించి 15 నిమిషాల తర్వాత కడిగేయండి. ఫలితంగా మొటిమలు, వైట్ హెడ్స్, బ్లాక్ హెడ్స్ వంటి సమస్యలు తగ్గుముఖం పడతాయి. ఇది చర్మాన్ని మాయిశ్చరైజ్ చేస్తుంది.

**హెయిర్ కండిషనర్....** కొన్ని వేపాకులను తగినన్ని నీళ్లలో వేసి మరిగించండి.. దీన్లో తేనెను కలపండి. ఈ మిశ్రమాన్ని జుట్టుకు పట్టించి అరగంట తర్వా కడిగేయండి. ఇది జుట్టుకు కండిషనర్‌గా పనిచేస్తుంది. బిరుసుగా ఉన్న జుట్టును పట్టులా మెత్తగా మారుస్తుంది. చుండ్రును కూడా తొలగిస్తుంది.

**బెరడుతోనూ...** వేప బెరడు, వేర్లను ఎండబెట్టి పొడి చేసి ఆ పొడిని తలకు పట్టించడం వల్ల పేల బాధ తొలగి పోతుంది. దీని వల్ల చుండ్రు కూడా తగ్గుతుంది.

**వేప నూనె...** వేప నూనెను కొన్ని రకాల సబ్బులు, షాంపూలు, లోషన్స్, క్రీమ్స్ వంటి వాటిలో ఉపయోగిస్తారు. దీనికి చర్మాన్ని లోపలి నుంచి శుభ్రం చేసే గుణం ఉంటుది. దీనివల్ల చర్మం కాంతివంతంగా మారుతుంది. జుట్టు మెరుస్తూ ఉంటుంది.



**పొడి చర్మానికి...** చర్మం పొడిబారిపోతోందా? వేప ప్యాక్‌ని ప్రయత్నించండి. వెంటనే ఫలితం కనిపిస్తుంది. వేప పొడిలో కొన్ని చుక్కల గ్రేప్ సీడ్ ఆయిల్‌ని కలపండి. దీన్ని మిశ్రమంలా చేసి ముఖానికి పట్టించండి. రెండు, మూడు నిమిషాల తర్వాత చల్లని నీటితో కడిగేయండి.

**పొడవాటి జుట్టుకు...** వేపాకుల పొడిని తరచూ ఉపయోగిస్తూ ఉంటే కుదుల్లలోని ఇన్ఫెక్షన్లలన్నీ దూరమవుతాయి. వేప నూనెను తలకు పట్టించడం వల్ల జుట్టు రాలడం తగ్గి పొడవుగా పెరుగుతుంది. దీంతోపాటు జుట్టు చిట్లిపోవడం కూడా తగ్గుతుంది. ❑




# ఆరంభం అదుర్స్

## వన్డే వరల్డ్‌కప్‌లో భారత్ బోణీ

### ఆరు వికెట్ల తేడాతో ఆస్ట్రేలియాపై భారత్ ఘనవిజయం

### ఇండియాను గెలిపించిన కోహ్లీ, కెఎల్ రాహుల్

**చెన్నై:** వన్డే ప్రపంచకప్ 2023లో టీమిండియా శుభారంభం చేసింది. వన్డే క్రికెట్‌లో మరోసారి విశ్వవిజేతగా నిలిచే లక్ష్యంతో బరిలోకి దిగిన టీమిండియా తొలి అడుగును బలంగా వేసింది. ఆస్ట్రేలియాతో చెన్నై వేదికగా ఆదివారం జరిగిన లోస్కోరింగ్ థ్రిల్లర్‌లో సమష్టిగా రాణించిన టీమిండియా 6 వికెట్ల తేడాతో గెలుపొందింది. బౌలింగ్‌లో స్పిన్నర్లు సత్తా చాటగా బ్యాటింగ్‌లో చేజింగ్ కింగ్ విరాట్ కోహ్లీ, క్లాస్ బ్యాటర్ కెఎల్ రాహుల్ సూపర్ బ్యాటింగ్‌తో జట్టుకు విజయాన్ని అందించారు. ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన ఆసీస్ 49.3 ఓవర్లలో 199 పరుగులకు కుప్పకూలింది. స్టీవ్‌స్మిత్, డేవిడ్ వార్నర్ టాప్ స్కోరర్లుగా నిలిచారు. చివర్లో మిచెల్ స్టార్క్ విలువైన పరుగులు జోడించాడు. భారత బౌలర్లలో రవీంద్రజడేజా మూడు వికెట్లు తీయగా కుల్దీప్ యాదవ్, జస్‌ప్రీత్ బుమ్రా రెండేసి వికెట్లు తీసారు. మహమ్మద్ సిరాజ్, హార్దిక్‌పాండ్యా, రవిచంద్రన్ అశ్విన్ తలో వికెట్ పడగొట్టారు. అనంతరం లక్ష్యచేధనకు దిగిన భారత్ 41.2 ఓవర్లలో 4 వికెట్లకు 201 పరుగులు చేసి సునాయాసంగా విజయాన్నందుకుంది. విరాట్ కోహ్లీ, కెఎల్ రాహుల్ చెలరేగారు. ఆసీస్ బౌలర్లలోజోష్ హజెల్ వుడ్ మూడు వికెట్లు తీయగా మిచెల్ స్టార్క్ ఓ వికెట్ తీసాడు. 2 పరుగులు, మూడు వికెట్లు: 200 స్వల్ప లక్ష్యఛేదనకు దిగిన టీమిండియాకు ఆదిలోనే గట్టి షాక్ తగిలింది. 2 పరుగుల వ్యవధిలోనే టాప్ 3 వికెట్లు కోల్పోయింది. ఆసీస్ పేసర్ల ధాటికి ముగ్గురు బ్యాటర్లు డకౌట్‌గా వెనుదిరిగారు. మిచెల్ స్టార్క్ వేసిన ఇన్నింగ్స్ తొలి ఓవర్‌లో ఓపెనర్ ఇషాన్‌కిషన్ గోల్డెన్ డక్‌గా వెనుదిరగ్గా హజెల్ వుడ్ వేసిన రెండో ఓవర్‌లో రోహిత్ శర్మ కూడా డకౌటయ్యాడు. రోహిత్ శర్మ వికెట్ల ముందు దొరికిపోయాడు. రివ్యూ తీసుకున్నా ఫలితం లేకుండా పోయింది. ఇదే ఓవర్ చివరి బంతికి శ్రేయస్ అయ్యర్ కూడా చెత్త షాట్‌తో డకౌటయ్యాడు. ఈ పరిస్థితుల్లో కెఎల్ రాహుల్‌తో కలిసి కోహ్లీ ఇన్నింగ్స్ చక్కదిద్దే ప్రయత్నం చేశాడు. ఇక హజెల్ వుడ్ చేసిన 8వ ఓవర్‌లో విరాట్ కోహ్లీ ఇచ్చిన సునాయాస క్యాచ్‌ను మిచెల్ మార్ష్ నేలపాలు చేశాడు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకున్న విరాట్ కోహ్లీ జాగ్రత్తగా బ్యాటింగ్ చేశాడు. పూర్తిగా డిఫెన్స్‌కే పరిమితమైన ఈ జోడీ క్విక్ సింగిల్స్ డబుల్స్‌పైన పూర్తిగా ఫోకస్ పెట్టింది. దాంతో పవర్ ప్లేలో టీమిండియా 3 వికెట్లకు 27 పరుగులే చేసింది. అనంతరం ఆడమ్ జంపాను కమిన్స్ బరిలోకి దించగా రాహుల్ అటాకింగ్ గేమ్ ఆడాడు. వరుస బౌండరీలతో కాస్త దూకుడు కనబర్చాడు. స్వల్ప లక్ష్యం కావడంతో క్రీజులో సెట్ అయ్యేందుకు ఈ జోడీ టైమ్ తీసుకుంది. ఎలాంటి రిస్క్ లేకుండా నిదానంగా పరుగులు రాబట్టింది. ఈ క్రమంలోనే విరాట్ కోహ్లీ 75 బంతుల్లో హాఫ్ సెంచరీ పూర్తి చేసుకున్నాడు. ఆ వెంటనే కెఎల్ రాహుల్ 72 బంతుల్లో అర్ధశతకం నమోదు చేశాడు. హాఫ్ సెంచరీల అనంతరం కూడా ఈ జోడీ ఎలాంటి రిస్కీ షాట్స్ ఆడకుండా ఇన్నింగ్స్‌ను ముందుకు నడిపించింది. సెంచరీదిశగా సాగుతున్న విరాట్ కోహ్లీనీ హజెల్ వుడ్ క్యాచ్ ఔట్‌గా పెవిలియన్ చేర్చాడు. దాంతో నాలుగో వికెట్‌కు నమోదైన 165 పరుగుల భాగస్వామ్యానికి తెరపడింది. అనవసర షాట్‌తో కోహ్లీ మూల్యం చెల్లించుకున్నాడు. 15 పరుగుల దూరంలో సెంచరీ చేజార్చుకున్నాడు. క్రీజులోకి హార్దిక్‌పాండ్యా రాగా రాహుల్ ధాటికి ఆడి విజయలాంఛనాన్ని పూర్తి చేశాడు.

డివిలియర్స్ రికార్డు బద్దలు..

## 29 బంతుల్లోనే సెంచరీ

### దేశవాళీ క్రికెట్‌లో రికార్డ్ సృష్టించిన 21 యేండ్ల కుర్రాడు ఫ్రెజర్ మెక్‌గుర్క్


**న్యూఢిల్లీ:** ప్రపంచకప్‌లో అత్యధిక పరుగుల రికార్డు బద్దలై ఒక్కరోజు కాకముందే ..లిస్ట్ -ఏ క్రికెట్‌లో పెను విధ్వంసం నమోదైంది. దక్షిణాఫ్రికా దేశవాళీ టోర్నీ ఏది మార్ష్‌కప్"లో భాగంగా 21 ఏండ్ల కుర్రాడు ఫ్రెజర్ మెక్‌గుర్క్ అరుదైన రికార్డు నమోదు చేసుకున్నాడు. కేవలం 29బంతుల్లోనే సెంచరీ చేసి లిస్ట్ ఏ క్రికెట్‌లో ఫాస్టెస్ట్ సెంచరీ చేసిన ఆటగాడిగా రికార్డుల్లోకి ఎక్కాడు. దక్షిణాఫ్రికా మాజీ ఆటగాడు ఏబీ డివిలియర్స్ పేరిట ఉన్న రికార్డులను ఫ్రెజర్ తిరగరాశాడు. అయితే డివిలియర్స్ అంతర్జాతీయ స్థాయిలో వెస్టిండీస్‌పై (2015)లో 31బంతుల్లోన్ల సెంచరీ చేసిన విషయం తెలిసిందే. అంతర్జాతీయ పోటీల్లో ఇదే ఫాస్టెస్ట్ కాగా ..లిస్ట్‌ఏలో ఫ్రెజర్ నయారికార్డు నెలకొల్పాడు. టాస్మానియాతో జరిగిన పోరులో సౌత్ ఆస్ట్రేలియా తరున బరిలోకి దిగిన ఫ్రెజర్..తొలుత 18బంతుల్లో ఆఫ్‌సెంచరీ పూర్తిచేసుకున్నాడు.ఆతర్వాత చెలరేగిన ఈకుర్రాడు..మరో 11 బంతుల్లోనే మూడంకెల స్కోరు తనపేరిట లిఖించుకున్నాడు.38బంతుల్లో 125పరుగులు చేసి ఔటయ్యాడు.

## భారత్, ఆస్ట్రేలియా మ్యాచ్‌లో సందడి చేసిన రవితేజ

**హైదరాబాద్, అక్టోబరు 8,ప్రభాతవార్త:** టాలీవుడ్ మాస్‌మహారాజ్ రవితేజ కొత్త అవతారమెత్తాడు. ఇన్నాళ్లు డాన్సులు, ఫైట్లు యాక్టింగ్‌తో అభిమానులను అలరించిన రవితేజ.. భారత్ ఆస్ట్రేలియా మ్యాచ్‌లో సందడి చేశాడు. మ్యాచ్ జరగుతున్న సమయంలో రవితేజ ప్రత్యక్షమై ప్రేక్షకులను ఉర్రూతలూగించాడు. భారత జట్టు ఫీల్డింగ్ చేస్తున్న సమయంలో రవితేజ కామెంట్రీ చేశాఉడ. ఇందుకు సంబంధించిన ఫోటోలు,వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి.







## ముగిసిన ఆసియా గేమ్స్

### 107 పతకాలతో భారత్ 4వ స్థానం

### తొలిమూడు స్థానాల్లో చైనా, జపాన్, కొరియా

### వచ్చే ఏడాది అతిథ్యం ఇవ్వనున్న జపాన్

**బీజింగ్:** చైనా వేదికగాజరిగిన ఆసియాగేమ్స్‌ను భారత్ ఘనంగా ముగించింది. ఎన్నడూ లేనివిధంగా పతకాలను కైవసం చేసుకుని సత్తా చాటింది. ఈసారి జరిగిన ఆసియా గేమ్స్‌లో ఏకంగా 107పతకాలను సాధించి మెరుగైన ప్రదర్శన ఇచ్చింది. రానున్న కాలంలో భారతతీయ క్రీడలోన్ల భారతీయులకు మంచి భవిష్యత్ ఉందని చెప్పడానికి ఈవి జయాలనే నిదర్శనమని చెప్పకనే చెప్పింది. అందుకే ప్రధాని మోడీ సైతం విజేతలను అభినందించారు. ప్రపంచ దేశాలోన్ల భారత్ సగర్వంగా నిలిచేలా మోదీ మెచ్చుకున్నారు. మొత్తం 107 పతకాలతో భారత్ పథకాల పట్టికలో4వ స్థానంలో నిలిచింది. 28 స్వర్ణాలు, 38రజతాలు, 41 కాంస్యలతో కొత్త చరిత్ర సృష్టించింది. చైనా 198స్వర్ణాలు, 108 రజతాలు, 71 కాంస్య పతకాలతో తొలిస్థానంలో నిలవగా..జపాన్ రెండోస్థానంలో ,కొరియా మూడోస్థానంలో నిలిచాయి.ఆసియాక్రీడల్లో మొదటి ఎడిషన్ నుంచి ఇప్పటివరకు భారత్ మొత్తంగా 753 పతకాలను సాధించింది. ఇందులో 173స్వర్ణాలు, 238రజతాలు,348 కాంస్యలు ఉన్నాయి. అథ్లెటిక్స్ విభాగంలో అత్యధికంగా 254 పతకాలు రాగా, అందులో 79 గోల్డ్ మెడల్స్ ఉన్నాయి. రెజ్లింగ్ ,షూటింగ్‌లలో వరుసగా 59,58 పథకాలు భారత్ ఖాతాలోకి చేరాయి. కాగా వచ్చే ఏడాది ఆసియా క్రీడలకు జపాన్ ఆతిథ్యం ఇవ్వనుంది.

# ఆర్థికమాంద్యం దిశగా అమెరికా!


**న్యూఢిల్లీ, అక్టోబరు 8:** త్వరలోనే అమెరికా తీవ్ర ఆర్థికమాంద్యంలోకి జారుకోబోతోందని ఇండియన్ టాప్ ఎకనామిస్టుల్లో ఒకరైన యాక్సిస్ బ్యాంకు చీఫ్ ఎకనామిస్ట్ నీలకంఠ్ మిశ్రా హెచ్చరించారు. ఇది ఇండియన్ జిడిపిలో ప్రధాన భాగమైన సర్వీస్ సెక్టార్‌పై తీవ్ర ప్రభావాన్ని



చూపుతుందని ఆయన తెలిపింది. ఇండియన్ బాండ్, ఈక్విటీ మార్కెట్లపై యుఎస్ రెసిషన్ పెనుప్రభావం చూపుతుందని చెప్పారు. యూనిక్ ఐడెంటిఫికేషన్ అథారిటీ ఆఫ్ ఇండియా (ఆధార్) కు నీలకంఠ్ మిశ్రా టైమ్ చైర్ పర్సన్‌గా కూడా గతంలో వ్యవహరించారు. ఒక ఇంటర్వ్యూలో ఆయన యుఎస్ ఆర్థికమాంద్యంపై తన అభిప్రాయాలను వెల్లడించారు. ఈయేడాదే అమెరికా ఆర్థికమాంద్యంలోకి జారుకో బోతోందని నీలకంఠ్ మిశ్రా తెలిపారు. యుఎస్ ఆర్థిక లోటు ఆ దేశ జిడిపిలో ఈ యేడాది మరో 4శాతం పెరిగిందని చెప్పారు. ఒకవేళ వచ్చే యేడాది అమెరికా తన ఆర్థిక లోటును ఫ్లాట్‌గా ఉంచినా, ఆ దేశ ఆర్థిక వ్యవస్థ మాంద్యంలోకి వెళుతుందని, ఇదే అతి పెద్ద సమస్య అని తెలిపారు. అమెరికా ఆర్థిక లోటు ఎక్కువగా ఉండడంతో యుఎస్ బాండ్లు కొనేందుకు ఎవరూ వేచిచూడడంలేదని చెప్పారు. కీలక వడ్డీరేట్లు పెరుగుతున్నాయని, దీంతో ప్రపంచవ్యాప్త డిమాండ్‌పై ఇది తీవ్ర ప్రభావాన్ని చూపుతుందని అభిప్రాయపడ్డారు. ఈ కారణాల వల్ల రాబోయే ఆర్థిక మాంద్యం తీవ్ర స్థాయిలో ఉంటుందనిచెప్పారు. యుఎస్‌రెసిషన్ ఇండియాపై నాలుగు విధాలుగా తీవ్ర ప్రభావం చూపుతుందని నీలకంఠ్ మిశ్రా తెలి పారు. సర్వీస్ సెక్టార్ తీవ్రంగా ప్రభావితమవుతుందని ఆయన చెప్పారు. ఇప్పటికే సర్వీసెస్ వృద్ధి రేటు నెమ్మదించిందని, ఇది మరింత నెమ్మదిస్తుందని తెలిపారు. ఐటి సర్వీసెస్ ఇండస్ట్రీ, బిజినెస్ సర్వీసెస్ ఎగుమతులు దారుణంగా దెబ్బతింటాయని హెచ్చరించారు. ఇండియన్ ఎక్స్ పోర్ట్స్‌లో 10 శాతం సర్వీసెస్ ఎక్స్‌పోర్ట్స్ ఉన్నాయని చెప్పారు. ఈ సెక్టార్ పతనమైతే మన జిడిపి ఒకశాతం వృద్ధి రేటును కోల్పోతుందని తెలిపారు. అమెరికా ఆర్థికమాంద్యం ప్రభావం చూపే రెండో విభాగం వస్తు ఎగుమతులని మిశ్రా చెప్పారు. మన దేశ వస్తు ఎగుమతులకు డిమాండ్ పడిపోతుందని తెలిపారు. ఇప్పటికే చైనా, జపాన్, యూరోపియన్ దేశాల ఎగుమతులపై ప్రభావం ప్రారంభమయిందని చెప్పారు. ఇండియా ఎదుర్కోబోయే అతిపెద్ద సమస్య, ఈ దేశాలన్నీ వాటి ఉత్పత్తులను ఇండియాలో డంప్ చేస్తాయని తెలిపారు. ప్రపంచంలోనే అత్యంత ఎక్కువ జనాభా కలిగిన ఇండియాలో డిమాండ్ ఎప్పటి మాదిరిగానే సాధారణంగా ఉంటే, ప్రపంచంలోని ప్రతి ఉత్పత్తిదారుడు తన ఉత్పత్తులను మన దేశంలో అమ్ముకోవడానికి ప్రయత్నిస్తాడని చెప్పారు. ఇది మన స్వదేశీ కంపెనీలపై పెను ప్రభావం చూపుతుందని అన్నారు. ఇది మూడో అతిపెద్ద సమస్య అని చెప్పారు. అమెరికా ఆర్థికమాంద్యం ఆ దేశ గవర్నమెంట్ బాండ్ల రాబడిపై ప్రభావం చూపుతుందని మిశ్రా తెలిపారు. దీని కారణంగా ఇతర దేశాల కేపిటల్ కాస్ట్ పెరుగుతుందని చెప్పారు. ఇండియాలోని అతిపెద్ద రుణగ్రహీతలైన ప్రఖ్యాత స్టీల్ కంపెనీల వంటి వాటికి ఇంతకుముందు డాలర్ లోన్స్ ఈజీగా దొరికేవని, గత 6 నుంచి 8నెలలుగా అలాంటి లోన్లు దొరకడంలేదని తెలిపారు. ఇది బాండ్ మార్కెట్స్, ఈక్విటీ మార్కెట్స్‌పై పెను ప్రభావంచూపుతుందని, ఈమార్కెట్లు తీవ్ర ఒడుదుడుకులకు లోనవుతాయన్నారు. గత రెండు, మూడు రోజులుగా క్రూడాయిల్ ధరలు తగ్గుతున్నాయని, ప్రజల ఆర్థికమాంద్య భయాలే దీనికి కారణమని మిశ్రా తెలిపారు. వచ్చే యేడాది మే-జూన్ సమయానికి ఆయిల్ ధరలు మరింత తగ్గే అవకాశం చెప్పారు.

## సుజ్లాన్ ఎనర్జీ ఇన్వెస్టర్లకు లాభాలే లాభాలు!

**ముంబై, అక్టోబరు 8:** కొత్త ఆర్థిక సంవత్సరం 2023-24 ప్రారంభమైన తర్వాత సుజ్లాన్ ఎనర్జీ లిమిటెడ్ షేర్లు అప్‌ట్రెండ్‌లో ఉన్నాయి. మార్చి 2023 చివరి నాటికి సుజ్లాన్ షేర్లు ఒక్కొక్కటి రూ.7.05 స్థాయికి పడిపోయాయి. అప్పటి నుంచి సుజ్లాన్ షేర్ దర ఆకాశాన్ని తాకింది. గత ఆరు నెలల్లో ఈ పెన్నీ స్టాక్ భారతీయ స్టాక్ మార్కెట్ 2024లో డెలివరీ చేసిన దలాల్ స్ట్రీట్ మల్టీబ్యాగర్ స్టాక్‌లలో ఒకటిగా నిలిచింది. కంపెనీ తన రుణ తగ్గింపు ప్రణాళికలను ప్రకటించిన తర్వాత సుజ్లాన్ షేర్ల కొనుగోలు పెరిగింది. కంపెనీ ఇటీవల ఆర్డర్లు వచ్చాయని, ఇది కంపెనీ ఆర్డర్ బుక్, ఫండ మెంటల్స్‌ను బలోపేతం చేసిందని నిపుణులు చెబుతున్నారు. 'సుజ్లాన్ ఎనర్జీ షేరు ధర గత 5 నెలల్లో ఆకాశానికి చేరింది. ప్రస్తుతం 5 మే 2023న 8.65 రూపాయల నుంచి రూ.29.25కి చేరుకుంది. 238శాతం రాబడి ఇస్తోంది. ఈ చర్య ప్రధానంగా దాని రుణ తగ్గింపు ప్రణాళిక ద్వారా జరుగుతుంది. ఇటీవల పవన శక్తి ప్రాజెక్ట్ కోసం గణనీయమైన ఆర్డర్‌ను పొందింది. కొన్ని బ్రోకరేజ్ సంస్థలచే కొనుగోలుగా సిఫార్సు చేశాయి' అని




మార్కెట్ నిపుణులు వెల్లడించారు. సుజ్లాన్ ఎనర్జీ లిమిటెడ్ భారతదేశ దేశీయ మార్కెట్‌లో 33 శాతం మార్కెట్ వాటాను పొందిందని తెలిపారు. ఇది ప్రపంచవ్యాప్తంగా 20 జిడబ్ల్యూ కార్యాచరణ పవన విద్యుత్ సామర్థ్యాన్ని కలిగి ఉందని వివరించారు. దాని పోటీదారుల కంటే చాలా ముందుందని పేర్కొన్నారు. దాని ప్రస్తుత ఆర్డర్‌బుక్ 1.5జిడబ్ల్యూ తదుపరి 2 సంవత్సరాలలో అమలు చేయడానికి మంచి సూచనగా ఉందన్నారు. రూ.2 వేల కోట్ల అర్హత కలిగిన సంస్థాగత ప్లేస్‌మెంట్ ద్వారా వచ్చిన మొత్తం టర్మ్ రుణాన్ని తిరిగి చెల్లించడం ద్వారా సుజ్లాన్ విజయవంతంగా రుణాన్ని తగ్గించుకుంది. ఈ క్రిసిల్ ఫలితంగా సానుకూల దృక్పథంతో దాని రేటింగ్‌లను బిబిబిప్లస్/ఎ2కి రెండు నాచ్‌లు అప్‌గ్రేడ్ చేసింది అని కూడా వివరించారు.

## కృత్రిమ మేధస్సుతో ఉద్యోగాలకు ధోకా లేదు!

**న్యూఢిల్లీ, అక్టోబరు 8:** గత కొంతకాలంగా కృత్రిమ మేధస్సు (ఏఐ) వల్ల ఉద్యోగాలు పోతాయనే ఆందోళనలు ఎక్కువగా వినిపించాయి. ఉద్యోగులు కూడా ఏఐతో ప్రమాదమేనని భావించారు. అయితే క్రమంగా ఏఐపై ఉన్న ప్రతికూల అభిప్రాయం మారుతోంది. ఏఐ అందుబాటులోకి వస్తున్న కొద్దీ ఏఐ ఉద్యోగాలను భర్తీ చేయదని, వివిధ రంగాలు, ఉద్యోగాల్లో కొత్త పనితీరును, మార్గాలను ఆవిష్కరిస్తుందని ఆటోమేషన్ ఎనీవేర్ ఆధ్వర్యంలో జరిగిన ఇమేజిన్-2023 కార్యక్రమంలో నిపుణులు అభిప్రాయపడ్డారు. కొత్త టెక్నాలజీ ద్వారా ఉత్పాదకత మెరుగుపడుతుంది.

ముఖ్యంగా ఉద్యోగులు, కార్మికుల పనితీరును ఏఐ మెరుగుపరుస్తుంది. ఇటీవల పరిణామాల్లో ఏఐ అందుబాటులోకి వచ్చిన తర్వాత కొన్ని సందర్భాల్లో ఉద్యోగుల ఉత్పాదకత పెరగ్గా, కొందరి ఉపాధి పోయింది. అయితే రానున్న రోజుల్లో కొత్త టెక్నాలజీ పూర్తిస్థాయి అందుబాటులోకి వస్తే కంపెనీలు ఉద్యోగులను తొలగించడం కంటే వారి నైపుణ్యాన్ని పెంచేదిగా మారుతుందని నిపుణులు భావిస్తున్నారు. ఈ నేపథ్యంలో ఉద్యోగులు కూడా ఏఐ స్కిల్స్ మెరుగు పరుచుకుంటే ఉద్యోగాల విషయంలో ఆందోళనలు ఉండవని పేర్కొన్నారు.




వాణిజ్యం

## యేడాది చివరికల్లా 3 కోట్లకు 5జి యూజర్లు !

**న్యూఢిల్లీ, అక్టోబరు 8:** దేశంలో 5జి నెట్‌వర్క్ సేవలు అత్యంత వేగంగా పెరుగుతున్నాయి. ప్రధాన నగరాలతో పాటు చిన్న పట్టణాల్లోనూ ఆల్ట్రా హై-స్పీడ్ సేవలు విస్తరిస్తున్నాయి. ఇప్పటివరకూ దేశీయంగా దాదాపు కోటి మంది 5జి స్మార్ట్‌ఫోన్‌లను వినియోగిస్తున్నారు. యేడాది చివరి నాటికి ఇది మూడు కోట్లకు చేరుకోవచ్చని ఎరిక్సన్ అంచనా వేసింది. ఇటీవల 5జి సేవల వినియోగం గురించి ఎరిక్సన్ అంతర్జాతీయంగా సర్వే చేపట్టింది. ఆ నివేదిక ప్రకారం, భారత్‌లో 5జి ఇంటర్నెట్‌ను వీడియో కాల్, మొబైల్ గేమ్‌లు, హై-క్వాలి టీ వీడియో స్ట్రీమింగ్‌ల కోసం ఎక్కువగా వాడుతున్నారు. అమెరికా, చైనా, బ్రిటన్, దక్షిణ కొరియా లాంటి దేశాల కంటే భారత్‌లోవారానికి 2 గంటలు ఎక్కువ 5జి సేవలను ఉపయోగిస్తున్నారు. 15శాతం మంది గేమింగ్, వీడియో స్ట్రీమింగ్, మ్యూజిక్ కోసం ఇప్పు డున్న ధరల కంటే 14 శాతం ఎక్కు వ చెల్లించి 5 డేటా ప్లాన్‌లను వాడు తున్నారు. దేశంలో యూజర్లు 4జి తో పోలిస్తే 5జి నెట్‌వర్క్ విషయంలో 30శాతం ఎక్కువ సంతృప్తికరంగా ఉన్నారని ఎరిక్సన్ సర్వేలో తేలింది. గతేడాది అక్టోబరు 1 నుంచి దేశీయంగా 5జి సేవలు మొదలయ్యాయి. ఈ యేడాది కాలంలో రిలయన్స్ జియో, ఎయిర్‌టెల్‌కు మాత్రమే 5జి విభాగంలో ఆధిపత్యం కలిగి ఉన్నాయి. 5జి సేవలను వేగవంతం చేసేందుకు ఈ కంపెనీలు వినియోగదారులకు ప్రత్యేక ఆఫర్లు అందిస్తున్నాయని నివేదిక పేర్కొంది.




## లిమిట్స్ దాటి ట్రాన్సాక్షన్స్ చేసే వారికి అలర్ట్!

**న్యూఢిల్లీ, అక్టోబరు 8:** ప్రస్తుతం దేశ వ్యాప్తంగా చెల్లింపులు పూర్తిగా డిజిటలైజేషన్ అవుతున్నాయి. దీంతో ఖర్చుచేసే ప్రతిరూపాయి ప్రభుత్వానికి లెక్కలు చేరుతున్నాయి. కాబట్టి పరిమితులకు మంచి చేసే ట్రాన్సాక్షన్లకు లెక్కలు చెప్పాల్సిందే, టాక్స్ కట్టాల్సిందే. ఆస్తుల క్రయ విక్రయాలు: ఎవరైనా వ్యక్తి రూ.30 లక్షలు లేదా అంత కంటే ఎక్కువ విలువైన ఆస్తులను కొన్నా లేకపోతే అమ్మినా సదరు లావాదేవీల వివరాలను రిజిస్ట్రేషన్ శాఖ పన్ను శాఖకు తెలియచేస్తుంది. అందువల్ల పెద్ద మొత్తాలతో ఇళ్లు, పొలాలు, స్థలాలు, అపార్ట్‌మెంట్స్ వంటి రియల్ ఎస్టేట్ ట్రాన్సాక్షన్లు చేసేవారు తప్పకుండా ఐటి అధికారుల రాడార్‌లో ఉంటారని గుర్తుంచుకోవాలి. వీటిని సదరు వ్యక్తుల ఐటి రిటర్న్స్‌లో క్రాస్ వెరిఫై చేస్తుంది. కాబట్టి వీటి వివరాలు మిస్ కాకుండా రిటర్న్ దాఖలులో వెల్లడించడం మంచిది. క్రెడిట్ కార్డు బిల్లులు: ప్రస్తుతం దేశంలో క్రెడిట్ కార్డుల వినియోగం రికార్డు స్థాయిలకు చేరుకుంటోంది. చాలా మంది ఇతరుల కోసం కూడా తమ కార్డులను ఇస్తున్నారు. ఎవరైనా కార్డుదారు ఆర్థిక సంవత్సరంలో రూ.10 లక్షలకు మించి క్రెడిట్ కార్డు




బిల్లులు చెల్లించినట్లయితే ఆ వివరాలను ఫైనాన్స్ సంస్థలు పన్ను శాఖకు అందిస్తాయని గుర్తుంచుకోండి. మీ పాన్ వివరాలతో ట్రాన్సాక్షన్లను ట్రాక్ చేస్తూనే ఉంటాయి. సేవింగ్స్ అకౌంట్ ట్రాన్సాక్షన్స్: ఆర్థిక సంవత్సరంలో సేవింగ్ అకౌంట్‌లో మొత్తం ట్రాన్సాక్షన్లవిలువ రూ.10 లక్షలకు మించితే వాటి వివరాలను తప్పకుండా ఐటి అధికారులు పరిశీలిస్తారు. ఇదే క్రమంలో వ్యాపారులు వినియోగించే కరెంట్ అకౌంట్‌లో యేడాదిలో రూ.50 లక్షలకు మించి జరిగే లావాదేవీలను పరిశీలిస్తారు. ఇదే క్రమంలో రూ.10 లక్షలకు మించి చేసే ఫిక్స్‌డ్ డిపాజిట్లపై కూడా పన్ను అధికారుల పరిశీలన తప్పకుండా ఉంటుంది. పెట్టుబడులు: ఆధునిక టెక్నాలజీ వినియోగిస్తున్న ఐటి అధికారులు మనం చేసే షేర్లు, మ్యూచువల్ ఫండ్స్, బాండ్స్ వంటి పెట్టుబడుల విషయంలో రూ.10 లక్షలకు మించి చేసే ట్రాన్సాక్షన్లను పరిశీలిస్తారు. దీనికి తోడు విదేశీ కరెన్సీల్లో రూ.10 లక్షలకు మించి చేసే అన్ని ట్రాన్సాక్షన్ల విషయంలో వివరాలు అందించాల్సి ఉంటుంది. పన్ను చెల్లింపులకు రిటర్న్ ఫైల్ చేసే సమయంలో పైన పేర్కొన్న ట్రాన్సాక్షన్ వివరాలు అందించకపోతే తప్పకుండా నోటీసులు వస్తాయి. వీటికి సంబంధించి ఆదాయ వనరులను సంబంధిత రుజువులను టాక్స్ పేయర్స్ చూపించాల్సి ఉంటుంది.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No.